RNI.No. APTEL/2014/57702

Estd.: 2000

www.voodayam.com /voodayam /Voodayam




# వుదయం

Simultaneously published from Guntur, Hyderabad, Adilabad, Khammam, Karimnagar & Warangal




సంపుటి : 11 | సంచిక : 249 | గుంటూరు | సోమవారం, మార్చి 03, 2025 | VOODAYAM Telugu Daily | వెల : రూ. 1.00 | పేజీలు : 12


## ఏపీలో పేదలకు

# రెండు సెంట్ల స్థలం




ఇళ్లు లేని పేదలకు సొంతింటి కోసం ఇళ్ల స్థలాలు అందిస్తామని టీడీపీ కూటమి ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్ల స్థలం పంపిణీ చేస్తామని మాట ఇచ్చింది. ఇక ఇచ్చిన మాట ప్రకారం ఇళ్ల స్థలాల పంపిణీపై ఏపీ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. దీనిపై మార్గదర్శకాలు కూడా విడుదల చేసింది. అయితే రాష్ట్రంలో తొలిసారిగా నెల్లూరు జిల్లాలో పేదలకు రెండు సెంట్ల స్థలం పంపిణీ చేశారు. నెల్లూరులో మంత్రి నారాయణ చేతుల మీదుగా రెండు సెంట్ల స్థలం పంపిణీ జరిగింది. నెల్లూరులో 126 మంది పేదలకు ఇళ్ల పట్టాలను మంత్రి నారాయణ అందజేశారు. రహదారి విస్తరణలో ఇళ్లు, స్థలాలు కోల్పోయిన 126 కుటుంబాలకు మంత్రి రెండు సెంట్ల స్థలం చొప్పున పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి నారాయణ.. సూపర్ సిక్స్ పథకాలను ప్రభుత్వం ఒక్కొక్కటిగా అమలు చేస్తూ వస్తోందని తెలిపారు. ఈ క్రమంలోనే మే నెలలో తల్లికి వందనం ఇవ్వనున్నట్లు వెల్లడించారు. ఇక రాష్ట్ర బడ్జెట్‌పై వైసీపీవి అర్థం లేని విమర్శలుగా చెప్పిన నారాయణ.. పేదలు, యువత, రైతులు ఇలా అన్ని వర్గాలు ఉపయోగకరంగా ఉండేలా బడ్జెట్ ప్రవేశపెట్టినట్లు వివరించారు. వైసీపీ ఖజానా ఖాళీ చేసినా కూడా పింఛన్ల పెంపు, ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకాలను అమలు చేస్తున్నామన్న మంత్రి.. మే నెలలో తల్లికి వందనం కూడా అమలు చేయనున్నట్లు తెలిపారు. మరోవైపు నెల్లూరులోని వీఆర్ హైస్కూలును మంత్రి ఆదివారం సందర్శించారు. పాఠశాల పునర్నిర్మాణానికి అవసరమైన ఏర్పాట్లను పరిశీలించారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి వీఆర్ హైస్కూల్‌ను అత్యాధునిక వసతులతో ప్రారంభించనున్నట్లు చెప్పారు. 1979లో విఆర్‌సీలో 6500 మంది విద్యార్థులు ఉండేవారన్న మంత్రి నారాయణ.. తర్వాత కళాశాల మూతపడిందని తెలిపారు. 2014లో 300 మంది విద్యార్థులతో జూనియర్ కళాశాల ఏర్పాటు చేశామని.. కానీ వైసీపీ ప్రభుత్వం కళాశాలను పూర్తిగా మూసివేసిందన్నారు. అయితే తాజాగా టీడీపీ కూటమి సర్కారు నర్సరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు పునఃప్రారంభించాలని నిర్ణయించినట్లు మంత్రి వెల్లడించారు. నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నామని నారాయణ వివరించారు.

# మరో హామీ అమలు చేసిన ఏపీ ప్రభుత్వం.



విద్యార్థులు, యువతకు ఉపయోగపడేలా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు శాశ్వత కుల ధ్రువీకరణ పత్రాలు అందిస్తోంది. ఈ విషయాన్ని ఏపీ రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ వెల్లడించారు. రాష్ట్రంలో ఇప్పటి వరకూ 28 లక్షల 62 వేల కుటుంబాలకు శాశ్వత కుల ధ్రువీకరణ పత్రాలను అందించినట్లు మంత్రి అనగాని సత్య ప్రసాద్ ఓ ప్రకటనలో తెలిపారు. రెవెన్యూ అధికారులే సుమోటోగా 34 లక్షల 37 వేల కుటుంబాల సమాచారాన్ని పరిశీలించి క్షేత్రస్థాయిలో విచారణ జరిపారని మంత్రి వివరించారు. వీఆర్వోలు ఇంటింటికీ వెళ్లి శాశ్వత కులధ్రువీకరణ పత్రాలు అందజేశారని వెల్లడించారు,స్కూళ్లు, కాలేజీల్లో ప్రవేశాలకు, అలాగే ఉద్యోగాల్లో రిజర్వేషన్ల అమలుకు, ప్రభుత్వ పథకాలు పొందేందుకు కుల ధ్రువీకరణ పత్రాలు ఉపయోగపడతాయని మంత్రి చెప్పారు. శాశ్వత కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేస్తున్న నేపథ్యంలో ఇక ఎమ్మార్వో కార్యాలయాల చుట్టూ కులధ్రువీకరణ పత్రాల కోసం తిరగాల్సిన అవసరం లేదని మంత్రి అభిప్రాయపడ్డారు. దాదాపు ఐదు లక్షల కుటుంబాలకు వివిధ కారణాలతో కుల ధ్రువీకరణ పత్రాలను ఇవ్వలేదన్న మంత్రి .. వీరిలో ఎవరైనా అర్హులు ఉంటే గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా.. లేదా ఏపీ సేవా కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. దరఖాస్తు చేసుకున్న వెంటనే రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి.. అక్కడక్కడే కుల ధ్రువీకరణ పత్రాలను అందజేస్తారని ప్రకటనలో తెలిపారు.మరోవైపు స్కూళ్లు, కాలేజీలలో అడ్మిషన్ల సమయంలోనూ, అలాగే ఉద్యోగ నియామకాల సమయాల్లో కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు చాలా కీలకంగా ఉంటాయి. ఓ వ్యక్తి సామాజికవర్గాన్ని, అతన్ని రిజర్వేషన్ గుర్తించడానికి కుల ధ్రువీకరణ పత్రాలను ప్రామాణికంగా తీసుకుంటూ ఉంటారు. అలాగే ఆదాయాన్ని గుర్తించేందుకు గానూ ఆదాయ ధ్రువీకరణ పత్రం అవసరం అవుతుంది. అయితే కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు కావాలంటే.. ఎమ్మార్వో ఆఫీసులు, లేదా మీ సేవా కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. మన దరఖాస్తును రెవెన్యూ సిబ్బంది పరిశీలించిన తర్వాత అన్నీ సరిగా ఉంటే ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేస్తారు. అయితే శాశ్వత కుల ధ్రువీకరణ పత్రాలు అందిస్తే.. పదే పదే ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం ఉండదని అధికారులు చెప్తున్నారు.

## గాజాకు సహాయాన్ని అడ్డుకున్న ఇజ్రాయెల్

టెల్ అవీవ్ : గాజా స్ట్రిప్‌లోకి అన్ని వస్తువుల ప్రవేశాన్ని, సప్లయిలను ఇజ్రాయెల్ ఆదివారం నిలిపివేసింది. కాల్పుల విరమణ ఒప్పందం పొడిగించాలన్న కొత్త ప్రతిపాదనను హమాస్ ఒప్పుకోకపోతే 'మరిన్ని పరిణామాలు తప్పవు' అని ఇజ్రాయెల్ హెచ్చరించింది. ప్రస్తుత కాల్పుల విరమణ ఒప్పందాన్ని భగ్నం చేయడానికి ఇజ్రాయెల్ ప్రయత్నిస్తోందని హమాస్ ఆరోపించింది. సహాయాన్ని నిలిపివేయాలన్న ఇజ్రాయెల్ నిర్ణయం 'చౌకబారు దోపిడీ, యుద్ధ నేరం, శాంతిపై దాడి' అని హమాస్ విమర్శించింది. ఏడాది పైగా సంప్రదింపులు సాగిన అనంతరం జనవరిలో కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది. అయితే, ఆ ఒప్పందం ముగిసిందని చెప్పకుండా ఉభయ పక్షాలు పరస్పర ఆరోపణలకు దిగాయి.మానవతావాద సహాయం పెంపు కూడా భాగంగా ఉన్న కాల్పుల విరమణ ఒప్పందం మొదటి దశ శనివారం ముగిసింది. రెండవ దశపై ఉభయ పక్షాలు సంప్రదింపులను ఇంకా ప్రారంభించవలసి ఉంది. రెండవ దశలో



ఇజ్రాయెలీ సేనల ఉపసంహరణ, చిరకాల కాల్పుల విరమణకు ప్రతిగా తమ వద్ద ఇంకా మిగిలి ఉన్న డజన్ల కొద్దీ బందీలను హమాస్ విడుదల చేయవలసి ఉంది. ప్రస్తుత ఒప్పందాల కింద సంప్రదింపులు సంతృప్తికరంగా లేవని తాము భావించిన పక్షంలో మొదటి దశ తరువాత ఇజ్రాయెల్ యుద్ధాన్ని తిరిగి ప్రారంభించవచ్చునని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు చెప్పారు. హమాస్ బందీలను విడుదల చేసి, 'ఉచిత మధ్యాహ్న భోజనాలు ఇక ఎంత మాత్రం ఉండవ'ని తన మంత్రివర్గంతో చెప్పినట్లయితేనే కాల్పుల విరమణ కొనసాగుతుందని నెతన్యాహు స్పష్టం చేశారు.

# చేనేత కార్మికులకు శుభవార్త

2014-19 మధ్యకాలంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు, కార్యక్రమాలు అమలు చేసిన సంగతి తెలిసిందే. అయితే 2019 ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయిన టీడీపీ.. 2024 ఎన్నికల్లో గెలిచి మళ్లీ అధికారంలోకి వచ్చింది. ఈ క్రమంలోనే గతంలో తాము అమలు చేసిన కార్యక్రమాలను టీడీపీ ప్రభుత్వం మళ్లీ అమలు చేయాలని భావిస్తోంది. ఈ దిశగా ఇప్పటికే కొన్ని కార్యక్రమాలు, పథకాలను తిరిగి అమలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే రాష్ట్రంలోని చేనేత కార్మికులకు టీడీపీ కూటమి ప్రభుత్వం శుభవార్త అందించింది. చేనేత కార్మికులకు ఆర్థిక దన్నుగా నిలిచే ఓ పథకాన్ని తిరిగి తీసుకువచ్చింది. చేనేత కార్మికుల కోసం గత టీడీపీ హయాంలో థ్రిఫ్ట్ ఫండ్ పథకం అమలు చేశారు.అయితే 2019 ఎన్నికల్లో గెలిచి అధికారంలోకి వచ్చిన వైసీపీ.. ఈ థ్రిఫ్ట్ ఫండ్ పథకాన్ని రద్దు చేసింది. అయితే నేత కార్మికుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని టీడీపీ కూటమి ఈ థ్రిఫ్ట్ ఫండ్ పథకాన్ని మళ్లీ తీసుకువచ్చింది. థ్రిఫ్ట్ ఫండ్ పథకం పునరుద్ధరణతో చేనేత కార్మికులకు అధిక ప్రయోజనం కలగనుంది. థ్రిఫ్ట్ ఫండ్ పథకం పునరుద్ధరణతో పాటుగా ఈ పథకం అమలు కోసం ఏపీ ప్రభుత్వం నిధులు కూడా కేటాయించింది. ఈ పథకం అమలు కోసం రూ.5 కోట్లు నిధులను కేటాయించారు. ఇందులో మెజారిటీ వాటా చేనేత కార్మికులు అధిక సంఖ్యలో ఉండే ఉమ్మడి అనంతపురం జిల్లాకు దక్కనుంది.థ్రిఫ్ట్ ఫండ్ పథకం.. అంటే ఏమిటి?

చేనేత కార్మికులకు ఆర్థికంగా మద్దతుగా నిలవాలనే ఉద్దేశంతో ఈ థ్రిఫ్ట్ ఫండ్ పథకం తీసుకువచ్చారు. అయితే ఈ పథకానికి చేనేత సహకార సంఘాలలో సభ్యులుగా ఉన్న చేనేత కార్మికులు మాత్రమే అర్హులు. ఈ పథకం కింద చేనేత సహకార సంఘాలలో సభ్యుడిగా ఉన్న కార్మికుడు తన నెలవారీ సంపాదనలో 8 శాతాన్ని పొదుపు చేస్తే.. ప్రభుత్వం థ్రిఫ్ట్ ఫండ్ నుంచి 16 శాతాన్ని కార్మికుల బ్యాంకు ఖాతాల్లోకి జమచేస్తుంది. మూడు నెలలకు ఒకసారి చొప్పున చేనేత కార్మికుల ఖాతాల్లోకి ప్రభుత్వం సొమ్ము జమ చేస్తుంది.ఉదాహరణకు చేనేత కార్మికుడు నెలకు రూ.1000 చొప్పున పొదుపు చేస్తే.. ప్రభుత్వం దానికి మరో రెండు వేలు జమ చేస్తుంది. ఈ లెక్కన చేనేత కార్మికులు ఏడాదికి 12 వేలు పొదుపుచేస్తే.. ప్రభుత్వం నుంచి రూ.24 వేలు జమవుతుంది. అంటే మొత్తం రూ.36 వేలు కూడా బ్యాంకు ఖాతా నుంచి ఉపసంహరించుకునే అవకాశం ఉంటుంది. దీంతో చేనేతలకు ఆర్థికంగా మద్దతు ఇచ్చినట్లు అవుతుందని ప్రభుత్వం భావిస్తోంది. ఇక కొత్తగా ఏర్పాటు చేయనున్న చేనేత సహకార సంఘాలలోని సభ్యులకు కూడా ఈ థ్రిఫ్ట్ ఫండ్ పథకంలో చేరే అవకాశం కల్పిస్తున్నారు.

# తెలంగాణ అసెంబ్లీ, మండలి సమావేశాలు ప్రోరోగ్



హైదరాబాద్ : తెలంగాణ అసెంబ్లీ మండలి సమావేశాలకు లైన్ క్లియర్ అయింది. త్వరలోనే తెలంగాణ ప్రభుత్వం బడ్జెట్ సమావేశాలు జరపనుండగా దానికి గల సాంకేతిక సమస్యలు గవర్నర్ ప్రోరోగ్ తో సమసిపోయాయి. ఈ దఫా బడ్జెట్ సమావేశాల్లో గవర్నర్ ప్రసంగం ఉంటుందని ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో గవర్నర్ ప్రసంగంతో సమావేశాలు మొదలు కావాలంటే గతంలో వాయిదా పడిన సభలను ప్రోరోగ్ చేయాల్సి ఉంటుంది. అయితే గత డిసెంబర్ లో ఇరు సభలు వాయిదా పడగా వాటిని ప్రోరోగ్ చేయడంతో కొత్త సమావేశాలు జరుపుకునేందుకు వీలు కలిగింది.

ఈ మేరకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ శాసన సభ, శాసన మండలి సమావేశాలను ప్రోరోగ్ చేస్తున్నట్టు ఆదివారం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేశారు. కాగా వచ్చే వారంలో తెలంగాణ బడ్జెట్ సమావేశాలు జరగనున్నట్టు సమాచారం. సభలు ప్రోరోగ్ కావడంతో బడ్జెట్ పనులను ప్రభుత్వం మరింత వేగవంతం చేసే అవకాశం ఉంది. బడ్జెట్ సమావేశాల అనంతరం బీసీ రిజర్వేషన్ల బిల్లు ఆమోద ముద్ర వేయడం కోసం ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు కూడాఆ నిర్వహించే అవకాశాలున్నాయి.

# ఏపీలోని రోడ్లకు కేంద్రం నిధులు

ఆంధ్రప్రదేశ్‌లో మౌలిక వసతుల అభివృద్ధికి కేంద్రం అధిక ప్రాధాన్యం ఇస్తోంది. ఏపీలోని జాతీయ రహదారులు, రోడ్ల విస్తరణ పనులు కేంద్రం సహకారంతో వేగంగా జరుగుతున్నాయి. తాజాగా ఏపీలోని గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణం కోసం కేంద్రం నిధులు మంజూరు చేసింది. ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన పథకం ఫేజ్-3లో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేంద్రం రూ.223.65 కోట్లు మంజూరు చేసింది. ఈ 223 కోట్లలో గుంటూరు జిల్లాకు రూ.143.24 కోట్లు దక్కాయి. ఇక రాయలసీమ జిల్లాలకు రూ.80.41 కోట్లు కేటాయించారు. ఈ విషయాన్ని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ వెల్లడించారు. గుంటూరు జిల్లా కొలనుకొండలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ శనివారం విలేకర్లతో మాట్లాడారు. ఈ సందర్భంగా పెమ్మసాని చంద్రశేఖర్ ఈ విషయాన్ని వెల్లడించారు.వైసీపీ పాలనలో గుంతలూరుగా మారిన గుంటూరును కూటమి ప్రభుత్వం అభివృద్ధి దిశగా నడిపిస్తోందని కేంద్ర మంత్రి పెమ్మసాని తెలిపారు. గుంటూరు జిల్లాలోని 20 రహదారులు, అన్నవరపులంక వంతెనకు కలిపి రూ. 143.24 కోట్లు మ్యాచింగ్ ఫండ్‌ను మంజూరు చేయించుకున్నట్లు వివరించారు. అలాగే కర్నూలు, చిత్తూరు, ప్రకాశం జిల్లాలలోని మరో 8 రహదారులు, 3 వంతెనల నిర్మాణానికి కలిపి మొత్తం రూ. 223.65 కోట్లు కేంద్రం మంజూరు చేసిందని పెమ్మసాని చంద్రశేఖర్ వివరించారు. కేంద్ర ప్రభుత్వం 60 శాతం , రాష్ట్రం 40 శాతం వాటాగా నిధులు మంజూరైనట్లు మంత్రి వెల్లడించారు. మంజూరైన నిధులలో రూ.123.46 కోట్లు ఖర్చుచేసి 138 కిలోమీటర్ల మేర రోడ్లు, 100.19 కోట్లతో నాలుగు వంతెనలు విస్తరిస్తామని తెలిపారు.రాష్ట్రంలో 139 కిలోమీటర్ల మేర 20 రహదారుల నిర్మాణానికి కేంద్రం నుంచి రూ.74 కోట్లు, రాష్ట్రం వాటాగా 49.3 కోట్లు విడుదలైనట్లు మంత్రి వివరించారు. అలాగే వంద కోట్ల రూపాయల అంచనాతో రాష్ట్రంలో నాలుగు వంతెనలు నిర్మించనున్నట్లు పెమ్మసాని వివరించారు. ఇందుకోసం కేంద్రం వాటాగా రూ.29 కోట్లు, మిగతా మొత్తం రాష్ట్ర ప్రభుత్వం భరించనున్నట్లు వెల్లడించారు. మరోవైపు 2025-26 ఏపీ బడ్జెట్‌లో గుంటూరు ఛానల్ విస్తరణ దిశగా భూ సేకరణకు రూ. 100 కోట్లు, విస్తరణకు రూ. 300 కోట్లు కేటాయించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌లకు కేంద్ర మంత్రి కృతజ్ఞతలు తెలియజేశారు.




## తిరుమలలో వసతి గదుల కేటాయింపులో మార్పులు.

తిరుమల శ్రీవారి దర్శనానికి వచ్చే వీఐపీ భక్తులకు గదుల కేటాయింపు ప్రక్రియలో టీటీడీ కొత్త విధానం అమల్లోకి తెచ్చింది. తిరుమలలో గదుల కేటాయింపు ప్రక్రియలో ఈ మేరకు టీటీడీ కొత్తగా మార్పులు చేసింది. శ్రీవారి దర్శనం టికెట్ కలిగిన వీఐపీ భక్తులకు మాత్రమే తిరుమలలో ఇకపై గదులు కేటాయించనున్నారు. తిరుమల శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తుల వసతి కోసం తిరుమల తిరుపతి దేవస్థానం.. తిరుమల కొండపై అనేక గదులు అందుబాటులో ఉంచింది. సుమారుగా 7500 వరకూ గదులు తిరుమలలో ఉన్నాయి. వీటిలో 3500 గదులను సామాన్య భక్తులకు కేటాయిస్తూ ఉన్నారు. సీఆర్వో పరిధిలో ఉన్న ఈ గదులను ఆధార్ కార్డు ద్వారా సామాన్య భక్తులకు కరెంట్ బుకింగ్ కింద కేటాయిస్తున్నారు. అడ్వాన్స్ బుకింగ్ కింద మరో 1,580 గదులను భక్తులకు కేటాయిస్తున్నారు.. మరో 400 గదులను విరాళాలు అందించే దాతల కోసం టీటీడీ కేటాయిస్తోంది. మరో 450 గదులను అరైవల్ కింద భక్తులకు కేటాయిస్తున్నారు. మిగిలిన గదులను కరెంట్ బుకింగ్ కింద వీఐపీల కోసం అందుబాటులో ఉంచారు.అయితే వీఐపీలకు కేటాయించిన గదులను గతంలో దళారీలు దుర్వినియోగం చేసేవారు. ఆధార్ కార్డుల ద్వారా పెద్దఎత్తున గదులను తీసుకుని.. దళారీలు వారి ఆధీనంలో ఉంచుకునేవారు. ఒక సారి గదిని పొందితే 48 గంటల వరకూ వాటిని ఉపయోగించుకునే అవకాశం ఉండటంతో.. ఒక్కో రోజు ఒక్కో భక్తుడికి చొప్పున, ఇద్దరు లేదా ముగ్గురు భక్తులకు దళారీలు ఈ వీఐపీ గదులను ఇస్తూ సొమ్ము చేసుకునేవారు. ఈ నేపథ్యంలో ఈ విధానాన్ని టీటీడీ మార్చింది. కొత్త విధానం అమల్లోకి తెచ్చింది. కొత్త విధానం ప్రకారం తిరుమలలో వసతి గదులు పొందాలంటే వీఐపీ భక్తులకు దర్శన టికెట్ తప్పనిసరి. ఆధార్ కార్డుతో పాటుగా శ్రీవారి దర్శనం టికెట్ చూపించి పద్మావతి విచారణ కేంద్రం, ఎంబీసీ, టీబీ కౌంటర్లలో వీటిని పొందేందుకు అవకాశం కల్పించారు.దర్శనం టికెట్ ఉన్న వీఐపీ భక్తులకు మాత్రమే గదులు కేటాయిస్తూ ఉండటంతో... దర్శనం పూర్తి కాగానే భక్తులు గదులను ఖాళీ చేస్తున్నారు. దీంతో అరగంటలోపే ఆ గదులను మరో భక్తులకు కేటాయించడానికి వీలు కలుగుతోంది.

# సంపాదకీయం

## తలసరి ఆదాయం పెరిగితేనే పురోగతి

విదేశాలతో దౌత్యసంబంధాలు, వాణిజ్య వ్యూహాలు వివిధ దేశాల ఆర్థిక వ్యవస్థల బలోపేతానికి సహకరిస్తున్నాయి. కొన్ని దేశాలు స్వతంత్రంగా ఎదుగుతున్నాయి. కొన్ని దేశాలు ఇతర దేశాల బలహీనతలను ఆసరాగా చేసుకుని, ఆయుధాల వ్యాపారం చేస్తూ, ఇతర దేశాల సంపదను కొల్లగొడుతూ, తమ ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచుకుంటున్నాయి. భారతదేశం అనాదిగా విదేశీయుల దోపిడీకి గురవుతున్నా, నిరంతరం న్యాయంగా జీవించడానికే ప్రాధాన్యతనిస్తున్నది. స్వాతంత్ర్యానికి ముందు, స్వాతంత్ర్యం తర్వాత భారత ఆర్థిక స్థితిగతుల్లో ఎన్నో మార్పులు సంతరించుకున్నాయి. ప్రస్తుతం భారతదేశం ప్రపంచంలో బలమైన ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా మారింది. మూడవ ఆర్థిక వ్యవస్థగా ఎదగాలని కేంద్ర ప్రభుత్వ ప్రయత్నించడం శుభపరిణామం.అయితే అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ టారిఫ్‌ల విషయంలో భారతకు వ్యతిరేకంగా వ్యవహరించడంవలన భారత్ ఆర్థిక వ్యవస్థపై ఎలాంటి ప్రభావం పడుతుందోనని పలువురు మేధావులు ఆందోళన చెందుతున్నారు. అమెరికా రెసిప్రోకల్ టారిఫ్ వలన భారత్‌పై ఎలాంటి ప్రభావం ఉండబోదని ఆర్థిక విశ్లేషకులు గణాంకాలతో సహా వివరిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా కొనసాగుతున్న ఆర్థిక మందగమనం వలన అనేక దేశాలు గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటున్న నేపథ్యంలో భారత్ కూడా ఆర్థిక క్రమశిక్షణ పాటించాలి. ప్రపంచ దేశాలు ఆర్థిక సంక్షోభం చవిచూస్తున్న తరుణంలో భారత్ ఆర్థికంగా ఎదగడం ఎలా సాధ్యమయిందో, ఏయే రంగాలు అత్యధికంగా ప్రజలకు ఉపాధి కలిగిస్తున్నాయో, భవిష్యత్తులో భారతను ఆర్థికంగా బలోపేతం చేయడానికి ఎలాంటి ప్రణాళికలు రూపొందించాలో కూలంకషంగా చర్చించాలి. భారతదేశంలో అపారమైన సహజ వనరులున్నాయి. ఖనిజ సంపదకు లోటు లేదు. అపారమైన జల సంపద ఉంది. ఎన్నో నదులకు భారతదేశం పుట్టినిల్లు. భారత దేశంలో ఎన్నో పర్యాటక ప్రాంతాలున్నాయి. ఆదాయ వనరులున్నాయి.హిందూ మహా సముద్రం అరేబియా సముద్రం, బంగాళాఖాతం సరిహద్దులుగా 7500 కి.మీ పొడవైన సముద్ర తీరప్రాంతం మనకుంది. మానవ వనరులకు కొదవలేదు. విద్యావంతులకు కొరత లేదు. యువతరం భారతదేశానికి పెద్ద వరం. భిన్నమైన భౌగోళిక స్వరూపాలతో, పచ్చని వ్యవసాయ క్షేత్రాలతో, దాదాపుగా ప్రపంచంలో పండే పంటలన్నీ మన దేశంలో పండుతాయి. అభివృద్ధికి అవసరమైన అన్ని అనుకూలాంశాలు భారతదేశంలో ఉన్నాయి. అయితే పరదాస్యం నుండి విముక్తి పొంది 78 సంవత్సరాలకు దగ్గరవుతున్నా, ఆర్థికంగా బలోపేతమవుతున్నా ఇంకా భారతదేశం వర్ధమాన దేశంగానే పరిగణింపబడటంలో ఎలాంటి ఔచిత్యం లేదు. అణుశక్తిలోను, అంతరిక్షంలోను భారత్ ముందంజలో ఉంది. మన ఆర్థిక వ్యవస్థ విలక్షణమైన శైలిని కలిగి ఉంది. భారతదేశం మిశ్రమ ఆర్థిక వ్యవస్థను కలిగి ఉంది. ప్రైవేటు, ప్రభుత్వ సంస్థల భాగస్వామ్యంతో కేంద్ర ప్రభుత్వ నియంత్రణలో కొనసాగుతున్న భారత ఆర్థిక వ్యవస్థలో ప్రభుత్వ సంస్థల కన్నా ప్రైవేటు సంస్థలే పటిష్టమైన చర్యలతో లాభాలను ఆర్జిస్తున్నాయి. భారతదేశం స్థూల జాతీయోత్పత్తిలో సేవారంగం, పరిశ్రమలు, తయారీ రంగం, వ్యవసాయం కీలకభూమిక పోషిస్తున్నాయి. భారతదేశ స్థూలజాతీయోత్పత్తిలో వ్యవసాయరంగం వాటా తగ్గుతున్నప్పటికీ, నేటికీ భారతదేశంలోని సుమారు సగం మంది జనాభాకు వ్యవసాయమే ఆధారంగా నిలవడం గమనార్హం. బ్యాంకింగ్, బీమాలు, టెలికమ్యూనికేషన్ మొదలైనవి సేవా రంగానికి సంబంధించినవి. భారత జీడీపీలో వ్యవసాయం సుమారు 18% కలిగి ఉంది. భారత ఆర్థిక వ్యవస్థలో 13 నుండి 14% వాటాతో తయారీ రంగం గణనీయమైన భూమిక పోషిస్తున్నది. వచ్చే పది సంవత్సరాల్లో భారత జీడీపీలో తయారీ రంగం భాగస్వామ్యం 21 శాతానికి చేరుకుంటుందని ఒక అంచనా.ప్రపంచదేశాలన్నీ ఆర్థికంగా కుదేలైపోతున్న సందర్భంలో భారత్ ఆర్థిక వ్యవస్థ బలోపేతం కావడం విశేషం. జాతీయోత్పత్తి గణనీయంగా పెరిగి భారత ఆర్థిక వ్యవస్థ 4.27 ట్రిలియన్ డాలర్లకు చేరుకుని జపాన్‌ను అధిగమించి, సమీప భవిష్యత్తులో 5 ట్రిలియన్ల యుఎస్ డాలర్లకు చేరడం కష్టసాధ్యంకాదని ఆర్థిక పండితుల అంచనా. దశాబ్దకాలం క్రితం వరకు 10వ స్థానంలో ఉన్న భారత ఆర్థిక వ్యవస్థ పటిష్టవంతమై త్వరలో 5 ట్రిలియన్ల డాలర్ల మార్కును చేరుకుని మూడవ ఆర్థిక వ్యవస్థగా రూపాంతరం చెందుతుందని, 2030 నాటికి ఏడు ట్రిలియన్ల డాలర్లతో అభివృద్ధి చెందిన దేశాల ఆర్థిక వ్యవస్థలకు దీటుగా మారుతుందనే అంచనాలున్నాయి. భారతదేశం ప్రస్తుతం అమెరికా, చైనా, జర్మనీ, జపాన్ దేశాలతో పోటీపడుతూ, ప్రపంచంలో బలమైన ఆర్థిక వ్యవస్థగా ఏర్పడడం ముదావహం. ఐఎంఎఫ్ డేటా ప్రకారం ఆర్థికపరంగా భారత్ తర్వాత స్థానాలను యునైటెడ్ కింగ్ డమ్, ఫ్రాన్స్, ఇటలీ, కెనడా, బ్రెజిల్ దేశాలు ఆక్రమించాయి. జీడీపీ వృద్ధిరేటు దేశ ఆర్థికవ్యవస్థ పటిష్టతను సూచిస్తున్నది. అమెరికా తలసరి ఆదాయం 89 వేల డాలర్లు కాగా, భారత్ తలసరి ఆదాయం కేవలం 2936 యుఎస్ డాలర్లు (2 లక్షల 55 వేల రూపాయలు)గా అంచనా వేయబడింది. లగ్జెంబర్గ్, సింగపూర్, ఖతార్, ఐర్లాండ్, నార్వే, స్విట్జర్లాండ్‌లు అధిక తలసరి ఆదాయంతో ధనిక దేశాలుగా పేరొందాయి. రూపాయి విలువలో క్షీణత ఆందోళన కలిగిస్తున్నది. బ్రిక్స్ దేశాలన్నీ కలిసి స్వంత కరెన్సీ రూపకల్పన చేయాలనుకున్నా, ట్రంప్ ఈ దేశాలపైన టారిఫ్ పెంచుతూ, తన ఆక్రసును వెళ్లగక్కడం ద్వారా బ్రిక్స్ కూటమి ప్రస్తుతానికి తమ ప్రతిపాదనను విరమించుకున్నట్లే కనిపిస్తున్నది. భారత దేశం ఆర్థికంగా బలోపేతమవుతున్నట్లు కనిపించినా, తలసరి ఆదాయం ఇప్పటికీ స్వాయిని దాటి రెట్టింపు కాగలిగితేనే దేశం వాస్తవంగా అభివృద్ధి చెందినట్లుగా పరిగణించాలి. పేదరికాన్ని రూపుమాపలేని ఆర్థిక గణాంకాల పెరుగుదల వలన ప్రయోజనం శూన్యం. తలసరి ఆదాయాన్ని బట్టి చూస్తే గతంలో కంటే దేశం ఆర్థికంగా బలంగా ఉన్న మాట వాస్తవం. గతంలో కంటే దేశంలో విద్య, ఉపాధి అవకాశాలు మెరుగుపడిన మాట కూడా వాస్తవమే. ప్రజల ఆర్థిక స్థితిగతుల్లో గణనీయమైన మార్పు వచ్చినమాట సత్యదూరం కాదు. అయితే ఐకను బండి ఎలాగోలా సాగించడం కాదు. ప్రజల జీవన ప్రమాణాల స్థాయి పెరగాలి. వాస్తవ పరిశీలనా దృక్పథంతో విశ్లేషిస్తే, భారతదేశం ఇంకా పేదరికంలోనే ఉందనడంలో ఎలాంటి సందేహం లేదు. విద్యలభివృద్ధి పెరుగుతున్న అవినీతి అభివృద్ధి ఫలాలను ప్రజలకు దూరం చేస్తున్నది. కొంతమంది వ్యక్తులు ఆర్థికంగా బలపడినంత మాత్రాన అది అభివృద్ధి కాబోదు.దేశ జీడిపి పెరుగుదలలో అవినీతిపరుల భాగస్వామ్యాన్ని అడ్డుకట్టగా పెరుగుతున్న కార్పొరేట్ దిగ్గజాల సంపదను వ్యవకలనం చేస్తే నిజమైన దేశార్థిక స్వరూపం నిర్ధారణ అవుతుంది. స్వాతంత్ర్యం వచ్చేనాటికి భారతదేశంలో తలసరి ఆదాయం కేవలం 249 రూపాయలుగా ఉండేది. ఇది పెరుగుతూ 2000వ సంవత్సరానికి సుమారు 20 వేల రూపాయలకు పెరిగింది. 2014-15 వ ఆర్థిక సంవత్సరంలో సుమారు 87 వేల రూపాయలుగా ఉన్న భారత దేశ తలసరి ఆదాయం రెండున్నర లక్షలకు దాటి, గతంలో కంటే దాదాపు రెట్టింపయింది. ప్రపంచ ప్రజల తలసరి ఆదాయం గత సంవత్సరం చివర్లో వెలువడ్డ గణాంకాల ప్రకారం ప్రకారం 13,800 డాలర్లు కాగా, ప్రస్తుత ఇండియా తలసరి ఆదాయం 2936 యు.ఎస్ డాలర్లు. దేశం ఆర్థికంగా బలోపేతమైనంత మాత్రాన ప్రజలంతా ఆర్థికంగా ఎదిగినట్లుగా ఊహించుకోవడం సరికాదు. సగటు ఆదాయం వ్యక్తుల నిజమైన ఆదాయం కాదు కదా? భారత దేశ ప్రస్తుత సగటు కార్పొరేట్ దిగ్గజాల సంపద వందల బిలియన్ల డాలర్లకు చేరుకున్నది.

ఇబ్బడిముబ్బడిగా పెరుగుతున్న కుబేరుల సంపదను దేశ సంపదగా భావించుకోవడం అసహజంగా లేదూ? ఏ దేశమైనా ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే ప్రజలందరి ఆదాయం వాస్తవంగా పెరగాలి. ఆర్థిక అంతరాలు కనీస స్థాయికి తగ్గాలి. దేశంలో పేదరికం పోవాలి. అందరికీ ఉపాధి అవకాశాలు లభించాలి. పరిశుభ్రమైన తాగునీరు, పౌష్టికాహారం లభించాలి. ప్రజల ఆరోగ్యం మీద దేశ ఆర్థిక అభివృద్ధి ఆధారపడి ఉంటుందన్న విషయం మరువరాదు.ప్రజల అనారోగ్యం దేశ ఆర్థిక అభివృద్ధికి ఆటంకం. భారతదేశం ప్రధానంగా వ్యవసాయిక దేశం కాబట్టి వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతుల ద్వారా లాభాలను ఆర్జించాలనుకోవడం అర్థరహితం. ప్రజలకు అధిక సంఖ్యలో ఉపాధిని కల్పిస్తున్న వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేస్తూనే, టెక్నాలజీ విషయంలో ఇతర దేశాలకు దీటుగా ఎదగాలి.

# జీవవైవిధ్య పరిరక్షణలో వన్యప్రాణులు


డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

పాతరాతి యుగం నుంచి నేటి వరకు కూడా ప్రపంచ మానవాళి ఆహారం, ఔషధాలు, గృహనిర్మాణం, ఇంధనం, వస్త్రాల కోసం వనాలపై లేదా అటవీ వృక్ష జంతుజాలాలపై ఆధారపడి ఉంటున్నాడు. ప్రకృతి సహజ అందాల విందులు ఆరబోస్తున్న అటవీ సంపద పర్యావరణ వ్యవస్థను కాపాడడం జరుగుతున్నప్పటికీ మానవ తప్పిదాలతో వన్యప్రాణుల సంఖ్య తగ్గడం, జీవ వైవిధ్యానికి విఘాతం కలగడం జరుగుతున్నది. అన్ని రకాల వృక్ష జంతు జాతులతో మనిషి కలిసి స్నేహంగా జీవితాలను గడపని యెడల రాబోయే తరాలు భారీ మూల్యం చెల్లించాల్సి వస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. వన్యప్రాణుల సమతుల్యత దెబ్బతినకుండా వాటిని రక్షించుకుంటూ, జీవవైవిధ్యానికి పట్టం కట్టవలసిన సమయం ఆసన్నమైనది. భూమిపై సహజంగా జీవితాలను గడుపుతున్న అనేక రకాల జీవరాసులను పరిరక్షించుకోనిఎడల పలు జాతులు అంతరించే ప్రమాదంతో పాటు మానవ ఉనికి కూడా ప్రశ్నార్థకంగా మారుతుందని అందరం తెలుసుకోవాలి.

భావితరాల మనుగడకు జీవవైవిధ్యం, పర్యావరణ వ్యవస్థల సమతుల్యత:

మన పిల్లలకు అపార సంపదలను సంపాదించిపెట్టినప్పటికీ తాగడానికి చుక్క శుద్ధ నీరు, పోల్చడానికి పరిశుద్ధ గాలి లేనపుడు మనిషి వద్ద ఎన్ని ఉన్నా నిరర్థకమే అవుతాయని తెలుసుకోవాలి. పర్యావరణ వ్యవస్థను కాపాడడం, జీవ వైవిధ్యాలను సంరక్షించడం, సహజ ప్రక్రియలను నియంత్రించడం, మానవ జాతికి కనీస అవసరాలు తీర్చడం, సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను చేరడానికి వన్యప్రాణులు అమూల్య సేవలను అందిస్తున్నాయి. మనిషి అడక ముందే కూడు, గూడ, గుడ్డను ఇస్తున్న వన్యప్రాణుల పరిరక్షణ అవసరాలను ప్రజల్లో ఏకరువు పెట్టడానికి, హెచ్చరికలు చేయడానికి ప్రతి ఏట 03 మార్చి "ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం లేదా వరల్డ్ వైల్డ్‌లైఫ్ డే" నిర్వహించడం జరుగుతున్నది. అడవుల్లో దాదాపు 60,000 వృక్ష జాతులు, 80 శాతం ఉభయచర జాతులు, 75 శాతం పక్షి జాతులు ప్రపంచవ్యాప్త 1.6 మిలియన్ల ప్రజలకు నేరుగా నిత్యావసరాలను తీర్చుతున్నాయి.

2025 ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం ఇతివృత్తం:

నేటి జీవజాతుల్లో దాదాపు ఒక్క మిలియన్ వరకు అంతరించే అంచున ఉన్నాయని భయంకర వాస్తవమే నిజమైతే మానవ శాంతియుత జీవనం బుగ్గిపాలు కావడం తప్పనిసరి. భూమిని, భూగ్రహంపై సహజంగా జీవిస్తున్న జీవరాశులను కాపాడకపోవడం మన కనీస కర్తవ్యం అని తెలుపులతో పాటు జీవవైవిధ్య పరిరక్షణకు అవసర నిధులు కూడా సహకరించడం ప్రధాన అంశమని ఐరాస పేర్కొంటున్నది. ప్రపంచ సగం జిడిపీ ప్రకృతి సంపద మీదనే ఆధారపడి ఉంటున్నది. జీవవైవిధ్య పరిరక్షణకు లేవదా పునర్నిర్మాణానికి ప్రతి ఏట 143 బిలియన్ల డాలర్ల నిధులను ప్రపంచ దేశాలు అందిస్తున్నాయని, ఈ సత్కార్య నిర్వహణకు 824 బిలియన్ డాలర్లు అవసరం అవుతాయని, కనీసం ఏడాదికి 500 బిలియన్ డాలర్లు అయినా ప్రపంచ దేశాలు వెచ్చించాలని ఐరాస ప్రధాన కార్యదర్శి పేర్కొనడం విశేషం. "ఇంటర్నేషన్ ట్రేడ్ ఇన్ ఎండేంజర్డ్ స్పీసీస్ ఆఫ్ వైల్డ్ ఫానా అండ్ ఫ్లోరా" అనే సంస్థ 50వ వర్షికోత్సవం సందర్భంగా అంతర్జాతీయ స్థాయిలో వన్యప్రాణుల పరిరక్షణ కార్యాలు పటిష్ట పథకాలతో నడవాలి. ప్రపంచ వన్యప్రాణుల దినం-2025 ఇతివృత్తంగా "వన్యప్రాణల పరిరక్షణ నిధులు : ప్రపంచ ప్రజలు, భూగోళం పరిరక్షణ పెట్టుబడులు" అనబడే అంశాన్ని తీసుకున్నారు. ప్రపంచ మానవాళి ఆయురారోగ్యాలకు జీవవైవిధ్యంతో పాటు పర్యావరణ వ్యవస్థల సమతుల్యత అవసరం అవుతాయని, వీటి సాధనకు అవసరమైన ఆర్థిక నిధులు అందించారని ప్రపంచ దేశాలను, ముఖ్యంగా అభివృద్ధి చెందిన దేశాలను కోరడం జరుగుతున్నది.

ప్రపంచ వన్యప్రాణుల దినం వేదికగా చేయదగిన కార్యక్రమాలు:

ప్రపంచ వన్యప్రాణుల దినం వేదికగా ప్రజలకు అవగాహన కల్పించడం, వన్యప్రాణులను కాపాడే సంస్థలు లేదా వ్యక్తులను గుర్తించడం, ఆర్థిక నిధుల సేకరణ, ప్రభుత్వాల చొరవ, ప్రజల సహకారం, ఎన్జీవోల చొరవ లాంటి వి నిర్వహిస్తేనే వన్యప్రాణుల పరిరక్షణ ఆవశ్యతకతను వివరించే కార్యశాలలు, సెమినార్లు, ఆన్‌లైన్ లేదా ఆఫ్-లైన్ అవగాహనలు, నిధుల సేకరణ కార్యక్రమాలు, ప్రపంచ దేశాల సమన్వయ సహకారాలు, విజ్ఞాన వితరణలు లాంటివి నిర్వహించడం మంచిది. పర్యావరణ సమతుల్యతకు గొడుగు పట్టడం, జీవవైవిధ్యానికి ఊపిరులూదడం, సహజ అందాలను ఆస్వాదిస్తూ కాపాడుకోవడం లాంటివి నిరంతరం కొనసాగాలి.

జీవవైవిధ్య పరిరక్షణతో ఆహార భద్రత, ఔషధాల లభ్యత, శుద్ధ జలాలు/పీల్చే గాలులు, వాతావరణ సానుకూల మార్పులు సమకూరుతాయి. ఈ విషయాలను నేటి మనిషి పెడచెవిన పెట్టి విధ్వంసానికి పాలుపడితే రేపటి తరం మనుగడ ప్రశ్నార్థకం అవుతుందని, మనం కూర్చున్నా కొమ్మను మనమే నరుక్కోవద్దని గుణపాఠం నేర్చుకోవడంతో పాటు జీవవైవిధ్య దీపం ఉండగానే భూగృహాన్ని లేదా ఇల్లును చక్కదిద్దుకుందాం.

# హైదరాబాదీ క్రికెట్ ఆల్ రౌండర్ జయసింహ

భారత దేశంలో క్రికెట్ అంతగా ప్రాచుర్యం పొందని రోజుల్లోనే స్టైలిష్ క్రికెటర్ గా తెరపైకి వచ్చిన సాటిలేని మేటి హైదరాబాదీ క్రికెట్ లెజెండ్ ఎం. ఎల్.జయసింహ. పదిహేనేళ్ల వయసులోనే హైదరాబాద్ జట్టు తరపున ఆంధ్రప్రదేశ్ జట్టుపై ఆడిన తొలి మ్యాచ్ లో తొంభై పరుగులు సాధించి, అందరి దృష్టినీ ఆకర్షించాడు. క్రికెట్ ప్రపంచంలో "కలివేటెడ్ స్టైలిస్ట్'గా గుర్తింపు పొందిన ఎం.ఎల్.జయసింహగా చిరపరిచితులైన మోటగానహళ్ళి లక్ష్మీనరసు జయసింహ సికింద్రాబాద్ లో 1939 మార్చి 3న జన్మించాడు. అయన చదువు సంధ్యలన్నీ ఇక్కడే సాగాయి, హైదరాబాద్ జట్టు తరపునే ఫస్ట్ క్లాస్ క్రికెట్ లో అరంగేట్రం చేశాడు. బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్.... ఇలా అన్ని అంశాల్లోనూ రాణించి ఆల్ రౌండర్‌గా సత్తా చాటుకున్నాడు. క్రికెట్లో ఇప్పటి రికార్డులతో పోల్చి చూస్తే జయసింహ రికార్డులు పెద్దగా అనిపించక పోవచ్చు. అయితే, అప్పటి పరిస్థితుల్లో ఆయన సాధించిన రికార్డులు తక్కు వేమీ కాదు. అప్పట్లో ఆధునిక క్రికెట్ కోచింగ్ సాకర్యాలు అంతంత మాత్రమే. ఇప్పటిలా అప్పట్లో క్రికెటర్లకు ఆకర్ష ఆకర్షణీయమైన ఆదాయావకాశాలు ఉండేవి కాదు. అలాంటి పరిస్థితుల్లో రాణించడం అంత తేలిక కాదు. ఫస్ట్ క్లాస్ క్రికెట్లో తొలి మ్యాచ్లోనే తొంభై పరుగులతో శుభారంభం చేసిన జయసింహ, ఆ తర్వాత మద్రాస్, మైసూరు జట్లతో ఆడిన మ్యాచ్లలో సెంచరీలు కొట్టాడు. అదే సీజన్లో రంజీ మ్యాచ్ లలో పౌలర్‌గా కూడా రాణించి, ఇరవై వికెట్లు తీసి, 1959లో ఇంగ్లండ్ కు వెళ్లిన భారత క్రికెట్ జట్టులో చోటు సంపాదించు కున్నాడు. లార్డ్స్ మైదానంలో తొలి అంతర్జాతీయ టెస్ట్ ఆడాడు. తొలి టెస్ట్ లో విఫలమైనా, ఆ తర్వాతి రెండు టెస్ట్ మ్యాచ్ లలోనూ రాణించి, క్రికెట్ అభిమానుల దృష్టిని ఆకర్షించాడు.ఒక టెస్ట్ మ్యాచ్ లో వరుసగా ఐదురోజులూ బ్యాటింగ్ చేసిన తొలి క్రికెటర్ గా జయసింహ ఘనత సాధించాడు. ప్రపంచంలో ఈ ఘనత సాధించిన తొలి క్రికెటర్ జయసింహ అయితే, ఈ ఘనత సాధించిన రెండో భారత క్రికెటర్ రవిశాస్త్రి. ఆస్ట్రేలియా జట్టుపై 1960లో



కలకత్తాలో ఆడిన మ్యాచ్ లో జయసింహ తొలిరోజు ఆట ముగిసే సమయంలో బ్యాటింగ్ ప్రారంభించాడు. రెండో రోజు ఇరవై పరుగుల వద్ద ఉండగా, ఇన్నింగ్స్ డిక్లేర్ చేశారు. సెకండ్ ఇన్నింగ్స్ లో మూడో రోజు ఆట ముగిసే సమయానికి మళ్లీ బ్యాటింగ్ అవ కాశం వచ్చింది. నాలుగో రోజంతా బ్యాటింగ్ చేసి 59 పరుగులు చేశాడు. చివరిగా ఐదో రోజు 74 పరుగుల వద్ద ఔటయ్యాడు, రెండేళ్ల తర్వాత పాకిస్తాన్ జట్టుపై కాన్పూర్ లో ఆడిన టెస్ట్ మ్యాచ్ లో ఒక సింగిల్ రన్ కోసం తొందర పడి 99 పరుగుల వద్ద ఔటయ్యాడు. తొలి నాళ్లలో మిడిల్ ఆర్డర్ బ్యాట్స్ మన్ గా ఉన్న జయసింహ, క్రమంగా ఓపెనర్‌గా ఎదిగాడు. ఓపెనర్‌గానే ఇంగ్లాండ్, శ్రీలంక జట్లపై సెంచరీలు చేశాడు.

వెస్ట్ ఇండీస్ పై 1970 - 71 లో చివరి టెస్ట్ సిరీస్ ఆడిన జయ సింహ, జూనియర్లకు మార్గదర్శిగా ఉండేవాడు. ఆటలో జయసింహ ఇచ్చిన సలహాలు విలువైనవని మాజీ కెప్టెన్ అజిత్ వాడేకర్ కొనియాడటమే ఇందుకు నిదర్శనం. మరో మాజీ కెప్టెన్ నవాబ్ మహమ్మద్ మన్సూర్ అలీఖాన్ పటౌడీ (టైగర్ పటౌడీ) సైతం జయసింహ నాయకత్వంలో పలు మ్యాచ్ లు ఆడాడు. 'లిటిల్ మాస్టర్ సునీల్ గవాస్కర్ బ్యాటింగ్ శైలిలో జయసింహనే గురువుగా పరిగణించేవాడు. క్రికెటర్ గా విరమించుకున్నాక కొన్నాళ్లు సెలెక్టర్ గా, శ్రీలంక పర్యటనలో భారత జట్టుకు మేనేజర్ గా వ్యవహరించాడు. కొన్నాళ్లు కామెంటేటర్‌గానూ ఆటతో బాంధవ్యాన్ని కొనసాగించిన జయసింహ, 1998 మార్చి 8న లంగ్ కేన్సర్ తో సైనిక్ పురిలోని తన నివాసంలో కన్ను మూశాడు.

జయసింహ ట్రాక్ రికార్డును చూస్తే...జయసింహ 39 టెస్టు మ్యాచులలో 2056 పరుగులు చేసి, 30.68 బ్యాటింగ్ సరాసరి సాధించాడు. 3 సెంచరీలు, 12 అర్ధ సెంచరీలు సాధించి, 129 అత్యధిక స్కోరు సాధించాడు. అలాగే 2097 బంతులుబౌలింగ్ చేసి, 92.11బౌలింగ్ సరాసరితో 9 వికెట్లు సాధించాడు. 54 పరుగులు ఇచ్చి 2వికెట్లు తీసుకున్నట్లు, 27 క్యాచ్ లు పట్టినట్లు నమోదై ఉంది. అలాగే 245 ఫస్ట్ క్లాస్ మ్యాచ్ లు ఆడి, 37.44 బ్యాటింగ్ సరాసరితో 13,526 పరుగులు చేసి, 359 అత్యధిక స్కోరుతో 33 సెంచరీలు, 65 అర్ధ శతకాలు సాధించాడు. 37771 బంతులు వేసి, 431 వికెట్లు పడగొట్టి, 29.86 సరసరితో 3 మ్యాచుల్లో... ఒక ఇన్నింగ్స్ లో 10 వికెట్లు, 18 మ్యాచుల్లో... ఇన్నింగ్స్ లో 5వికెట్లు తీసి, 45పరుగులు ఇచ్చి 7వికెట్లు ఇన్నింగ్స్ లో తీసిన, 157 క్యాచ్ లు పట్టిన రికార్డు సొంతం చేసుకున్నాడు.

# రామలక్ష్మి ఆరుద్ర రచనలు భవిష్యత్ తరాలకు ప్రేరణలు


తెలుగు సాహిత్యంలో తనదైన ముద్రవేసిన రచయిత్రి, విమర్శకురాలు కె. రామలక్ష్మి. ఆమె కథలు, వ్యాసాలు, విమర్శనాత్మక రచనలు సామాజిక స్పృహ, స్త్రీల సమస్యలు, సాహిత్య విశ్లేషణతో నిండినవిగా ఉంటాయి. ఆమె రచనలు సమాజాన్ని ప్రతిబింబించే దర్పణంగా నిలుస్తాయి.కె. రామలక్ష్మి 1930 డిసెంబరు 31న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని (ప్రస్తుత) కాకినాడ జిల్లా, కోటనందూరులో జన్మించారు. ఆమె అసలు పేరు కామరాజుగడ్డ రామలక్ష్మి. చిన్నతనం నుంచే ఆమెకు పఠనం, సాహిత్యం పట్ల గాఢమైన ఆసక్తి.మద్రాసు విశ్వవిద్యాలయం నుంచి బి.ఏ. పట్టభద్రులుగా పట్టా పొందారు. ఆంగ్ల భాష, ఆంధ్ర సాహిత్యం, ప్రాచీనాంధ్ర సాహిత్యం లో ప్రత్యేకమైన అవగాహన పెంపొందించు కున్నారు. 1954లో ప్రముఖ కవి, రచయిత, విమర్శకుడు ఆరుద్ర (భగవతుల శంకరశాస్త్రి) గారిని వివాహం చేసుకున్నారు. వీరికి ముగ్గురు కుమార్తెలు.

కె. రామలక్ష్మి 1951 నుంచి రచనలు ప్రారంభించారు. ఆమె రచనలు విభిన్న కోణాలను, ముఖ్యంగా మహిళా సమస్యలు, సామాజిక సమస్యలను స్పృశించేలా ఉంటాయి."తెలుగు స్వతంత్ర" పత్రికలో ఇంగ్లీష్ విభాగానికి ఉప సంపాదకులుగా పనిచేశారు. పలు రచనలు అనువదించారు. సాహిత్యాన్ని లోతుగా అధ్యయనం చేసి, ప్రామాణికమైన సాహిత్య విమర్శ అందించారు. తెలుగు సాహిత్యంలో మహిళా రచయిత్రుల స్థానం, వారి రచనల విశ్లేషణపై ప్రత్యేకంగా పరిశోధనలు చేశారు.సామాజిక అసమానతలు, స్త్రీల హక్కులు, జీవితానుభవాలను ఆధారంగా చేసుకుని వ్యక్తిగత అనుభూతిని సామూహిక చైతన్యంగా మార్చగల శక్తి ఆమె రచనలకు ఉంది. ఆమె రచనల్లో నారీవాదం, జీవిత సత్యాలు, గాఢమైన భావోద్వేగాలు స్పష్టంగా కనిపిస్తాయి.కె. రామలక్ష్మి చిన్న కథలు, వ్యాసాలు, విమర్శలు, అనువాద రచనలు చేశారు. ఆమె రచనల్లో కొన్ని:అంతర్వాహిని, అందం చెడిన కాంతం, అందమైన పొరుగు, అందుకో ఈ ప్రేమలేఖ, అదెక్కడ?అద్దం, అధిక చక్కని పీడకల, ఏ సర్టిఫికెట్?.ఆరుద్ర రచనల మీద ఆమె విశ్లేషణాత్మక వ్యాసాలు వ్రాశారు. చారిత్రక పరిశోధనల లోనూ ఆమె ఆరుద్రకు సహాయ సహకారాలు అందించారు. తెలుగు సాహిత్యంలో స్త్రీ పాత్రపై వివిధ వ్యాసాలు రచించారు. మహిళల హక్కుల కోసం స్త్రీ సంక్షేమ సంస్థలలో పనిచేశారు. స్త్రీల సమస్యలపై వ్యాఖ్యానాలు, పత్రికా వ్యాసాలు రాశారు. ఆమె రచనలు సామాజిక చైతన్యాన్ని కలిగించేవిగా ఉన్నాయి.కె. రామలక్ష్మి సాహిత్య సేవలకు గుర్తింపుగా అనేక పురస్కారాలు లభించాయి. ముఖ్యంగా: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుండి "కళారత్న" (హంస) పురస్కారం %-% 2016, ఏప్రిల్ 8, గృహలక్ష్మి స్వర్ణకంకణం సాహిత్య సేవకు గుర్తింపుగా ప్రదానంకె. రామలక్ష్మి 2023, మార్చి 3న హైదరాబాద్, మలక్‌పేట లో కన్నుమూశారు.ఆమె రచనలు, విమర్శలు తెలుగు సాహిత్యంలో చిరస్థాయిగా నిలుస్తాయి. ఆమె రచనలు ఆదునిక మహిళా రచయిత్రులకు మార్గదర్శకంగా నిలుస్తూనే ఉన్నాయి.కె. రామలక్ష్మి ఒక గొప్ప కథా రచయిత్రి మాత్రమే కాక, సాహిత్య విమర్శకురాలు, సామాజిక పరిశీలకురాలు కూడా. ఆమె రచనలు సమాజాన్ని గమనించడమే కాదు, దానికి మార్గదర్శనం చేసేలా ఉన్నాయి. ఆమె సాహిత్య సేవలు తెలుగు సాహిత్య చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తాయి."సాహిత్యం సమాజాన్ని ప్రభావితం చేసే శక్తిగా ఉండాలి" అనే సిద్ధాంతాన్ని తన రచనల ద్వారా నిరూపించిన కె. రామలక్ష్మి రచనలు భవిష్యత్ తరాలకు ప్రేరణగా నిలుస్తాయి.

# దూరవాణి ఆవిష్కర్త గ్రాహంబెల్

వినికిడి గురించి మానవాళికి ప్రచారం కలిగించడం కోసం ప్రపంచ ఆరోగ్య సంస్థ టెలిఫోన్ ను కనుగొన్న గ్రాహంబెల్ జన్మదినాన్ని ప్రపంచ వినికిడి దినోత్సవంగా జరుపు కుంటారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ 2007, 3న ఈ దినోత్సవాన్ని ప్రారంభించింది. 2016కు ముందు దీనిని అంతర్జాతీయ చెవి సంరక్షణ దినోత్సవం అని పిలిచే వారు.ప్రపంచ ఆరోగ్య సంస్థకు చెందిన అంధత్వం, చెవుడు నివారణ కార్యాలయం ప్రతి సంవత్సరం ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తుంది.నేడు మనం వాడుతున్న ఫోన్లకు మాతృక అయిన "టెలిఫోన్" అనేదాన్ని కనిపెట్టింది అమెరికాకు చెందిన "అలెగ్జాండర్ గ్రాహెంబెల్" అని మనలో చాలామందికి తెలిసే ఉంటుంది. టెలీ ఫోను అంటే... టెలీ అనగా దూర, ఫోను అంటే వాణి... దూరవాణి అని అర్థం. ఇది సాధారణంగా ఇద్దరు, మరికొన్ని సమయాలలో ముగ్గురు లేదా అంతకంటే ఎక్కువ మంది సంభాషించు కునేందుకు ఉపయోగిస్తుంటారన్న సంగతి మనకు తెలిసిందే. అలెగ్జాండర్ గ్రాహెంబెల్ స్కాట్లాండులోని ఎడిన్‌బర్గ్ అనే ప్రాంతంలో మార్చి 3, 1847వ సంవత్సరంలో జన్మించాడు. ఆయన తండ్రి పేరు అలెగ్జాండర్ మెల్‌విల్లే బెల్ (ప్రొఫెసర్) కాగా, తల్లి పేరు ఎలిజా గ్రేస్. గ్రాహెంబెల్. చిన్న వయసు నుంచే సహజంగానే అనేక విషయాల పట్ల ఆసక్తి ఎక్కువగా ఉండేది. ముఖ్యంగా గ్రాహెంబెల్ కు ఆ రోజుల్లోనే పరిశీలనా శక్తి అధికంగా ఉండేది. తన పక్కింట్లో నివాసముండే తన స్నేహితుడు బెన్ హెర్డ్‌మెన్ సహాయంతో గ్రాహెంబెల్ 12 ఏళ్ల ప్రాయంలోనే "ఇన్వెంట్" అనే పేరుతో చిన్న వర్క్‌షాప్‌ను నిర్వహించాడు.తల్లి క్రమేణా వినికిడి శక్తిని కోల్పోవడంతో ఆమెతో మాట్లాడే క్రమంలో సంజ్ఞలతో భావ వ్యక్తీకరణలో ఆరితేరాడు. ఆమె నుదిటి ఎముకకు దగ్గరగా ఒక రకమైన ఉచ్చారణతో మాట్లాడే ప్రయత్నంలో ధ్వని శాస్త్రాన్ని అర్థం చేసుకున్నాడు.

బెల్‌లోని విజ్ఞాన తృష్ణకు తల్లి చెవిటితనం కూడా ఓ కారణంగా చెప్పవచ్చు. ఆపై ఎడింబరో విశ్వ విద్యాలయంలో ధ్వని, వినికిడి శాస్త్రాలు చదివి



అమెరికాలోని బోస్టన్ విశ్వవిద్యాలయంలో 'గాత్ర సంబంధిత శరీర శాస్త్రం' (వోకల్ ఫిజియాలజీ)లో ప్రొఫెసర్‌గా చేరాడు. భార్య సైతం వినికిడి శక్తిని కోల్పోవడంతో బధిరుల కోసం పరిశోధనలు చేసి, వారు వినగలిగే శబ్ద పరికరాలను రూపొందించాడు. పగలంతా బోధిస్తూ, రాత్రంతా మేలుకుని ప్రయోగాలు చేసేవాడు. ఆ కృషి కారణంగానే తీగల ద్వారా శబ్ద తరంగాలను పంపగలిగే టెలిఫోన్‌ను కనిపెట్ట గలిగాడు.

ఇలా కనిపెట్టినదే టెలీఫోను. దీనిని 1876 రూపొందించిన గ్రాహెంబెల్ మొదటిసారిగా ఉపయోగిస్తూ, పక్కగదిలో ఉన్న వాట్సన్‌తో మాట్లాడారు. దీనిపై 1876లో ఆయనకు లభించిన పేటెంట్ అమెరికాలోనే శాస్త్రరంగంలో మొదటిది. గ్రహంబెల్ ను చాలామంది టెలిఫోన్ ఆవిష్కర్తగా గుర్తుంచుకున్నా ఆయన వివిధ రంగాలలో ఆసక్తిని కనబరచాడు. ఆప్టికల్ టెలి కమ్యూనికేషన్స్, హైడ్రోఫాయిల్స్, ఏరోనాటిక్స్ రంగాల్లో కూడా అనేక ఆవిష్కరణలు చేశాడు. నేషనల్ జియోగ్రాఫిక్ సొసైటీ వ్యవస్థాపకుల్లో గ్రాహంబెల్ కూడా అయన ఒకరు. 1880 వ సంవత్సరంలో టెలిఫోన్ ఆవిష్కరణకు గాను ఫ్రెంచి ప్రభుత్వం ప్రధానం చేసే వోల్టా పురస్కారాన్ని గెలుచుకున్నాడు. దీని విలువ 50,000 ఫ్రాంకులు ( సుమారు 10,000 డాలర్లు).తన జీవిత కాలమంతా రకరకాల పరిశోధనలతో గడిపిన గ్రాహెంబెల్ తన 75 సంవత్సరాల వయసులో చక్కెర వ్యాధికి గురయ్యాడు. ఈ వ్యాధి కారణంగానే 1922 ఆగస్టు 2వ తేదీన మరణించాడు.

# మందమర్రి జనరల్ మేనేజర్ క్షమాపణలు చెప్పాలి




బెల్లంపల్లి, మార్చి02 వుదయం (ప్రతినిధి) బెల్లంపల్లి పట్టణంలో సిపిఐ కార్యాలయంలో సిపిఐ పట్టణ మండల పార్టీ ఆధ్వర్యంలో బెల్లంపల్లి మండల కార్యదర్శి బొంతల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ మందమర్రి సింగరేణి జనరల్ మేనేజర్ దేవేందర్ సింగరేణి కార్మికుని సమస్యపై వెళ్లిన తమ పార్టీ కార్యవర్గ సభ్యుడు బెల్లంపల్లి నియోజకవర్గ సహాయ కార్యదర్శి నిస్వార్థపరుడు అయినటువంటి కామ్రేడ్ దాగం మల్లేష్ పట్ల తీవ్రమైన అనుచిత వ్యాఖ్యలు చేయడంపై మండిపడ్డారు, బేషరతుగా జనరల్ మేనేజర్ మల్లన్నకు క్షమాపణలు చెప్పాలని లేనియెడల మండలాల్లో పట్టణంలో రాస్తారోకోలు చేస్తామని జిఎం కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో పట్టణ సహాయ కార్యదర్శి కొంకుల రాజేష్, బికేఎంయు జాతీయ సమితి సభ్యులు అక్క పెల్లి బాపు, బి కే ఏం యు జిల్లా కార్యదర్శి గుండా చంద్రమాణిక్యం, నాయకులు రత్నం రాజం, రాం కొమురయ్య, శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు

# దేవాలయ అభివృద్ధికి ప్రత్యేక కృషి.

## ఎమ్మెల్యే డాక్టర్ రాజేశ్ రెడ్డి



నాగర్ కర్నూల్ మార్చి 02(వుదయం ప్రతినిధి) జిల్లాలోని నాగర్ కర్నూల్ మండల పరిధిలోని కుమ్మెర గ్రామంలో వెలసిన శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయ అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులను మంజూరు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి తెలిపారు ఆదివారం ఆలయంలో నిర్వహించిన శివ పార్వతుల కళ్యాణ మహోత్సవానికి హాజరయ్యారు ఈ సందర్భంగా వేద పండితుల ఆశీర్వాదం అనంతరం ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి గతంలో నిధులను మంజూరు చేయడం జరిగిందని రాబోయే రోజులలో కూడా ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేయడంతో పాటు గ్రామ అభివృద్ధికి నిరంతరం పాటుపడతానని తెలిపారు ఈ పూజా కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణారావు మాజీ ఎంపీటీసీ సంతోష్ రెడ్డి తుకారాం రెడ్డి కారుకొండ మాజీ ఎంపిటిసి మిద్దె మల్లేష్ నాయకులు శ్రీను తో పాటు ఆలయ కమిటీ సభ్యులతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి.



ఖానాపురం మార్చి 2 వుదయం ప్రతినిధి.మండలంలోని కొత్తూరు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడు తోట శ్రీనురజిత దంపతుల కుమార్తె వివాహానికి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి హాజరై నూతన వధూవరులు ఆరాధ్యరంజిత్ కుమార్ లపై అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటనర్సయ్య, గ్రామ పార్టీ అధ్యక్షుడు జాటోత్ రమేష్, నాయకులు భూస అశోక్ యాదవ్, జరిపోతుల వెంకటేశ్వర్లు, ఎస్కే మస్తాన్, శీలం బిక్షపతి పురోహితుడు పర్వతపు ఆచార్యులు తదితరులు పాల్గొన్నారు.

# సి ఎస్ ఐ చర్చిలో కోతకాలపు పండగ వేడుకలు

## ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్పీకర్ రెవరెండ్ జి జాన్ శ్రీనివాస్



చంద్రుగొండ మార్చి 2:( వుదయం ప్రతినిధి)చంద్రుగొండ మండలం గానుగపాడు గ్రామంలో సీఎస్ఐ సెయింట్ పాల్ చర్చిలో ఆదివారం ఆ చర్చి పాస్టర్ రెవరెండ్ ఆంద్రోస్ ఆధ్వర్యంలోకోతకాల పండగ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి సింగభూపాలెం ఫాస్టేట్ చైర్మన్ పాస్టర్ జి జాన్ శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించినారు ఈ వేడుకలకు ఆ చర్చి క్రైస్తవ కుటుంబ సమేతంగా ప్రత్యేక ప్రార్థనలో

పాల్గొన్నారు ఈ సందర్భంగా ఫాస్టర్స్ జాన్ శ్రీనివాస్. పి ఆంద్రోస్ లు మాట్లాడుతూ యేసు క్రీస్తును అనుసరిస్తున్న బైబిల్లో పొందు పరిచిన విధంగా దశమ భాగము దేవునికి సమర్పించే విధంగా క్రైస్తవ సోదరులకు బోధించినారు మరి ముఖ్యంగా కోతకాలపు పండగ అనగా సంవత్సర కాలము లో తన భూమిలో పండించిన పంటలు అన్నిటిలోనూ దేవునికి సమర్పించే దశమ భాగము దేవునికి సమర్పించే పండుగ వేడుకలు కావడంతో ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా క్రైస్తవ విశ్వాసులు దేవునికి సమర్పించే దానిలో దశమ భాగం సమర్పించి వారి విశ్వాసాన్ని చాటుకున్నారు ఈ కార్యక్రమంలోనే డీ కెన్ వరికుటి యోహాను మరియు సింగభూపాలెం పాస్టర్ నెంబర్ తీట్ల కెపా తదితరులు పాల్గొన్నారు..

# క్రమశిక్షణతో కూడిన విద్యతో మంచి భవిష్యత్తు

## కాటారం డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి






జయశంకర్ భూపాలపల్లి మార్చి 02(వుదయం ప్రతినిధి) క్రమశిక్షణతో కూడిన విద్యతో మంచి భవిష్యత్తు సాధ్యమని కాటారం డిఎస్పి రామ్మోహన్ రెడ్డి అన్నారు. శనివారం మహాదేవపూర్ మండల కేంద్రంలోని గ్రీన్ వుడ్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ప్రస్తుత సమాజ స్థితిగతులను బట్టి పలు రకాల వేషధారణలు వేశారు కళ పాటలతో నూత్యాలతో అలరించారు విద్యార్థిని విద్యార్థుల నృత్యలను తిలకించిన పిల్లల తల్లిదండ్రులు సంతోషంతో విద్యార్థులను అభినందించారు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్న. డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ మారుమూల అటవీ ప్రాంతంలో గ్రీన్ వుడ్ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ పదవ తరగతి 14 బ్యాచ్ల విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడం అభినందనీయమని అన్నారు విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను శ్రద్ధగా విని రాబోయే పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. ఉన్నతంగా ఎదగడానికి క్రమశిక్షణ ముఖ్యమని క్రమశిక్షణతో చదివి ఉన్నతంగా ఎదగలానికి అన్నారు. గ్రీన్ వుడ్ పాఠశాల నుండి విద్యాభ్యాసించిన విద్యార్థిని విద్యార్థులు వైద్యరంగం తో పాటు ఇంజనీరింగ్ సాఫ్ట్వేర్ లాంటి ఉన్నత స్థాయితోపాటు విదేశాలలో ఉండడం అభినందనీయమని అన్నారు పాఠశాలలో విద్య బోధించే గురువులు ఎంతో నిబద్ధతతో విద్య బోధించినందుకే ఈ పాఠశాలలో చదివిన విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకున్నట్లు అర్థమవుతుందని అన్నారు పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులతో పాటు మారుతున్న కాలమాన పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని పిల్లల పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని పిల్లల కదలికలపై ప్రతిక్షణం గమనిస్తూ ఉండాలని అన్నారు యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని భవిష్యత్తుపై దృష్టి సారించి ఉన్నతంగా ఎదగడానికి కృషి చేయాలని అన్నారు అంతకుముందు పాఠశాల యజమాన్యం కరస్పాండెంట్ చీర్ల శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ తమ పాఠశాల ప్రారంభించినప్పటి నుండి విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు ఈ ప్రాంతంలోని ప్రజలు సహకరించడం వల్ల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నామని అన్నారు ఇప్పటికీ తమ పాఠశాలలో పదో తరగతికి సంబంధించి 14 బ్యాచులు అధిక మార్కులతో ఉత్తీర్ణులయ్యారని అన్నారు 2024 25 సంవత్సరానికి సంబంధించి 10వ తరగతిలో 52 మంది విద్యార్థులు ఉన్నారని ఈ సంవత్సరం కూడా అధికమార్కులతో తమ విద్యార్థులు పాస్ అవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు తమ పాఠశాలలో చదివిన ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు విద్యార్థులు డాక్టర్లు అయ్యారని అదే కాక ఇంజనీర్లు సాఫ్ట్వేర్ లతోపాటు విదేశాలలో ఉన్నత స్థాయిలో స్థిరపడ్డారని అన్నారు నిత్యం పాఠశాల ఉపాధ్యాయుల బృందమంతా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడానికి ఎక్కువ సమయం కేటాయిస్తున్నామని అన్నారు ఈ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు చీర్ల శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్ రాజ్ కుమార్, విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ ఉద్యోగం బాధ్యతాయుతమైన హోదా

## – పీర్జాదిగూడ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి



మేడిపల్లి వుదయం ప్రతినిధి మార్చి 02.టీచర్ ఉద్యోగం భావోద్వేగం తో కూడిన బాధ్యతా యుతమైన హోదా అని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి అన్నారు. మేడ్చల్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, పీర్జాదిగూడ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల యస్.జీ.టీ శేషం రమాదేవి ఉద్యోగ విరమణ అభినందన సభ లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన పదవికి విరామం పొందిన తర్వాత కుటుంబంతో సంతోషంగా తీర్థ, పర్యటక యాత్రలు చేయడంతో పాటు సేవకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన సూచించారు. పవిత్రమైన ఉపాధ్యాయ వృత్తిలో విశిష్ట సేవలు అందించి, తన సర్వీస్ లో ఎందరో పేదింటి విద్యార్థుల జీవితాలను ఉన్నతంగా తీర్చిదిద్దిన ఉపాద్యాయురాలు శేషం రమాదేవి సేవలు ఆదర్శనీయమన్నారు. ఈ కార్యక్రమంలో STUTS, PRTUTS, TSUTF, TUTF ఉద్యోగ సంఘాల నాయకులు, మేడిపల్లి, ఘట్కేసర్ మండల పరిధిలోని ఉపాధ్యాయులు, మేడిపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి



మెట్ పల్లి మార్చి 02 (వుదయం విలేఖరి) కోరుట్ల మండలం వేంపేట గ్రామ శివారులోని ఎస్సార్ ఫంక్షన్ హాల్ ఎదురుగా ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో కోరుట్ల పట్టణ మున్సిపల్ లో వెల్లిన గ్రామమైన ఏకిన్ పూర్ గ్రామానికి చెందిన నర్సారెడ్డి (65) మృతి చెందారు మెట్ పల్లి పోలీసుల కథనం ప్రకారం ఆర్టీసీ బస్సు డ్రైవర్ అతివేగంగా అజాగ్రత్తగా నడుపుతూ వచ్చి నర్సారెడ్డి ద్విచక్ర వాహనానికి ఢీకొట్టడంతో నర్సరెడ్డి ఎగిరిపడి బస్సు టైర్ కింద పడడంతో తల పగిలి అక్కడికక్కడే మృతి చెందాడు ఈ ప్రమాదంలో నర్సారెడ్డి భార్య అనసూయ కూడా తీవ్ర గాయాలు కావడంతో మెట్ పల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించిన పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం ఆమెను నిజామాబాద్ ఆసుపత్రికి తరలించారు కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన మెట్ పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డి ప్రమాదానికి కారణమైన ఆర్టీసీ డ్రైవర్ గుర్రం రాకేశ్ ప్రమాదం జరిగిన అనంతరం అక్కడి నుంచి పారిపోగా కేసు నమోదు చేసి నిందితుల కోసం గాలిస్తున్నట్లు తెలిపారు కాగా నర్సారెడ్డికి ముగ్గురు కూతుళ్లు ఉన్నారు

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే, మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ మేయర్.



ఖానాపురం మార్చి 2 వుదయం ప్రతినిధి.కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మాజీ ఎంపీపీ తక్కలపల్లి రవీందర్ రావుసావిత్రి దంపతుల కుమార్తె వివాహానికి నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్, మాజీ మేయర్ మాజీ ఎమ్మెల్యే తక్కలపల్లి రాజేశ్వర్ రావు, మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్ రెడ్డి, మార్తినేని ధర్మారావులు నూతన వధూవరులు సాయిరసజ్ఞఅఖిల్ పై అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టీజీవో రాష్ట్ర అధ్యక్షుడు ఎన్నమనేని జగన్మోహన్ రావు, ఉమ్మడి జిల్లా మాజీ ఓడిసిఎంఎస్ చైర్మన్ సొసైటీ చైర్మన్ గుగులోతు రామస్వామినాయక్, ములుగు జిల్లా పార్టీ అధ్యక్షుడు లక్ష్మణరావు, జిల్లా మహిళా అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ, జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షుడు ఓర్సు తిరుపతి, మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, పిసిసి సభ్యుడు పెండెం రామానంద్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్యగౌడ్, నర్సంపేట వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగన్ మోహన్ రెడ్డి, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఎలగందుల రాజు, మండల ప్రధాన కార్యదర్శి పొడుపుగంటి మధుసూదన్ రావు, మాజీ మండల అధ్యక్షుడు వేములపల్లి వెంకటప్రసాదరావు, మండల ఓబీసీ సెల్ అధ్యక్షుడు వల్లే శ్రీను, గ్రామ పార్టీ అధ్యక్షులు ఎడ్ల బిక్షంరెడ్డి, ఎల్ది శ్రీనివాస్ గౌడ్, జాటోతు నరసింహనాయక్, రాజు, ఎస్కే లాల్ సాబ్, నవీన్ గౌడ్, మార్కెట్ డైరెక్టర్ గట్టి సారంగపాణి, నాయకులు నల్ల మనోహర్ రెడ్డి, గుడిపూడి నాగేశ్వర్ రావు, పరుచూరి రత్నాకర్ రావు, బిక్కి మురళి, మూడు పూల్ సింగ్, వీరమనేని సాగర్ రావు, పల్సర్ రమేష్, పరిటాల నాగేశ్వర్ రావు, అన్నంనేని దేవేందర్ రావు, రాగం సాంబయ్య, కోరే రాములు, పల్నాటి శ్రీను, కందుల సాంబయ్య, వల్లే రవి, జాటోతు పూల్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లావ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు

## జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్



నారాయణపేట టౌన్ మార్చి 02(వుదయం ప్రతినిధి) శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా నారాయణపేట జిల్లా వ్యాప్తంగా మార్చి నెల రోజుల పాటు 30 పోలీస్ ఆక్ట్ అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ 30 పోలీస్ ఆక్ట్ ఈ నెల 31 వరకు అమల్లో ఉన్నందున జిల్లాలో పోలీసు అధికారుల అనుమతులు లేకుండా ఎలాంటి ర్యాలీలు, సమావేశాలు, ఊరేగింపులు, ధర్నాలు, ఫంక్షన్ హాల్లో కార్యక్రమాలు, బహిరంగ సభలు,

ప్రజలు గుమ్మిగుడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు చేయరాదని తెలిపారు. అనుమతులు లేకుండా పై కార్యక్రమాలు నిర్వహించిన నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు. ప్రజా జీవనానికి ఇబ్బంది కలిగించేందుకు దారి తీసే సమావేశాలు, జన సమూహం చేయడం పూర్తిగా నిషేధమని తెలిపారు. సోషల్ మీడియా నందు అనవసరమైన విషయాలను, మతాల మధ్య చిచ్చు పెట్టే అంశాలను వ్యాప్తి చేసిన వారిపై కేసులను నమోదు చేయబడతాయని తెలిపారు.

చట్టపరంగా జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘించినట్లయితే 30 పోలీస్ ఆక్ట్ ప్రకారం శిక్ష అర్హులవుతారని తెలిపారు. నిషేధం లో ఉన్న నిబంధనలు తప్పనిసరిగా అందరూ పాటించాలని ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న ముందస్తు దరఖాస్తు చేసుకునే అనుమతులు తీసుకోవాలని ఎస్పి కోరారు.

# ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ను సన్మానించిన కూన గోవర్ధన్

కోరుట్ల మార్చి 02 (వుదయం ప్రతినిధి) కథలాపూర్ మండల కేంద్రంలో గల ఎస్ఆర్ఆర్ ఫంక్షన్ హాల్లో జరిగిన ఒక వివాహ వేడుకలు హాజర నూతన వధూవరులను ఆశీర్వదించిన మెట్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ అనంతరం ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ రుద్రంగి మార్కెట్ కమిటీ చైర్మన్ చేలుకల తిరుపతి లను సన్మానించిన మెట్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ ఈ కార్యక్రమంలో కూన గోవర్ధన్ తో పాటు రాష్ట్ర కిసాన్ సెల్ జాయింట్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి జగిత్యాల జిల్లా సేవాదళ్ అధ్యక్షులు అందే మారుతి మాజీ ఎంపీటీసీ అండ్ మాజీ సర్పంచ్ ఉడుత సుదర్శన్ కల్లెడ గంగాధర్ మొగిలి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు



# నూతన గృహప్రవేశ వేడుకల్లో కూన గోవర్ధన్



మెట్ పల్లి మార్చి 02 (వుదయం విలేఖరి) మెట్పల్లి పట్టణానికి చెందిన దేవనపల్లి గణేష్ నూతన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరైన మెట్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ ఈ కార్యక్రమంలో కూన గోవర్ధన్ తో పాటు జిల్లా సేవాదళ్ అధ్యక్షులు అందే మారుతి మాజీ ఎంపీటీసీ అండ్ మాజీ సర్పంచ్ ఉడుత సుదర్శన్ కల్లెడ గంగాధర్ మొగిలి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు

# పలు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే సంజయ్



కోరుట్ల మార్చి 02 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ ముక్కాస్ ఫంక్షన్ హాల్ లో కేదారి గార్డెన్లో ఆదివారం జరిగిన వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అనంతరం మెట్పల్లి ఎస్ ఆర్ గార్డెన్ లో జరిగిన వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తో పాటు భారత రాష్ట్ర సమితి పార్టీ కోరుట్ల మండల అధ్యక్షులు దారిశెట్టి రాజేష్ భారత రాష్ట్ర సమితి పార్టీ వివిధ హోదా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# మహిళల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

పటాన్చెరు, మార్చి (ఏ.ఎం.ఎస్): మహిళల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని టీజీఐఐసీ చైర్ పర్సన్ నిర్మల రెడ్డి అన్నారు. మదర్ ఇండియా సంస్థ ఆధ్వర్యంలో గాంధీభవన్లో 200 మంది మహిళలకు కుట్టు మిషన్ల ఉచిత పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదగాలని చెప్పారు. ప్రభుత్వం మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని పేర్కొన్నారు.

## శ్రీ సిద్ధి వినాయక మున్నూరు కాపు సంఘ నూతన కార్యవర్గ ఏర్పాటు..




కోరుట్ల మార్చి 02 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలో గల శ్రీ సిద్ధి వినాయక మున్నూరు కాపు సంఘ సమావేశం ఆదివారం నిర్వహించారు ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో నూతన కార్యవర్గాన్ని శాశ్వత గౌరవాధ్యక్షులుగా పాయికారి రవీందర్ అధ్యక్షులుగా అన్నం యాదగిరి ఉపాధ్యక్షులుగా టేపుల నరేష్ చింతామణి ప్రభు ప్రధాన కార్యదర్శిగా తక్కువూరి భాస్కర్ సహాయ కార్యదర్శిగా కుంకలగుంట ప్రభాకర్ కోశాధికారిగా దావేరి పురుషోత్తం ని ఎన్నుకున్నారు కార్యవర్గ సభ్యులుగా సోవినవేని రాములు సంధ్యపు శ్రీనివాస్ కూర దేవేందర్ పాము సాయిలు గోనెల రాజశేఖర్ గంద్ర మహిధర్ గంద విన్జై గంద్ర మల్లేష్ లను నియమించారు గౌరవ సలహాదారుగా ఉప్పాల ప్రభాకర్ తుంగూరి లక్ష్మీనారాయణ లను నియమించారు

## శ్రీపాదరావు జయంతి వేడుకలు...



కోరుట్ల మార్చి 02 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి ఆధ్వర్యంలో దుద్దిళ్ళ శ్రీపాదరావు 87వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి తో పాటు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు...

### జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్



జగిత్యాల మార్చి 02 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం 3న నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ ఆదివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ప్రజావాణి కార్యక్రమం రద్దు చేస్తున్నట్లు ఈ విషయాన్ని జిల్లా ప్రజలు గమనించాలని కలెక్టర్ బి సత్య ప్రసాద్ వెల్లడించారు

## మెడికేర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత గుండె పరీక్షలు.



వరంగల్ వెస్ట్ మార్చ్ 2 (వుదయం విలేఖరి): వరంగల్, ఖిల్లా వరంగల్ లో ఉదయం వాకింగ్ గ్రౌండ్ దగ్గర మెడికేర్ జనరల్ హాస్పటల్ ఆధ్వర్యంలో లో కార్డియా స్పెషలిస్ట్ డా, భగీరద్ గారికి నేత్రుత్వంలో ఉచిత మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయడం జరిగింది. ఉచితంగా ఇసిజి, గుండె సంబంధిత పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా వాకర్స్ అందరికి ఆరోగ్యం పై అవగాహనా కల్పిస్తూ ఉచితంగా ఇసిజి, బీపీ మొదలగు పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ బోగి సువర్ణ సురేష్, క్యాంప్ ఇంచార్జ్ చింతం మోహన్ సాయి, సిబ్బంది ఆశా, సందీప్, రాజు, రాణి, రవి, శరత్, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన బొడ్రాయి హనుమాన్ విగ్రహ ప్రతిష్టపన, దుర్గమ్మ పండుగలో పాల్గొన్న ఝాన్సి రాజేందర్ రెడ్డి



రాయపర్తి మార్చి 2 (వుదయం ప్రతినిధి):మండలంలోని ఏకే తండా గ్రామంలో నిర్వహించిన బొడ్రాయి పండుగ, దుర్గమ్మ పండుగ, నూతన హనుమాన్ విగ్రహ ప్రతిష్టపన కార్యక్రమాలలో పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా, వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఇలాంటి పండుగలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజాన్ని ఏకం చేస్తాయని, సాంస్కృతిక వారసత్వాన్ని కొనసాగించడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. అదనంగా, వారు గ్రామ అభివృద్ధికి ఎమ్మెల్యే మద్దతుతో తన పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఝాన్సి రెడ్డి వెంట బ్లాక్ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, మండల పార్టీ నాయకులు, పార్టీ సీనియర్ నాయకులు, యువజన నాయకులు, మహిళ నాయకులు, గ్రామ నాయకులు, తదితరులు పాల్గొన్నారు .

# మెట్ పల్లి లో శ్రీపాదరావు జయంతి వేడుకలు..

**శ్రీపాదరావు ఆశయాల సాధనకు కృషి...**
**పేదల బడుగు వర్గాల సంక్షేమానికి గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కృషి చేసిన శ్రీపాదరావు...**
**మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్**



మెట్ పల్లి మార్చి 02 (వుదయం విలేఖరి) కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాద రావు 88వ జయంతిని పురస్కరించుకొని మెట్ పల్లి పట్టణ కేంద్రంలో టీపీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు నివాసంలో శ్రీపదరావు చిత్రపటానికి పూలమాల వేసి స్థానిక నాయకులతో కలిసి నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు ఈసందర్భంగా మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ మాట్లాడుతూ రాజకీయాల్లో హుందాతనానికి శ్రీపాదరావు నిలువుటద్దమన్నారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ గా పని చేసి ఆ పదవికే వన్నె తీసుకువచ్చిన గొప్ప వ్యక్తి శ్రీపదరావు అన్నారు అన్ని వర్గాల ప్రజల నాయకునిగా అజాతశత్రువుగా శ్రీపాదరావు ప్రజల్లో చెరగని ముద్ర వేసుకున్నారని కూన గోవర్ధన్ తెలిపారు శ్రీపాదరావు రాజకీయ జీవితం భావితరాలకు ఆదర్శమన్నారు మంత్రి శ్రీధర్ బాబు తన తండ్రి శ్రీపాదరావు బాటలో నడుస్తూ ప్రజల కోసం ఈ ప్రాంత అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతున్నారని అన్నారు రాష్ట్ర అభివృద్ధిలోనూ కీలకంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు ఈకార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ సెల్ జాయింట్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబోద్దీన్ పాషా జిల్లా సేవాదళ్ అధ్యక్షులు అందె మారుతీ మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ముల చిన్నారెడ్డి మాజీ సర్పంచ్ అండ్ మాజీ ఎంపీటీసీ బుడుత సుదర్శన్ కల్లెడ గంగాధర్ యండి జాఫర్ బైండ్ల శ్రీకాంత్ మొగిలి రాజేందర్ రాకేష్ రాజు కూన సాయితేజ వినీత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఏజెన్సీలో మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యం

### డాక్టర్ ఈక మహేష్



కొత్తగూడ మార్చి 02(వుదయం ప్రతినిధి ): ఏజెన్సీ ప్రాంతంలో మెరుగైన వైద్యం అందించడమే తమ లక్ష్యం అని డాక్టర్ ఈక మహేష్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో మహాదేవ్ పిల్లల జనరల్ హాస్పిటల్ ను నూతనంగా ప్రారంభించారు. ఈ యొక్క హాస్పిటల్ ప్రారంభానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కుంజ కుసుమాంజలి హాజరై రిబ్బన్ కట్ చేసిన ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఈక మహేష్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో మెరుగైన వైద్యం అందించేందుకు మా తల్లిదండ్రుల కోరిక మేరకు ఈ యొక్క హాస్పిటల్ ని ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా నేను ఈ ప్రాంతంలో ఓనమాలు నేర్చుకొని హైదరాబాద్ పట్టణ ప్రాంతం లో ఉన్నత వైద్య విద్యను అభ్యసించి మళ్లీ తిరిగి ఇదే ప్రాంతంలో వైద్య సేవలను అందించడం సంతోషదాయకమని అన్నారు. ఏజెన్సీ ప్రాంతమైన కొత్తగూడా గంగారం మండలాల్లో ప్రజలు కనీసం మెరుగైన వైద్యం సేవల కోసం నర్సంపేట వరంగల్ ప్రాంతాలకు వెళ్లడం జరుగుతుందని కావున మన ప్రాంతం లోనే అందుబాటులో మెరుగైన వైద్యం అందించాలనే భావనతో ఈ యొక్క హాస్పిటల్ ని ప్రారంభిస్తున్నానని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య, మాజీ ఎంపీపీ రూప్ సింగ్, కర్ర జనార్ధన్ రెడ్డి,ఈర్ప రాజేశ్వర్ రావు, వైస్ ఎంపీపీ కాడబోయిన జంపయ్య,బొల్లు రమేష్ నోముల ప్రశాంత్,సిరిగిరి సురేష్, బి ఆర్ ఎస్ నాయకులు భూపతి తిరుపతి,తుడుందెబ్బ మండల అధ్యక్షులు పూనెం సందీప్,బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు.

# మిత్రుల కుటుంబాలను ఆదుకున్న తోటి మిత్రులు



నారాయణపేట టౌన్ మార్చి 02(వుదయం ప్రతినిధి) స్నేహానికన్న మిన్న లోకాన లేదురా అంటూ నానుడు పాడిన పాటను నేడు నారాయణపేట మండలం కోటకొండ గ్రామంలో పూర్వ విద్యార్థులు నిజం చేశారు. మిత్రుల కుటుంబాలు ఆపదలో ఉన్నాయని తెలుసుకుని పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించి ఆ సమ్మేళనంలో ఆపదలో ఉన్న పలువురు తోటి మిత్రుల కుటుంబాలను ఆదుకున్నారు. నారాయణపేట మండలం కోటకొండ గ్రామంలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించుకున్నారు. కోటకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2006-2007 సంవత్సర విద్యార్థులు ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా దాదాపు 100 మంది పూర్వ విద్యార్థులు హాజరయ్యారు. ఒకరి కష్ట సుఖాలు మంచి చెడులు తెలుసుకుంటూ ఆప్యాయంగా పలకరించుకున్నారు. వారికి విద్యాబోధనలు చేసిన ఉపాధ్యాయులను కూడా ఘనంగా సత్కరించుకున్నారు. అలాగే అనారోగ్య రీత్యా చనిపోయిన మిత్రులను గుర్తు చేసుకుంటూ వారి కుటుంబాలను మేమున్నామంటూ భరోసా కల్పించుకుంటూ ఆర్థిక సహాయాన్ని అందించారు. వారి మిత్రులు నలుగురు మిత్రులు అకాల మరణంతో మా అందరికీ దూరమయ్యారని బాధను పంచుకున్నారు. అందరం వారి కుటుంబాలకు మిత్రుడు రియాజ్ కు ఆడపిల్లలు ఉండడంతో 50 వేల ఫిక్స్ డిపాజిట్ చేశారు. అలాగే అంగడెల్లి రాజు కుటుంబానికి కూడా 50,000 వేల ఆర్థిక సాయం అందించారు. అబంగాపూర్ దస్తప్ప కుటుంబానికి 15000 వేలు, లతా కుటుంబానికి 15000 వేల సహాయాన్ని అందిస్తూ ఎల్లవేళల మీకు ఎలాంటి ఆపద వచ్చిన మిత్రులకు మేమున్నామని భరోసా కల్పించారు. భవిష్యత్తులో కూడా మన మిత్రులందరికీ ఎవరికి ఆపద వచ్చినా ఒకరికొకరు కష్టసుఖాలు పంచుకునే విధంగా ఈ ఆత్మీయ సమ్మేళనం కొనసాగించుకుంటామని అన్నారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో ఉపాధ్యాయులు, వందమంది పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లాలో తూనికల కొలతల శాఖ విస్తృత తనిఖీలు

**- కాంటాలను తనిఖీ చేసిన జిల్లా లీగల్ మెట్రాలోజ్ ఆఫీసర్ శ్రీలత**



హనుమకొండ, మార్చి 02(వుదయం జిల్లా ప్రతినిధి) : తూనికల కొలతల శాఖ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ప్రజల నుండి వస్తున్న పిర్యాదులతో ఆదివారం రోజున హన్మకొండ జిల్లా కుమార్ పెల్లి మార్కెట్ లోని చికెన్ సెంటర్లు, మటన్ సెంటర్లు, హన్మకొండ కూడలిలో చేపల అమ్మకందారుల కంటాలను తనికి చేయగా పలు కంటాలలో తూకంలో తేడాలు రావడంతో ఆ దుకాణం దారుల నుండి కంపౌండింగ్ ఫీజు వసూలు చేయడం జరిగింది. అదేవిధంగా వారిపై 30 కేసులు నమోదు చేసిన హన్మకొండ జిల్లా లీగల్ మెట్రాలోజ్ ఆఫీసర్ శ్రీలత తెలిపారు. చేపల అమ్మకం ఇతర దుకాణం దారుల తూకంలో మోసాలకు పలుపడుతే వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని డిల్ఎంఒ శ్రీలత తెలిపారు. దుకాణ యజమానుదారులు ట్రూ కాలర్ లో మోసాలు చేసినట్లయితే కేసులు నమోదు చేస్తామని తెలిపారు.

# ఘనంగా మాజీ స్పీకర్ శ్రీపాదరావు 88వ జయంతి వేడుకలు



శ్రీనివాస్, కోట సమ్మయ్య, ఐతా తిరుపతి రెడ్డి, తోపాటు నాయకులు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

జయశంకర్ భూపాలపల్లి మార్చి 02(వుదయం ప్రతినిధి) ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దివంగతనేత దుద్దిళ్ల శ్రీపాదరావు 88వ జయంతి వేడుకలను మహాదేవపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు మహాదేవపూర్ పిఏసిఎస్ చైర్మన్ చల్ల తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి అనంతరం స్వీట్ పంపిణీ చేశారు ఈ సందర్భంగా చైర్మన్ తిరుపతి రెడ్డి మాట్లాడుతూ శ్రీ పాద రావు గొప్ప వ్యక్తి మంథని ప్రాంతం మరువని మహానేతగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ అజాత శత్రువు మచ్చలేని మహా నాయకుడు శ్రీపాద రావు అన్నారు రాజకీయాలలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని కొనియాడారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేసే వారు అని అన్నారు ప్రజల కోసం తన జీవితాన్ని అంకితం చేశారు అన్నారు ఆయన ఆశయ సాధనకు కృషి చేద్దామని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సహకార సంఘం సి ఏఈ ఓ కుమ్మరి రాజబాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కోట రాజబాబు, అక్బర్ ఖాన్, విలాస్ రావు, కట్కూ౦ అశోక్,వామన్ రావు, గుడాల

## పలుకార్యక్రమాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మెచ్చ

దమ్మ పేట, (వుదయం ప్రతినిధి):
అశ్వారావుపేట(నియోజకవర్గం),దమ్మపేట మండలం పలు కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరరావు పాల్గొన్నారు ముందుగా మల్కారం గ్రామంలో రావూరి వీరయ్య అనారోగ్యంతో బాధపడుతుండగా వారి నివాసానికి వెళ్ళి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని పరామర్శించి పలు సూచనలు చేశారు అశ్వారావుపేట అనంతరం దమ్మపేట మండల కేంద్రంలో జరుగుతున్న మెడిది వెంకట్ రత్నం కుమార్తె వివాహ వేడుకలో పాల్గొని నవ దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు అలాగే అక్కడ ఉన్న వారందరితో ఆత్మీయంగా మాట్లాడుతూ సమయం గడిపారు. ఈ కార్యక్రమంలో వారి వెంట నియోజకవర్గ నాయకులు , అంకత ఉమా మహేశ్వరరావు,అబ్దుల్ జిన్నా,నియోజకవర్గ యార్లగడ్డ శ్రీనివాస్ రావు,లచ్చి రాం,నాగేంద్ర,బాలాజీ,దన్ రాజ్,కోట కన్నారావు,బత్తుల మురళీ,యువ నాయకులు పిట్టల లాలు,పానుగంటి గణేష్,తదితరులు ఉన్నారు.

# చిన్ననాటి గురువు వర్ధంతి సభలో పాల్గొన్న కంభంపాటి పుల్లారావు.





నర్సంపేట పట్టణంలోని భారతీయ జనతా పార్టీ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి కంభంపాటి పుల్లారావు వారికి విద్యాబుద్ధులు నేర్పించిన గురువుకు నివాళులు అర్పించినారు. వారి చిన్ననాటి మిత్రులు అందరితో కలసి వారి గురువు కు ప్రథమ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాకు విద్యాబుద్ధులు నేర్పి నేను ఈ స్థాయికి రావడానికి కారణమైన మా గురువు మా అందరికీ దూరం కావడం చాలా బాధాకరంగా ఉందని తను మాకు భౌతికంగా దూరంగా ఉన్న తను నేర్పిన విద్యాబుద్ధులు మాలోనే మేం చేసే ప్రతి పనిలో ఉన్నాయన్నారు.

విద్యార్థులకు మంచి మాటలు మనకు దేశమే ముందు తర్వాతే కుటుంబం అంటూ నేర్పిన విద్యాబుద్ధులు నేను సమాజంలో ఈ స్థాయికి రావడానికి తను నేర్పిన మంచి మాటలె కారణమన్నారు. ఎంతోమంది విద్యార్థులను నాకు తోడుగా నిలిచే విధంగా మాలో ఐక్యత పెంచి ఈరోజుకు కూడా మేము అందరం ఒకే మాటగా నిలబడటానికి ముఖ్య కారణం మాకు మా గురువు నేర్పిన విద్యాబుద్ధులే కారణమన్నారు. అలాంటి గురువు ఈరోజు భౌతికంగా మాలో లేకున్నా మేము చేసే ప్రతి పనిలో తనే కనిపిస్తున్నాడని కొనియాడారు. మా గురువు విజయకుమార్ మాకు ఆదర్శప్రాయం, మా గమనానికి మార్గదర్శకం, తన ఆశయాలని మేమందరం ఐక్యంగా ఉండి ముందుకు తీసుకెళ్దామని తన ప్రథమ వర్ధంతి సందర్భంగా విద్యాజ్యోతి డిగ్రీ కళాశాల విద్యార్థులందరూ డాక్టర్ కంభంపాటి పుల్లారావు ఆధ్వర్యంలో స్నేహ బృందం అందరు కలిసి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఫాదర్ కొలంబో హైస్కూల్ ప్రిన్సిపాల్, థామస్ కిరణ్, మర్రెడ్డి, బాలశౌరెడ్డి, అజయ్, ఆనంద్ మోహన్, మనోహర్, మోహన్, ప్రతాప్, బాల శౌరి, రవి మరియు మిగతా మిత్ర బృందం విద్యార్థులు కళాశాల సిబ్బంది పాల్గొని నివాళులు అర్పించినారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే సంజయ్



మెట్ పల్లి మార్చి 02 (వుదయం విలేఖరి) మెట్పల్లి మండలం మొగిలిపేట గ్రామంలో రాఘవపేట గ్రామానికి చెందిన భారత రాష్ట్రపతి యూత్ సీనియర్ నాయకులు బండి కమలాకర్ సోదరుడు బండి సుధాకర్ వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తో పాటు భారత రాష్ట్ర సమితి పార్టీ వివిధ హోదా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# శ్రీపాద రావు గొప్ప ప్రజా నాయకుడు

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



జయశంకర్ భూపాలపల్లి మార్చి 02(వుదయం ప్రతినిధి) మాజీ స్పీకర్ శ్రీపాద రావు గొప్ప ప్రజా నాయకుడు అని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు మాజీ స్పీకర్ దుద్ధిళ్ళ శ్రీపాద రావు జయంతి వేడుకలు ఆదివారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ దిద్దిళ్ల శ్రీపాదరావు చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దుద్ధిళ్ళ శ్రీపాద రావు ప్రజా సేవకు అంకితమై, ప్రజాస్వామ్య పరిరక్షణకు విశేషంగా కృషి చేసిన గొప్ప నాయకుడని కొనియాడారు. ఆయన చేసిన సేవలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని, యువత ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా శ్రీపాద రావు సేవలను స్మరించుకున్నారు. ప్రజా సంక్షేమం కోసం చేసిన కృషిని కొనియాడుతూ, సమాజంలో మార్పుకు తీసుకురావడానికి ఆయన చూపిన మార్గాన్ని అనుసరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. శ్రీపాద రావు జీవిత ఆశయాలను కొనసాగించేందుకు మనందరం కృషి చేయాని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి రఘు, డీఎల్పిఓ వీరభద్రయ్య, గృహ నిర్మాణ శాఖ ఏ ఈ రాయలింగు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం పార్టీ, తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో కట్లేరు ప్రాజెక్ట్ పరిశీలన

- సాగర్ జలాలను విడుదల చేసి కట్లేరు ప్రాజెక్టును నింపాలి...
- ప్రాజెక్టు లో పేరుకుపోయిన మురికిని తొలగించి స్థిరీకరణ పెంచాలి...
- మార్చి 5న రైతు సమస్యల పై తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా



మధిర, మార్చి 02(వుదయం ప్రతినిధి) ఎర్రుపాలెం కట్లేరు ప్రాజెక్టు కింద వేలాది ఎకరాల మొక్కజొన్న వరి పంట పొలాలు నీళు లేక ఎండి పోతున్నాయని సాగర్ జలాలను వెంటనే విడుదల చేసి ఎండిపోతున్న రైతుల పంట పొలాలను ఆదుకోవాలని సిపిఎ%బా% పార్టీ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య,
సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎరుపాలెం మండల కట్లేరు ప్రోజెక్ట్ ను రైతు సంఘం, సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కట్లేరు ప్రాజెక్టు ఆయకట్టు కింద సుమారు 6000 ఎకరాల పొలాలు రైతులు సాగు చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారని ప్రాజెక్టు లో నీళ్లు లేక పొలాలు నెర్రలు బారి ఎండిపోతున్నాయని రైతులు తీవ్ర పరిస్థితుల లో నష్టపోయే ప్రమాదం ఉందని లంకా సాగర్ ద్వారా కట్లేరుకు నీళ్లు వదిలి పంట పొలాలను రైతులను కాపాడాలని డిమాండ్ చేశారు. ప్రాజెక్టులో పేరుకుపోయిన మురికిని తొలగించి నీటి సామర్థ్యాన్ని పెంచేందుకు స్థిరీకరించాలని అన్నారు. నీరు పారే కాలువల లో కంప చెట్లు పెరిగి నీటిపారుదలకు అంతరాయం ఏర్పడుతుందని కాలువల మరుమత్తులను చేపట్టి చివరి ఆయకట్టు వరకు పొలాలకు నీరు అందేలాగా పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. నాగార్జునసాగర్ జలాలను విడుదల చేసి పంట పొలాలను కాపాడాలని రైతులు ఆవేదన వ్యక్తపరుస్తున్నట్లు వారు తెలిపారు. ఇరిగేషన్ శాఖ అధికారులు రైతాంగ సమస్యలను పట్టించుకోకుండా మొద్దు నిద్ర పోతున్నారని విమర్శించారు. అధికారులు ప్రజాప్రతినిధులు క్షేత్రస్థాయిలో పరిశీలించి ఎండిపోతున్న పంట పొలాలను కాపాడాలని రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. వేసవికాలం సమీపించిన తరుణంలో మధిర నియోజకవర్గంలో సాగునీరు తాగునీరుకి ప్రజలకు ఇబ్బంది లేకుండా ముందస్తు ప్రణాళికలతో సమస్యలను పరిష్కరించే కనపడటలేదని రైతాంగాన్ని ప్రజలను సమాయత్తపరిచి ప్రత్యేక ఆందోళన మార్చి 5న ఎర్రుపాలెం తాసిల్దార్ కార్యలయం ముందు ఉదయం 10 గంటలకు ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నామని.
ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు గొల్లపూడి పెద్ద కోటేశ్వరరావు, నల్లమోతు హనుమంత రావు, గామసూ జోగయ్య, అనుమాలు కోటేశ్వరరావు, సగుర్తి సంజీవరావు, కోట వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఒత్తిడిని అధిగమించి పరీక్షలకు సిద్ధం కావాలి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



నారాయణపేట టౌన్ మార్చి 02(వుదయం ప్రతినిధి)భయాందోళనలను దూరం చేసుకుని ఒత్తిడిని అధిగమిస్తూ పరీక్షలకు సిద్ధం కావాలని కలెక్టర్ సిక్త పట్నాయక్ అన్నారు. జిల్లా కేంద్రం సమీపంలో గల స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ లో ఆదివారం నిర్వహించిన పూసల్ పహాడ్ టాలెంట్ టెస్ట్ విజేతల బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో ముందుకు వెళ్లడానికి ఇలాంటి టాలెంట్ టెస్టులు ఎంతో ఉపయోగపడతాయని, ప్రతి ఒక్కరూ శ్రద్ధ, ఏకాగ్రతను కలిగి పరీక్షల్లో విజయం సాధించాలని సూచించారు. 22 సంవత్సరాలుగా నిర్విరామంగా విద్యార్థుల కోసం టెస్టును నిర్వహించడం అభినందనీయమన్నారు. పాఠశాలల్లో ఇప్పటికే సిలబస్ పూర్తి కావడంతో రివిజన్ పై దృష్టి సారించాలని, గ్రాండ్ టెస్ట్ లపై ఫోకస్ పెట్టాలని కోరారు. ఇలాంటి పోటీ పరీక్షలు రాయడం వల్ల విద్యార్థులు తమ స్థాయిని గుర్తించి, వార్షిక పరీక్షలకు మరింత సిద్ధం కావడానికి దోహదం చేస్తాయన్నారు. అదేవిధంగా విద్యార్థులు పరీక్షల సమయంలో ఆరోగ్యం పై శ్రద్ధ చూపించాలని, మిత ఆహారాన్ని తీసుకోవాలని, యోగ, వ్యాయామం, ధ్యానం చేయాలని సూచించారు. అనంతరం జిల్లా టాపర్లుగా నిలిచిన ముగ్గురు ప్రభుత్వ, మరో ముగ్గురు ప్రైవేటు విభాగాల్లోని విద్యార్థులకు నగదు బహుమతులు అందించారు.

# పెన్షనర్లకు ప్రయోజన ఉత్తర్వుల సమాచారం...

## హరి అశోక్ కుమార్ రాష్ట్ర కార్యదర్శి తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా



జగిత్యాల మార్చి 02 (వుదయం ప్రతినిధి) పెన్షనర్ల ప్రయోజనాల కోసం ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల వివరాలను పెన్షనర్ల సందేహాలు నివృత్తి కి తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ తెలిపారు రూల్ 50(12)(బి)(%×%) అండ్ జీఓఎమ్మెస్ నెంబర్ 335 ప్రకారం రిటైరైన ప్రభుత్వ ఉద్యోగి చట్టప్రకారం పెళ్ళి చేసుకుంటే ఆ మహిళ కూడా ఫ్యామిలీ పెన్షన్ కు అర్హురాలే
రూల్ 50(10)(బి)(సి) అండ్ జీఓఎమ్మెస్ నెంబర్ 245 ప్రకారం ఒక వ్యక్తి రెండు ఫ్యామిలీ పెన్షన్లు పొందు సందర్భంలో రెండిటి మొత్తం 27 వేల 830 రూపాయలకు పరిమితం చేయబడును రూల్ 50(12)(బి)బి) నోట్ 2(%×××%) అండ్ జీఓఎమ్మెస్ నెంబర్ 236 ప్రకారం రిటర్మెంట్ తదుపరి కలిగిన సంతానం కూడా ఫ్యామిలీ పెన్షన్ కు అర్హత కలిగి ఉంటారు సర్క్యులర్ మెమో నెంబర్ 4027/బి/26/పెన్షన్ -%×%/87 ఫైనాన్స్ ప్రకారం మొదటి భార్య బ్రతికి ఉండగా ప్రభుత్వ అనుమతి లేకుండా మరో పెళ్ళి చేసుకుంటే రెండవ భార్య కుటుంబ పెన్షనుకు అర్హురాలు కాదు జీఓఎమ్మెస్ నెంబర్ 20 ప్రకారం విడాకులు పొందినప్పటికీ విడిగా ఉంటున్నప్పటికీ భార్య పిల్లలు కుటుంబ పెన్షన్ లో వాటకు అర్హులే ప్రభుత్వ ఉద్యోగుల కుటుంబ పెన్షన్ నిబంధనలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం 2019 నవంబర్ 25న తెచ్చిన జీవో 152ని ఇటీవల హైకోర్టు రద్దు చేసింది ఈ జీవోను రాజ్యాంగ విరుద్ధంగా తేల్చింది చట్టం ద్వారా తెచ్చిన నిబంధనలను కార్య నిర్వాహక ఉత్తర్వులు భర్తీ చేయజాలవని హైకోర్టు స్పష్టం చేసింది 1980లో ఏపీ రివైజ్డ్ పెన్షన్ రూల్స్ చట్టబద్ధమైనవని ఇందులో వితంతు విడాకులు తీసుకున్న కుమార్తెలు పెన్షన్ పొందే విషయంలో ఎలాంటి షరతులు విధించలేదని తెలిపింది ఈ నిబంధనలను కార్య నిర్వాహక ఉత్తర్వుల ద్వారా మార్చడానికి వీల్లేదని పేర్కొంది పదవీ విరమణ తరువాత ప్రభుత్వ ఉద్యోగి మరణిస్తే ఆ ఉద్యోగి వితంతు కుమార్తె విడాకులు తీసుకున్న కుమార్తె కుటుంబ పెన్షన్ పొందేందుకు అనర్హులుగా చేయడం సరికాదంది వారు కూడా కుటుంబ పెన్షన్ పొందేందుకు అర్హులని తేల్చి చెప్పింది పెన్షన్ పొందడం జీవనోపాధి హక్కుతో పాటు జీవించే హక్కులో భాగమని సుప్రీంకోర్టు పలు సందర్భాల్లో చెప్పిందని హైకోర్టు గుర్తు

# సృజనాత్మక ఆలోచనలతోనే పిల్లల్లో పరిశోధనాత్మక శక్తి

- విద్యతోనే విజ్ఞానం, క్రమ శిక్షణ
- ఆంగ్లోవేదిక్ పాఠశాలలో జాతీయ సైన్స్ దినత్సవ వేడుకలు
- ప్రారంభించిన సిఐ రాం నరసింహ రెడ్డి







ధర్మపురి మార్చి 01(వుదయం విలేకరి): సృజనాత్మక ఆలోచనలతోనే పరిశోధనాత్మక శక్తి పిల్లల్లో పెంపొందుతుందని, విద్యతోనే విజ్ఞానం, క్రమశిక్షణ సాధ్యమవుతుందని ధర్మపురి సిఐ రాం నరసింహ రెడ్డి పేర్కొన్నారు. శనివారం పట్టణంలో ఆంగ్లోవేదిక్ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్క రించుకొని పాఠశాల లో ఏర్పాటు చేసిన కార్యక్ర మానికి సిఐ రాం నరసింహ రెడ్డి ముఖ్య అతిథి గా పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సంద ర్భంగా సిఐ మాట్లాడుతూ సి.వి రామన్ ఎఫెక్ట్ ను ఆవిష్కరించిన సందర్భంగా జాతీయ సైన్స్ దినోత్స వం జరుపుకోవడం జరుగుతుందని, విద్యార్థులు సివి రామన్ స్ఫూర్తి తో పరిశోధనల్లో రాణించాలని, నూతన అంశాలను అవిష్కరించాలని విద్యార్థులకి సూచించారు. విద్యార్థుల సృజనాత్మక ఆలోచనలు దేశానికి దిక్సూచి గా నిలుస్తాయని అన్నారు. అనంతరం విద్యార్థులు తయారు చేసిన సైన్స్ ప్రదర్శ నను తిలకించారు. చిన్నారులు చేసినటు వంటి చిట్టి ప్రయోగాలు, ప్రాజెక్ట్ లు, వర్కింగ్ మోడల్స్ ఆహు తులను ఆకర్షింపజేశాయి, నమూనాలను తిలకించి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై లు ఉదయ్ కుమార్, శ్రీధర్ రెడ్డి, కరస్పాండెంట్ సంగనభట్ల. దినేష్, ప్రిన్సిపాల్ తోట. శంకర్, డైరెక్టర్ గట్ల. శ్రీనివాస్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ కమల్ రాజ్



మధిర, మార్చి 02(వుదయం ప్రతినిధి)మధిర మండలం మహాదేవపురం గ్రామానికి చెందిన కనపర్తి శ్రీనివాసరావు కుమారుని అదేవిధంగా పట్టణంలోని రెడ్డి గార్డెన్స్ నందు తోట నరసింహరావు కుమారుడు వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు. ఈ కార్యక్రమంలో మధిర మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు, మధిర పట్టణ కార్యదర్శి అరిగే శ్రీనివాసరావు, బిఆర్ఎస్ నాయకులు ఆళ్ల నాగబాబు, లంకెమల్ల నాగేశ్వరరావు, మాజీ సర్పంచ్ కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలోనే పేట మొదటి స్థానం సాధించాలి

## నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి

నారాయణపేట టౌన్ మార్చి 02(వుదయం ప్రతినిధి) పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో నారాయణపేట జిల్లా రాష్ట్రంలోని మొదటి స్థానంలో నిలవాలని ఎమ్మెల్యేచిట్టెం పర్ణిక రెడ్డి కోరారు. పూసల్ పహాడ్ టాలెంట్ టెస్ట్ విజేతలకు బహుమతులు అందించిన ఎమ్మెల్యే వారిని ఉద్దేశించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిందని, ఈ క్రమంలో జిల్లాలోనూ విద్యారంగంలో బాలికలదే పై చేయిగా ఉందని అన్నారు. టెన్త్ పరీక్షలతోపాటు భవిష్యత్తులో అన్ని రంగాల్లోనూ మహిళలు రాణించే విధంగా కృషి చేయాలన్నారు. తల్లిదండ్రులు సైతం బాలిక విద్యను ప్రోత్సహించాలని, అన్ని విషయాల్లోనూ అమ్మాయిలకు తోడ్పాటున అందించాలని కోరారు. ఒత్తిడికి లోను కాకుండా ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలకు సిద్ధం కావాలని సూచించారు. అనంతరం పాఠశాలల వారీగా టాపర్లకు బహుమతులు అందించారు.





మానవతా విలువలు కలిగి ఉండాలి....
విశ్వ మానవతా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు కల్లూరి శ్రీనివాస్ చౌదరి
చదువుతో పాటు విద్యార్థులు మానవతా విలువలను పెంపొందించుకోవాలని విశ్వ మానవతా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు కల్లూరి శ్రీనివాస్ చౌదరి అన్నారు. పూసల్ పహాడ్ టాలెంట్ టెస్ట్ టాపర్లకు నిర్వహించిన ప్రేరణ తరగతులకు ఆయన ముఖ్య వక్తగా హాజరై మాట్లాడారు. చిన్నతనం నుంచే పిల్లలకు సాంస్కృతి, సాంప్రదాయాలను నేర్పించాలన్నారు. తల్లిదండ్రులు, గురువుల పట్ల భక్తి, గౌరవం కలిగి ఉండాలన్నారు. సెల్ ఫోన్, టీవీలకు బానిసలు కాకుండా పుస్తకాలు చదివి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. ప్రతి వ్యక్తి ఓ మంచి గురువును కలిగి ఉండడం అన్నిటికంటే గొప్పనైన వరం అన్నారు. పరీక్షల సమయంలో మంచి ఆహారం, చక్కటి నిద్ర ఉండాలని, నిర్లక్ష్యం లేకుండా చదువుకుని మంచి మార్కులు సాధించాలన్నారు. అంతకుముందు టెన్త్ విద్యార్థులకు వార్షిక పరీక్షలలో వ్యవహరించే విధానాలపై సూచనలు చేశారు. నూతనంగా ప్రవేశపెట్టిన బుక్ లెట్ విధానం, ఓఎంఆర్ షీట్ పై అవగాహన కల్పించారు. విషయాల వారీగా సీనియర్ సబ్జెక్ట్ టీచర్లు మెలకువలను తెలియజేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి, నిర్వాహకులు షేర్ పారిజాత, కృష్ణారెడ్డి, ఏఎంఓ విద్యాసాగర్, సెక్టోరియల్ అధికారి నాగార్జున్ రెడ్డి, ఏపీవో సురేష్, ఎంఈఓ బాలకిష్టప్ప, డీఎస్ఓ భాను ప్రకాష్, తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహ,
రఘురామేశ్వర్, రాజేష్ కుమార్, కేశవ్, కనకప్ప, సాక రవి, కృష్ణ, గోపాల్, భగవంతు రెడ్డి పాల్గొన్నారు.

# 2014 - 15 పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



మధిర, మార్చి 02(వుదయం ప్రతినిధి) మధిర మండలంలోని దెందుకూరు ఉన్నత పాఠశాలలో 2014 -15 సంవత్సరాలలో పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులు 10 సంవత్సరాల తర్వాత తమకు విద్య నేర్పిన గురువులతో, ఆనాటి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం దెందుకూరు ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. సుమారు పది సంవత్సరాల తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులు గడచిన కాలంలో వారిరువురి మధ్య జరిగిన అనుబంధాలను, తీపి జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన రేమిడిచర్ల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొలికపోగు శ్రీనివాసరావు మాట్లాడుతూ గురు, శిష్య బంధం అద్వితీయమైనదని పేర్కొంటూ, దీనిని ఉన్నత స్థాయికి ఎదిగే వరకు కొనసాగిస్తూ విద్య నేర్పిన గురువులకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులను కోరారు. విద్యార్థులు తమ గురువులకు ఘనంగా సన్మానం నిర్వహించడం జరిగింది. సన్మాన గ్రహీతలుగా కొలికపోగు శ్రీనివాసరావు, మీరా ఖాన్, ఆశీర్వాదం, సూర్యనారాయణ రావు, తోట వెంకటేశ్వర్లు, మేడేపల్లి శ్రీనివాసరావు, వివేక, లోవెల్ కుమార్, నాగేశ్వరరావు శ్రీనివాసరెడ్డి, స్వర్గం శ్రీనివాసరావు, రమాదేవి, నాగమణి, మాధవిలను ఘనంగా సన్మానించారు.



రంగారెడ్డి జిల్లా మార్చి02(వుదయం ప్రతినిధి): మాజీ స్పీకర్ శ్రీ దుద్ధిళ్ళ శ్రీపాదరావు గారి జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహిస్తున్న సందర్భంగా ఆదివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి శ్రీపాద రావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.
కలెక్టరేట్ ఏఓ సునీల్, జిల్లా పౌర సంబంధాల అధికారి పి.సి.వెంకటేశం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మధిరలో తుమ్మల నాగేశ్వర రావుకు ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ నాయకులు





మధిర,మార్చి02(వుదయం ప్రతినిధి)మదిర నియోజకవర్గంలోని ఓ ప్రైవేటు కార్యక్రమానికి వెళ్తున్న వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు తన అనుచరుడు చెరుకూరి నాగార్జున ఇంటి వద్ద ఘన స్వాగతం పలికిన చెరుకూరి లక్ష్మినాగార్జున , మొండితోక నాగ రాణీసుధాకర్ దంపతులు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సూరంసెట్టి కిషోర్, టౌన్ అధ్యక్షులు మిరియాల రమణ గుప్తా, డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు, మల్లాది వాసు, కర్నాటి రామారావు, శ్రీకృష్ణ ప్రసాద్, మాదల రామారావు, అద్దంకి రవికుమార్, నెల్లూరి రవి, మునుగోటి వెంకటేశ్వర్లు, కోమటీడి శ్రీనివాసరావు, నంబూరు శ్రీహరి, మందడపు రామకృష్ణ,చిలక రాజేందర్, మోదుగు బాబు,కొమ్ము మస్తాన్,గట్టిగుండె క్రాంతి కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

### 200 మందికి పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు పంపిణి





ధర్మపురి మార్చి 02(వుదయం విలేకరి ):మండలంలోని కమలాపూర్ గ్రామంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఆదివారం కమలాపూర్ గ్రామపంచా యతీ వద్ద ఓం శ్రీ నేత్రాలయ కంటి హాస్పిటల్ ఆధ్వర్యంలో మెగా ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో కంటి వైద్య నిపుణు రాలు డా.గడ్డం మృధుల రెడ్డి పాల్గొని సుమారు 200 మంది రోగులను పరీక్షించి ఉ చితంగా మందులు పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా తమ గ్రామ ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించిన డాక్టర్ మృధుల రెడ్డిని మాజీ ఉప సర్పంచ్ గ్రామీణ వైద్యులు ఒడ్డెటి నరేష్,రెంటం శంకర్, నాయకులు కుమ్మరి లక్ష్మణ్, కుమ్మరి తిరుపతి సన్మానించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ మేనేజర్ రెంటం సాయితేజ, సిబ్బంది రవి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గంగాదేవి విగ్రహ ప్రతిష్టాపన



కొత్తగూడ మార్చి 03(వుదయం ప్రతినిధి ):గంగా దేవి విగ్రహ ప్రతిష్టపనా ను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర మంత్రులు డాక్టర్ అనసూయ సీతక్క ఆదేశాల మేరకు మండలంలోని పొగుళ్లపల్లిలో గంగాదేవి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి కుంజ కుసుమాంజలి సూర్య హాజరై ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడ మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య, లావణ్య వెంకన్న, రూఫ్ సింగ్, కర్ర జనార్ధన్ రెడ్డి, కాడబోయిన జాంపయ్యహాలవాత్ సాలుకి సురేష్, కాట్కతోజు ఉపేంద్ర చారి , ప్రశాంత్ యాదవ్, ఈర్ప రాజేశ్వర్ , ప్రశాంత్ రెడ్డి, చొప్పరి కుమార్, వెలుదండి వేణు , గుంటుక శ్రీను , ఐలయ్య , దేగాల భద్రయ్య, బొజ్జ నవీన్ , తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ ఉమ్మడి వరంగల్ పూర్వ విద్యార్థి నాయకుల సమ్మేళనాన్ని జయప్రదం చేయండి.

### ఎస్ఎఫ్ఐ ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు జన్ను సదయ్య.



మార్చి 2 ములుగు వుదయం ప్రతినిధి.భారత విద్యార్థి సమాఖ్య ఎస్ఎఫ్ఐ ఉమ్మడి వరంగల్ జిల్లాలో విద్యారంగ సమస్యలపై అలుపెరగని పోరాటాలు చేసిన పూర్వ విద్యార్థి నాయకుల సమ్మేళనాన్ని ఈనెల 23 న షాహిద్ భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా హనుమకొండ కాళోజి కళాక్షేత్రంలో నిర్వహించడం జరుగుతుందని ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పోరాటాల నిర్వహించిన మాజీ ఎస్ఎఫ్ఐ నాయకులు అందరు పాల్గొని జయప్రదం చేయాలని ములుగు జిల్లా ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థి నాయకుల సమ్మేళన సన్నాహక సమావేశంలో కోరడం జరిగిందిస్థానిక రిటైర్డ్ ఎంప్లాయిస్ బిల్డింగ్ లో ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు రత్నం ప్రవీణ్ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తోకల రవి ఆధ్వర్యంలో నిర్వహించిన ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థి నాయకుల ములుగు జిల్లా సమ్మేళనం సమావేశంలో ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు జన్ను సదయ్య మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ ఆవిర్భవించినప్పటి నుండి ఇప్పటివరకు ఉ మ్మడి జిల్లా వ్యాప్తంగా డివిజన్లలో మండలాల్లో ఉన్న అనేక విద్యారంగ సమస్యల కోసం అలుపెరుగని పోరాటాలు చేసి ఎన్నో సమస్యలను పరిష్కరించుకొని ఎంతో మంది విద్యార్థులు నాయకులు మంచి క్రమశిక్షణ కలిగిన సమాజంలో బాధ్యత గల పౌరులుగా తీర్చిదిద్దిన ఎస్ఎఫ్ఐ లో అప్పటి నుండి ఇప్పటివరకు విజయవంతంగా విద్యారంగ సమస్యల పైన సమాజంలో దేశంలో అనేక అన్యాయాల పై అక్రమాలపై మతోన్మాద సామ్రాజ్యవాద ప్రజా వ్యతిరేక విధానాల పై పోరాడుతున్న ఎస్ఎఫ్ఐ సంఘం లో పూర్వ విద్యార్థి నాయకుల సమ్మేళనానికి మాజీ నాయకులు అందరూ హాజరై వారి పోరాట స్మృతులను గుర్తు చేసుకుంటూ భవిష్యత్తు ఉద్యమానికి బాటలు వేసే విధంగా తోడ్పాటు అందిస్తారని ఈ పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించడం జరుగుతోంది కావున ప్రతి ఒక్కరు సమ్మేళనంలో పాల్గొని జయప్రదం చేస్తారని ఆశిస్తూ అందరికీ తెలియడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మరి వరంగల్ జిల్లా పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహణ కన్వీనర్ సాంబశివ డివిజన్ నాయకత్వం తుమ్మల వెంకటరెడ్డి కోర్ర రాజు మాజీ డివిజన్ అధ్యక్ష కార్యదర్శిలు చల్ల పాండురంగ సోమ మల్లారెడ్డి రొంటాల బిక్షపతి రత్నం రాజేందర్ దామర కిరణ్డివిజన్ ఉపాధ్యక్షులు సద్దాం హుస్సేన్ కలువల రవీందర్ రాంబాబు బలుగు గణేష్ ప్రస్తుత జిల్లా అధ్యక్షులు రవితేజ ఉపాధ్యక్షులు కోకిల బాలేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యరన్-2025...ఆరోగ్య తెలంగాణకు తోడ్పాటు





మేడిపల్లి వుదయం ప్రతినిధి మార్చి 02.ఆరోగ్య వంతమైన తెలంగాణ నిర్మాణానికి రాచకొండ రన్నర్స్" ఆధ్వర్యంలో నిర్వహించిన "ఆరోగ్యరన్ -2025" ఈవెంట్ తోడ్పడుతుందని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి అన్నారు. ఏవీ కన్స్ట్రక్షన్, ది ఆనంద ఇన్ఫినిటి జాయ్, విజయరత్న స్కూల్, సహస్రం డవలపర్స్ వారి సౌజన్యంతో నారపల్లి లోని భాగ్యనగర నందనవనం రిజర్వు ఫారెస్ట్ లో రాచకొండ రన్నర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆరోగ్యరన్ -2025 ఈవెంట్స్ ను మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని 2 k, 5ఎ, 10k రన్ ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానంలో నిలిచిన రన్నర్స్ కు మెడల్స్ ను బహూకరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రాచకొండ రన్నర్స్ సంస్థ ప్రతినిధులు ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న ఇలాంటి కార్యక్రమాలలో మహిళలు, వృద్ధులు, చిన్నారు, యువత పాల్గొనడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి, నిర్వాహకులు ప్రభాకర్, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఎడవెల్లి రఘువర్ధన్ రెడ్డి, బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు నిర్మల,జావీద్ ఖాన్,నర్సింహా, శ్యామల నర్సింహా, కిరణ్ నాయక్, రమేష్, శంకర్ రావు, మామిడి శ్రీధర్, ఆరోగ్య రన్ స్పాన్సర్స్ తో పాటు సుమారు 800 మంది పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి

### -పిఎసి చైర్మన్ అరకుపూడి గాంధీ





శేర్లింగంపల్లి మార్చి02(వుదయం ప్రతినిధి ): శేర్లింగంపల్లి నియోజకవర్గం లోని మాదాపూర్ డివిజన్ పరిధిలోని మాతృశ్రీ నగర్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన 5 కె రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ బీసీసీఐ చీఫ్ సెలెక్టర్ ఎం ఎస్ కె ప్రసాద్ మరియు పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ ముఖ్య అతిథులుగా విచ్చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ మాట్లాడుతూ మాతృశ్రీ నగర్ రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో 5కె రన్ నిర్వహించడం చాలా అభినందనీయమని ఆయన అన్నారు. నేటి యాంత్రిక జీవితంలో శారీరక శ్రమ ఎంతో అవసరమని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో యువకులు, పెద్దలు మరియు చిన్నపిల్లలు పాల్గొనడం ఎంతో సంతోషించదగిన విషయమని ఆయన అన్నారు. ఇలాంటి కార్యక్రమాలతో మానసిక ఉల్లాసంతో పాటు శారీరిక దృఢత్వం పెంచుకోవడానికి ఎంతో దోహదపడుతుందని ఆయన తెలియజేశారు.
ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా వివిధ వ్యాయామాలతో పాటు ఒక గంట సేపు వాకింగ్ చేయడం ఎంతో మంచిదని ఆయన సూచించారు. ఈ రన్ కార్యక్రమంలో భాగంగా సుమారు 1500 మంది ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాతృశ్రీ కాలనీవాసులే కాకుండా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఎంతోమందు యువతి యువకులు పాల్గొన్నారు.

## హాస్పటల్లో చికిత్స పొందుతున్న నిరుపేద తాపీ మేస్త్రి వైద్యానికి ఆర్థిక సహాయం అందజేసిన.

### జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి





మార్చి 2 భూపాలపల్లి వుదయం ప్రతినిధి.జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం రామకృష్ణాపూర్ (వి) గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన నాంపల్లి మహేష్ తాపీ మేస్త్రి పని చేసుకుంటూ భార్య పిల్లల్ని పోషించుకుంటున్నాడు ఇటీవల పనికి వెళ్లి తిరిగి వస్తుండగా మార్గమధ్యలో లారీ ఆక్సిడెంట్ కావడంతో అతని తలకు బలమైన గాయం కావడంతో హైదరాబాదులోని హాస్పటల్ కు తీసుకెళ్లడం జరిగింది డాక్టర్లు తలకు స్కానింగ్ చేసి చూస్తే రక్తం గడ్డ కట్టిందని వెంటనే ఆపరేషన్ చేయాలని డాక్టర్లు చెప్పడంతో వారి దగ్గర ఆపరేషన్ కు డబ్బులు లేకపోవడంతో వారి కుటుంబం దాతుల సహాయకారం కోరగా విషయం తెలుసుకున్న ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి గారు వారి ఊరుకు వెళ్లి వారి కుటుంబాన్నికి మనో ధైర్యం కల్పించి వారికి 5000, వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది అలాగే వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా కల్పించారు

## కస్తూర్బా గాంధీ విద్యాలయంలో విద్యార్థిలకు ఎగ్జామ్ ప్యాడ్స్, పెన్స్ పంపిణీ చేసిన డాక్టర్ వివేక్.

### -విద్యాలయానికి 36 ఫ్యాన్స్ వితరణ.





బయ్యారం(వుదయం ప్రతినిధి)మార్చి 2డెమొక్రటిక్ స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా డిఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాజకీయవేత్త డాక్టర్ వివేక్ సహకారంతో బయ్యారం మండల కేంద్రంలో ఉ న్న కస్తూరిబా బాలికల పాఠశాల, ఇస్లాపురం ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్, పెన్నులు విద్యార్థులకు అందించారు. డిఎస్ఎఫ్ఐ నాయకుడు గూగులోతు సూర్య ప్రకాష్ అధ్యక్షత జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వివేక్ పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత చదువు చదివి మంచి ఉద్యోగ అవకాశాలు తెచ్చుకోవాలని కొనియాడారు.
విద్యార్థులకు ఎలాంటి సమస్యలు వున్న నా వంతు సహకారం చేస్తానని స్పష్టం చేశారు.అదే విధంగా విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.
త్వరలో కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ఉ న్న అన్నీ సమస్యల పై జిల్లా కలెక్టర్ ని కలిసి సమస్య పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో డిఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు శాంతి కుమార్,సాయి కుమార్,శ్రీకాంత్,ఎల్ హెచ్ పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు భీమా నాయక్,సోమన్న, రంగన్న గౌడ్ ,కిసాన్ పరివార్ ఏడు మండల ఇంచార్జ్ విష్ణు నాయక్,శివ వర్మ ,కారంపూడి వెంకటేశ్వర్లు, రామ్మూర్తి, గంగావత్ శ్రీనివాస్,లక్ష్మణ్,బయ్యారం మండల డిఎస్ఎఫ్ఐ నేతలు దేవేందర్,వినయ్,చరణ్,తరుణ్,విష్ణు,పూర్ణేష్ రెడ్డి,ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## దుద్దిల్ల శ్రీపాద రావు జయంతి అంబేద్కర్ చౌక వద్ద ఘన నివాళి



పెద్దపల్లి జిల్లా: మార్చి, 2 (వుదయం) ప్రతినిధి: కాల్వ శ్రీరాంపూర్, మార్చి 2: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్గా విశిష్ట సేవలందించిన దుద్దిల్ల శ్రీపాద రావు 88వ జయంతిని పురస్కరించుకుని అంబేద్కర్ చౌక్ వద్ద నేతలు, కార్యకర్తలు ఘనంగా నివాళులర్పించారు.
ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాజనవేన సదయ్య, ఏఎంసి వైస్ చైర్మన్ సబ్బని రాజమల్లు, మండల యూత్ అధ్యక్షుడు సోన్నాయిటెంకం శివరామకృష్ణ, ఎనగంటి రవి, ఓరుగంటి కొమరయ్య, మునీరు, గోవర్ధన్, కృష్ణ, పాల రాజేశం, మెట్టు శ్యామ్, సాగర్, నరేష్, మోటం రాజశేఖర్, శ్రీకాంత్, సతీష్ తదితరులు పాల్గొని నివాళులర్పించారు.నేతలు మాట్లాడుతూ, దుద్దిల్ల శ్రీపాద రావు రాజకీయాల్లో చెరగని ముద్ర వేసిన వ్యక్తి అని, ఆయన సేవలు ప్రజలకు చిరస్మరణీయమని పేర్కొన్నారు. రాజకీయాల్లో నూతన తరానికి ఆయన ఆదర్శంగా నిలుస్తారని కొనియాడారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

### ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడి బోయిన రామస్వామి యాదవ్



శేర్లింగంపల్లి మార్చి02(వుదయం ప్రతినిధి): ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరు శ్రద్ధ వహించి తగిన సమయంలో డాక్టర్లు సూచనలు పాటించాలని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ అన్నారు. ఆదివారం చందానగర్ డివిజన్ పరిధిలోని దీప్తి శ్రీనగర్ పార్కులో ఏర్పాటుచేసిన హెల్త్ కేర్ సెంటర్ నందు మెడికవర్ హాస్పిటల్స్ చందానగర్ వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత హెల్త్ చెకప్ సెంటర్ ని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడి బోయిన రామస్వామి యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న కాలానుగుణంగా ప్రతి ఒక్కరు ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలి అని, డాక్టర్ల సూచనలు సలహాలతో ఎప్పటికప్పుడు మెడికల్ చెక్ అప్ చేసుకోవాలని ఆయన సూచించారు. ఈనాడు మనం తీసుకుంటున్న ఆహారం విషపూరిత మవటమే కాకుండా రోగాలకు దారితీస్తున్నాయని వాటి నుంచి అందరూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ఈనాటి యువతీ యువకులు జంగ్ ఫుడ్ జోలికి వెళ్లకుండా సాంప్రదాయ ఆహారం వైపు మొగ్గు చూపాలని తద్వారా రోగనిరోధక శక్తిని పెంచుకొని ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవచ్చని ఆయన సూచించారు. ఆరోగ్య శిబిరం ఉదయం 8:30 కు ప్రారంభమై మధ్యాహ్న ఒంటి గంట వరకు కొనసాగింది. ఈ శిబిరంలో ఎత్తు, బరువు, కంటి, దంత, రక్తపోటు ,షుగర్, పల్స్, ఈసీజీ ,తదితర మొదలగు పరీక్షలు నిర్వహించారు.
ప్రముఖ వైద్యులు డాక్టర్ ఆదిత్య, డాక్టర్ సలీం, డాక్టర్ నిసర్, డాక్టర్ విజయ్, తదితరులు తమ సేవలను అందించారు. డాక్టర్లు మాట్లాడుతూ పౌష్టికాహారం తో పాటు పాలు, పండ్లు ప్రతి ఒక్కరూ విరివిగా వాడాలని తద్వారా రోగనిరోధక శక్తి పెంచుకొని ఆరోగ్యంగా ఉండవచ్చని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ వెల్ఫేర్ నాయకులు సీతారామయ్య, సురేషు ,సుమన్ రెడ్డి, మంగపతి, విజయ్ కుమార్, కౌండిన్యశ్రీ ,నందూరి వెంకటేశ్వరరాజు, తదితరులు పాల్గొన్నారు.

## హెల్త్ క్యాంప్ లను ప్రజలు.. సద్వినియోగం చేసుకోవాలి

మాజీ మేయర్ జక్కు వెంకట్ రెడ్డి



మేడిపల్లి వుదయం ప్రతినిధి మార్చి 02. ఉచిత హెల్త్ క్యాంపులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పీర్జాదిగూడ మాజీ మేయర్ జక్కు వెంకట్ రెడ్డి అన్నారు. మిరాకిల్ హాస్పిటల్ ఆధ్వర్యంలో కమలా నగర్ కమ్యూనిటీ హాల్ లో ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంప్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోగి ప్రాథమిక స్థాయిలో వైద్య పరీక్షలు, మెరుగైన వైద్యం తీసుకోవడం వలన అనేక రోగాల భారి నుండి తప్పించుకునే అవకాశం ఉంటుందన్నారు. ముఖ్యంగా మహిళలు తమ కుటుంబానికి అవసరమైన అన్ని రకాల సేవలు అందించి, వారి ఆరోగ్యంను విస్మరిస్తున్నారని అన్నారు. ఇలాంటి హెల్త్ క్యాంపులను మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్యామల నర్సింహా, రమేష్, యాదగిరి మిరాకిల్ హాస్పిటల్ ప్రతినిధులు వరప్రసాద్, వైద్యులు పాల్గొన్నారు.

## బీసీ నేతను సన్మానించిన కురుమ సంఘం నేతలు



యాదాద్రి భువనగిరి/రాజాపేట, మార్చి 2 వుదయం ప్రతినిధి: రెండు దశాబ్దాల అవిశ్రాంత పోరాట యోధుడు బీసీ సంక్షేమ సంఘం నేత జూకంటి ప్రవీణ్ కుమార్ ను మండల కురుమ సంఘం నాయకులు బండి శ్రీనివాస్, పోసుగొండ మధులు పారుపల్లిలోని ఆయన స్వగృహంలో ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించారు . ఈ సందర్భంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలు అనుసరించాల్సిన వ్యూహంపై సుదీర్ఘంగా చర్చించారు.

అనంతరం బీసీ నేత జూకంటి ప్రవీణ్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీలకతీతంగా బీసీ అభ్యర్థులకు పట్టం కట్టాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. త్వరలోనే స్థానిక ఎన్నికలు -బీసీల స్థితిగతులు అనే అంశంపై మండల స్థాయి సమావేశం నిర్వహించి దీనికి బీసీ మేధావులను, కుల సంఘాల నాయకులను, అన్ని రాజకీయపక్షాల నాయకులను ఆహ్వానించనున్నట్లు ఆయన తెలిపారు.

## గౌటే ఫౌండేషన్ ఆధ్వర్యంలో మృతుల కుటుంబాలకు లక్ష్మణ్ సాయం .



యాదాద్రి భువనగిరి/రాజాపేట, మార్చి 2 వుదయం ప్రతినిధి: గౌటె ఫౌండేషన్ చైర్మన్ గౌటే లక్ష్మణ్ రాజపేట పట్టణ కేంద్రంలో మృతుల కుటుంబాలను ఆదివారం పరామర్శించి సాయం అందించారు. గౌటే ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇటీవల మరణించిన పిట్టల సోమమ్మ కుటుంబానికి గౌటే లక్ష్మణ్ 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో మిత్రులు గొల్లన నరసింహ ఉప్పరి యాదయ్య మంగలి కిష్టయ్య గొల్లెని ఐలయ్య గొల్లెన రవి కనకయ్య గొల్లెన ప్రశాంత్ సున్నం బట్టి రాజు పెద్దోళ్ల సమ్మయ్య కోయ అమరేందర్ కోయ బాబు కోయ జాంగిర్ వరిమడ్ల కనకయ్య గౌటే ప్రశాంత్ గౌటే కృష్ణ గౌటే భాస్కర్ గౌటే అరుణ్ ఉప్పరి గణేష్ తదితరులు పాల్గొన్నారు. ఇటీవల మరణించిన ఉప్పరి నరసయ్య కుటుంబానికి గౌటే లక్ష్మణ్ 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో మిత్రులు గొల్లన నరసింహ ఉప్పరి యాదయ్య మంగలి కిష్టయ్య గొల్లెని ఐలయ్య సున్నం బట్టి రాజు పెద్దోళ్ల సమ్మయ్య కోయ అమరేందర్ కోయ బాబు కోయ జాంగిర్ వరిమడ్ల కనకయ్య గౌటే ప్రశాంత్ గౌటే కృష్ణ గౌటే అరుణ్ ఉప్పరి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగికి సన్మానం



మెట్ పల్లి మార్చి 02 (వుదయం విలేఖరి) మెట్పల్లి పట్టణ 15వ వార్డు పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో సంఘ సభ్యుడు భీమనాతి ప్రభాకర్ ఆర్టీసీ బస్ డిపో మెట్పల్లిలో ఉద్యోగిగా 38 సంవత్సరాలు పూర్తి చేసుకుని గత నెలలో రిటైర్మెంట్ అయిన సందర్భంగా సంఘ సభ్యులు బేతు లక్ష్మణ్ వార్డు కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించారు

# పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్స్ రీయింబర్స్ మెంట్ మెస్ కాస్మోటిక్ చార్జీలు వెంటనే విడుదల చేయాలి.

### విద్యారంగంలో రాష్ట్ర బడ్జెట్ లో 30 శాతం నిధులు కేటాయించాలి.

### ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి. డి. కిరణ్

మార్చి 2 భూపాలపల్లి వుదయం ప్రతినిధి. జయశంకర్ భూపాలపల్లి జిల్లా భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐజిల్లా కమిటీ సమావేశం స్థానిక శ్రామిక భవన్ లో జిల్లా అధ్యక్షులు స్మరన్ అధ్యక్షత జరిగింది లిఈ సమావేశనీకి ముఖ్య అతిథిగా రాష్ట్ర సహాయ కార్యదర్శి దామెర కిరణ్ హాజరై మాట్లాడుతూ రాష్ట్రం లో పరీక్షలు సమయం ఆసన్నమైంది కానీ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్స్ రీయింబర్స్ మెంట్,మెస్ కాస్మోటిక్ చార్జీలు విడుదల చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం గా వ్యవహరిస్తుంది అని వారు అన్నారు ఎన్నికలు ఉన్న అదిలాబాద్, కరీంనగర్, జిల్లాలో గ్రాడ్యుయేట్ ఎన్నికలు ఉన్న జిల్లాల కి మాత్రం రాష్ట్రం ప్రభుత్వం స్కాలర్ షిప్స్ రీయింబర్స్ మెంట్ నీ ప్రభుత్వం విడుదల చేశారు తప్ప మిగితా జిల్లాల్లో ఉన్న విద్యార్థులకి ఎందుకు స్కాలర్ షిప్స్ రీయింబర్స్ మెంట్ విడుదల చేయటం లేదు అని వారు ఈ సందర్భంగా ప్రభుత్వంన్ని డిమాండ్ చేశారు . తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్ మరియు ఫీజు రీయింబర్స్మెంట్ పూర్తిస్థాయిలో విడుదల చేయాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు అదేవిధంగా విద్యార్థులకు ప్రైవేట్ కార్పోరేట్ విద్యాసంస్థలు యాజమాన్యం విద్యార్థికి హాల్ టికెట్ ఇవ్వకుండా ఇబ్బందీ గురిచేస్తున్నారు అని వారు ఆవేదన వ్యక్తం చేశారు అదేవిధంగా విద్యార్థులు విద్యకు దూరం అవుతున్నరు అని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐజిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు మాట్లాడుతూ రాష్ట్రం ప్రభుత్వం వచ్చే రాష్ట్ర బడ్జెట్ లో 30శాతం నిధులు కేటాయించాలి అని వారు అన్నారు జిల్లాలో అద్దె భవన్లో నడుతుస్తున్న కాలేజీ హాస్టల్స్ కు మరియు గురుకులలకి సొంత భవనలు వెంటనే నిర్మించాలి అని వారు అన్నారు అదేవిధంగా వారు మాట్లాడుతూ ఈ నెల 5 నుండి జరిగే ఇంటర్ పరీక్ష కేంద్రాల్లో కనీస మౌలిక సౌకర్యములు కలిపించాలి అని వారు అన్నారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విద్యారంగ సమస్యలను గుర్తించి పరిష్కరించాలని వారు ఈ సందర్భంగా హెచ్చరించారు లేనియెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా వారు అన్నారుఈ కార్యక్రమంలో పాల్గొన్న.. ఎస్ఎఫ్ఐజిల్లా అధ్యక్షులు బొడ్డు స్మరణ జిల్లా కమిటీ సభ్యులు. వికాస్ శ్రావణ్ కుమార్ రాకేష్ రచన అస్త్ర సాగర్ నితీష్ . తదితరులు పాల్గొన్నారు



# కుట్టు మిషన్ల పంపిణి ఎప్పుడు.?

### ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య మాదిగ.

మార్చి 2 భూపాలపల్లి వుదయం ప్రతినిధి. మహిళలకు కుట్టు మిషన్ ల పంపిణి ఎప్పుడు అని ఎమ్మార్పీఎస్ టిఎస్ జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య మాదిగ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మహిళల సంక్షేమం కోసం కుట్టు మిషన్లో శిక్షణ ఇప్పించి మహిళా స్వయం ఉపాధే ధ్యేయంగా కుట్టు మిషన్లను ప్రభుత్వం పంపిణి చేయాలనీ ప్రతి మండలానికి సెర్ప్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్లు అందించిందని, కానిఅసెంబ్లీ ఎన్నికల కోడ్ మూలంగా పంపిణి చేయలేదని, ప్రస్తుత ప్రభుత్వం ఏర్పడి సుమారు 15 నెలలు అవుతున్న వాటిని పంపిణి చేయడం లేదని, అట్టి కుట్టు మిషన్లు గోదాముల్లో తుప్పు పట్టి, పాడైపోతున్నాయని, పాడై పోయిన కుట్టు మిషన్ ఇస్తే వాటిని మహిళలు ఎం చేసుకుంటారని ఇదేనా మహిళా సంక్షేమం అని ఏద్దేవా చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి మహిళలకు కుట్టు మిషన్లు అందించే విధంగా చర్యలు తీసుకుని, మహిళల పట్ల చిత్తశుద్ధిని చాటుకోవాలని ఆయన డిమాండ్ చేశారు..





# ఎన్.ఎం. ఎం ఎస్ పరీక్షలో ప్రతిభ కనబరిచిన మోడల్ స్కూల్ అమీనాబాద్ విద్యార్థి మాలోత్ సాగం

చెన్నరావుపేట. మార్చి02(వుదయం ప్రతినిధి): వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండల్ అమీనాబాద్ మోడల్ స్కూల్లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థి మాలోత్ సాగర్ నేషనల్ మీన్స్ కం మెరిట్స్ స్కాలర్షిప్స్ టెస్ట్ లో ఎంపికైనట్లు మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ సి. హెచ్ జ్యోతి తెలిపారు. ఎన్.ఎం.ఎం.ఎస్ .లో సెలెక్ట్ అయిన విద్యార్థిలకు సంవత్సరానికి ?12,000 చొప్పున నాలుగు సంవత్సరాలు కేంద్ర ప్రభుత్వం ద్వారా వీరికి మెరిట్స్ స్కాలర్షిప్స్ ఇవ్వడం జరుగుతుంది. ప్రతిభ గల విద్యార్థులను ప్రోత్సహించే ఉద్దేశంతో జాతీయస్థాయిలో కేంద్ర ప్రభుత్వం ప్రతిభ పరీక్షను నిర్వహించి విద్యార్థులను ఎంపిక చేస్తుందని తెలియజేయడం జరిగింది. ఈ పరీక్షలో ప్రతిభ కనబరిచిన విద్యార్థి మాలోత్ సాగర్ ను పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ప్రశంసించడం జరిగింది. పేదరికం విద్యకు అడ్డంకి కాదని సాగర్ నిరూపించడం విద్యార్థి యొక్క స్వగ్రామం తోపన గడ్డ తండా ,చెన్నారావుపేట మండలం వృత్తిరీత్యా వారి తల్లిదండ్రులు కూలి పని చేసి విద్యార్థిని చదివించడం జరుగుతుంది. దానికి దీటుగా విద్యార్థి ఎలాగైనా చదువులో ముందుండాలని పట్టుదలతో స్వయంకృషిచేసి ఉపాధ్యాయుల యొక్క సూచనలతో ముందుకెళ్లి ప్రతిభను కనబరచడం ద్వారా వారి తల్లిదండ్రులు వెంకన్న ,విజయ ఎంతో ఆనందాన్ని వ్యక్తపరచడం జరిగింది.





# బీసి వాదమే" తీన్మార్ మల్లన్న సస్పెండ్ కు కారణమా?.. భూపతి శ్రీనివాస్

### ప్రజలను రాజకీయంగా చైతన్య పరచడం నేరమా?

### అగ్రవర్గాలకు ఒక న్యాయం, బీసీ వర్గాలకు ఒక న్యాయమా?



తుంగతుర్తి/ శాలిగౌరారం, మార్చి 2, (వుదయం ప్రతినిధి):బీసి వాదమే కాంగ్రెస్ పార్టీ నుండి తీన్మార్ మల్లన్న సస్పెండ్ కు కారణమా? అంటే ముమ్మాటికి అవునని శాలిగౌరారం మండల బీసి నాయకుడు భూపతి శ్రీనివాస్(బిఎస్ఆర్ గళం) అన్నారు. బిసి ప్రజల్లో చైతన్యం తీసుకొస్తూ రాజకీయంగా, ఆర్థికంగా బీసీల వాటా బీసీలకు దక్కాలని తన క్యూన్యూస్ వేదికతో పాటు వివిధ సభలు, సమావేశాలలో మల్లన్న చెప్పడం అగ్రవర్గ రాజకీయ నాయకులకు నచ్చకపోవడమే సస్పెండుకు కారణమని అన్నారు.

అగ్రవర్గ నాయకులు ఏది మాట్లాడినా న్యాయం, కానీ బీసీ నాయకులు మాట్లాడితే అధికారంలో ఉన్న అగ్రవర్గాల వారికి రుచించదా?.

గత 70 సంవత్సరాలుగా బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని ఇప్పుడిప్పుడే బీసీ ప్రజలు అర్థం చేసుకుంటున్నారని, మల్లన్నను సస్పెండ్ చేయడం వల్ల కాంగ్రెస్ పార్టీ తన గొయ్యి తానే తొవ్వుకోవడమే అని అన్నాడు. ఇప్పటికైనా బీసీ ప్రజలు అగ్రవర్గ రాజకీయ నాయకులు చేస్తున్న కుటిల రాజకీయాలను అర్థం చేసుకొని రానున్న రోజుల్లో బీసీ నాయకులకు అండగా ఉండాలని కోరారు.

# మైసమ్మ అమ్మవారి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

నిజాంసాగర్, మార్చి 02 (వు ప్రతినిధి): నిజాంసాగర్ మండలంలోని మాగి, గోర్గల్ గ్రామ శివారులో గల బేడీల మైసమ్మ అమ్మవారి ఆలయ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం ఇరు గ్రామాల ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు పాల్గొన్నారు. ఆయన ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో మైసమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యేను ఆలే కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు శాలువా పుష్పగుచ్చంతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జి కోటి మనోజ్ కుమార్, నిజాంసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్, స్థానిక కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## మహాదేవపురం గ్రామంలో ఒక ఇంట్లో చోరీ.



మధిర, మార్చి02(వుదయం ప్రతినిధి)మధిర మండలం పరిధిలోని మహాదేవపురం గ్రామంలో కలక రామారావు అనే వ్యక్తి ఇంట్లో దొంగలు చోరీకి పాల్పడ్డారు. పోలీసుల తెలిపిన వివరాలు ప్రకారం రామారావు ఆరోగ్యం బాగాలేక ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి నందు డయాలసిస్ చేయించుకుంటు అక్కడే తన కొన్ని రోజులకు అక్కడే ఉన్నాడు. ఆదివారం ఉదయం ఇంటికి వచ్చేవరకు ఇంటి రెండు వైపులాతాళాలు పగలకొట్టి రెండు బిరువాల తాళాలు పగలకొట్టి దానిలో ఉన్న సుమారుగా 30 వేల రూపాయలు విలువైనపిల్లల ఉంగారాలు, వెండి ప్లేట్, కాళ్ళ పట్టీలు 2 జతలు పోయాయని అన్నారు. పోలీసులు కేసు నమోదు చేశారు

## బియ్యం అందజేసిన స్వాతి చికెన్ సెంటర్ నమిల కేదారి గౌడ్.



యాదాద్రి భువనగిరి/రాజపేట, మార్చి 2 వుదయం ప్రతినిధి: ఇటీవల రాజపేట గ్రామం బెస్త గూడెంలో మరణించిన గౌటే (బొర్ర)లక్షమయ్య కుటుంబానికి స్వాతి చికెన్ సెంటర్ నేమిలె కేదారీ గౌడ్ ఆదివారం 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమం లో మిత్రులు గౌటే రాజు గౌటే మల్లేష్ గౌటే బాలమల్లయ్య గౌటే చంద్రయ్య గౌటే నర్సయ్య గౌటే బలనర్శయ గౌటే ఆంజనేయులు గౌటే బాలరాజు గౌటే శ్రీను గౌటే భాస్కర్ గౌటే సాయి చేరుకు కర్ణకార్ పిండికూర మహేష్ పిండికూర చింటు పిండికూర భాను దిడ్డి అవినాష్ సట్టు నాని జూపల్లి విజయ్ కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

## ప్రారంభమైన పవిత్రమైన రంజాన్ మాసం.

మైనార్టీ సంఘం అధ్యక్షుడు ఎస్.కె ముస్తఫా.



ఖానాపురం మార్చి 2 వుదయం ప్రతినిధి. ముస్లిం కులస్తుల అత్యంత పవిత్రమైన రంజాన్ పండుగ మాసం ఆదివారం నుండి ప్రారంభమైనట్లు ముస్లిం మైనార్టీ సంఘం అధ్యక్షుడు ఎస్.కె ముస్తఫా మండల ముస్లిం సోదరులకు తెలిపారు. ఈ సందర్భంగా మైనార్టీ సంఘం అధ్యక్షుడు మాట్లాడుతూ రంజాన్ మాసం సందర్భంగా నెల రోజులపాటు ప్రతిరోజు ఐదుసార్లు నమాజ్ చేస్తూ ముస్లిం కులస్తులు కటోర ఉపవాస దీక్షలు చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సంఘం వైస్ ప్రెసిడెంట్ యాకూబ్ పాషా, కార్యదర్శి కాజాపాషా, సంఘం సభ్యులు వహీద్, సయ్యద్ యాకూబ్ పాషా, కిరాణం యాకూబ్ ముస్లిం కులస్తులు మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీపాదరావు 88వ జయంతి వేడుకలు...



మెట్ పల్లి మార్చి 02 (వుదయం విలేఖరి) మెట్పల్లి పట్టణంలో గల జువ్వాడి నర్సింగరావు స్వగృహం జువాడి భవన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ స్పీకర్ స్వర్గీయ దుద్దిల్లా శ్రీపాదరావు 88 జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెట్టి లింగం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిప్పిరెడ్డి మాజీ జెడ్పిటిసి సభ్యులు ఆకుల లింగారెడ్డి కొక్కు పురుషోత్తం మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు మాధవరెడ్డి మాజీ ఎంపీటీసీ సభ్యులు నూతుల రాజారెడ్డి నాయకులు నాయిని సురేష్ తదితరులు పాల్గొన్నారు

# మాజీ స్పీకర్ శ్రీపాదరావు జయంతి వేడుకలు



మెట్ పల్లి మార్చి 02 (వుదయం విలేఖరి) మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి షాకీర్ సిటీకి ఆధ్వర్యంలో మాజీ స్పీకర్ శ్రీపాదరావు 88వ జయంతి వేడుకలను మెట్పల్లి పట్టణ 12 వ వార్డులో కేక్ కట్ చేసి పను ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీపాదరావు ఉమ్మడి రాష్ట్రానికి ఎనలేని సేవలు చేశారని కొనియాడారు అలాగే వారి ఆశయాలను కొనసాగిస్తూ వారి తనయుడు శ్రీధర్ బాబు ప్రస్తుత మంత్రి కూడా మన రాష్ట్రానికి అనేక సేవలు అందిస్తున్నారని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో హైమాద్ హనుమంతు జావేద్ శ్రీనివాస్ షకీల్ తదితరులు పాల్గొన్నారు

# సొసైటీ ఎన్నికల కోసం కౌన్సిల్‌లో పోరాడుతా.!

## – శాసన మండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్ ముదిరాజ్

హనుమకొండ, మార్చి 02(వుదయం జిల్లా ప్రతినిధి) : చేనేత సహకార సంఘాల ( సొసైటీ) ఎన్నికలను తక్షణమే నిర్వహించడానికి శాసన మండలిలో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటన చేసే విధంగా నిలదీయాలని వర్ధన్నపేట మాజీ శాసనసభ్యులు, ది వీవర్స్ వెల్ఫేర్ ట్రస్ట్ బోర్డు చైర్మన్ వన్నాల శ్రీరాములు శాసన మండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్ ముదిరాజ్ ను కోరారు. ది వీవర్స్ వెల్ఫేర్ ట్రస్టు బోర్డు, వరంగల్ ఆధ్వర్యంలో పద్మశాలి కవులు, రచయితలు, కళాకారులు,
ఉత్తములకు ఆత్మీయ సన్మానాలు చేశారు.
హన్మకొండ హంటర్ రోడ్ లోని సత్యం కన్వెన్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సన్మాన కార్యక్రమానికి వర్ధన్నపేట మాజీ శాసనసభ్యులు,ది వీవర్స్ వెల్ఫేర్ ట్రస్ట్ బోర్డు చైర్మన్ వన్నాల శ్రీరాములు సభాధ్యక్షులుగా వ్యవహరించగా శాసన మండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాశ్ ముదిరాజ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.విశిష్ట అతిథిగా కేంద్ర సాహిత్య అవార్డు గ్రహీత అంపశయ్య నవీన్,ప్రత్యేక ఆహ్వానితులగా వరంగల్ జిల్లా ప్రజా పరిషత్ పూర్వ చైర్మన్ సాంబారి సమ్మారావు,హన్మకొండ జిల్లా ప్రజా పరిషత్ పూర్వ వైస్ చైర్మన్ గజ్జెళ్ళ శ్రీరాములు,బార్ కౌన్సిల్ సభ్యులు దుస్సా జనార్ధన్లు హాజరయ్యారు.స్వాగతోపన్యాసం ట్రస్టు గౌరవ సలహాదారులు వేముల సదానందం నేత చేశారు.ఈ సందర్భంగా సభాధ్యక్షులు వన్నాల



శ్రీరాములు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా చేనేత సహకార సంఘాల (సొసైటీ) ఎన్నికలను నిర్వహించని కారణంగా స్థానికంగా నాయకత్వం లేకుండా పోయిందని వన్నాల ఆవేదన వ్యక్తంచేశారు.చేనేత సహకార సంఘాలకు ఎన్నికలను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించకుండా పది సంవత్సరాలుగా నిర్లక్ష్యం చేయడంతో సహకార సంఘాలు వ్యవస్థ చిన్నాభిన్నం అయిందని వన్నాల ఆరోపించారు.చేతి వృత్తుల కార్మికులకు ఆర్థిక సాధికారత కల్పించేందుకు మాజీ మంత్రి,ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు స్వర్గీయ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ శ్రామిక కులాల కోసం సహకార వ్యవస్థను ప్రవేశపెట్టారని వన్నాల వివరించారు.ప్రతిష్ఠాత్మకమైన సహకార సంఘాల వ్యవస్థను రాష్ట్ర ప్రభుత్వం బలోపేతం చేయకుండా శ్రామిక కార్మికులకు అన్యాయం చేస్తోందని వన్నాల విమర్శించారు.కార్యక్రమ ముఖ్య అతిథి శాసన మండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్ ముదిరాజ్ మాట్లాడుతూ శ్రామిక సామాజిక వర్గాలు చేనేత,గౌడ, మత్స్య సహకార సంఘాలకు ఎన్నికల నిర్వహించడానికి రాష్ట్ర ప్రభుత్వంతో ప్రకటన వచ్చే విధంగా త్వరలో జరుగనున్న శాసన మండలి సమావేశాలలో చర్చకు తీసుకు వస్తానని హామీ ఇచ్చారు.చేనేత జౌళి శాఖ సహకార సంఘాల ఫైళ్లను దులిపి ఎన్నికలకు సంసిద్ధం అయ్యేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసే వరకు తన పోరాటం ఆగదని బండా ప్రకాశ్ ముదిరాజ్ ఘంటా పథంగా చెప్పారు.

పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన కవులు, రచయితలు, కళాకారులు, ఉత్తముల గురించి,వారి నేపథ్యం గురించి పుస్తకాల రూపంలో ముద్రించి భావితరాలకు అందించాలని బండా ప్రకాష్ ముదిరాజ్ అభిప్రాయపడ్డారు.ది వీవర్స్ వెల్ఫేర్ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ వన్నాల శ్రీరాములు తన సామాజిక వర్గానికి చెందిన పేదల అభ్యున్నతి కోసం ఒకవైపు కృషి చేస్తూ మరోవైపు ప్రతి సంవత్సరం పద్మశాలి కవులు, రచయితలు , కళాకారులు,ఉత్తములను సన్మానించడం అభినందనీయమని బండా ప్రకాష్ ముదిరాజ్ కొనియాడారు.అనంతరం సామాజిక విశ్లేషకులు,కవి, రచయిత ఈగ రాజమౌళి,ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పొరండ్ల కిషన్,చైతన్య యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ గుర్రపు దామోదర్,సామాజిక రాజకీయ విశ్లేషకులు,ప్రముఖ కవి ప్రొఫెసర్ రామ చంద్రమౌళి,ప్రముఖ విద్యావేత్త ప్రొఫెసర్ రుద్ర సాయి బాబా,సామాజిక రాజకీయ విశ్లేషకులు,అకుట్ పూర్వ అధ్యక్షులు ప్రొఫెసర్ కూరపాటి వెంకట నారాయణ,ప్రముఖ రచయిత వలస సుధీర్ కుమార్,చేనేత కళాకారులు,కేంద్ర ప్రభుత్వం అవార్డు గ్రహీత పిట్ట రాములు,అంబేద్కర్ ఫెలోషిప్ అవార్డు గ్రహీత చిప్ప వెంకటేశ్వర్లు.పేరిణి నృత్య కళాకారుడు గజ్జెల రంజిత్ కుమార్,లిమ్కా బుక్ ఆఫ్ రికార్డు సాధించిన సనశ్రీ తదితరులను శాలువాలు కప్పి మెమోంటోలు అందజేసి ఘనంగా సన్మానించారు.ఇంకా ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కుసుమ సతీష్ కుమార్,పద్మశాలి ఉద్యోగుల సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు కొడెం రవి ప్రకాష్,గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు,పూర్వ అధ్యక్షులు గడ్డం కేశవమూర్తి,పద్మశాలి సంఘం రాష్ట్ర నాయకులు వద్నాల నరేందర్,ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి దాసరి ప్రేమ్ సాగర్,ట్రస్ట్ డైరెక్టరులు వెల్ది సాంబయ్య,వంగరి సూర్యనారాయణ,గజ్జెల్లి రవిందర్,చాంబర్ ఆఫ్ కామర్స్ ముఖ్య సలహాదారులు వెల్ది చక్రధర్,పోపా వరంగల్ జిల్లా అధ్యక్షులు గుండు కామేశ్వర్,పరకాల బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వేముల సదారాణి,పద్మశాలి సంఘం నాయకులు బింగి శ్రీనివాస్,పాశిగంటి రాజేంద్రప్రసాద్,భైరి శ్యామ్ సుందర్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఝాన్సీ రెడ్డి



రాయపర్తి మార్చి 2.( వుదయం ప్రతినిధి): మండల కేంద్రంలో పట్టణ యువజన నాయకులు పిరని ప్రవీణ్, స్వాతి ల వివహమహొత్సవా వేడుకలో పాల్గొని వదువరులకు నూతన వస్త్రాలను బహుకరించిన పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి ఆశీర్వదించారు.ఝాన్సి రెడ్డి గారి వెంట బ్లాక్ మండల అధ్యక్షులు, మండల పార్టీ సీనియర్ నాయకులు, పట్టణ నాయకులు, యువజన నాయకులు, మహిళ నాయకులు, తదితరులుపాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన నేషనల్ హ్యూమన్ రైట్స్ మండల చైర్మన్ కుమ్మరి రామ్మూర్తి.



పెద్దవంగర, మార్చి 2 ( వుదయం ప్రతినిధి): మండలంలోని వడ్డేకొత్తపల్లి గ్రామంలో ఇటీవల క్యాన్సర్ తో బాధపడుతూ మరణించిన తాటిపాముల శ్రీనివాస్(54) కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి, ప్రగాఢ సానుభూతిని తెలిపి, భార్య పూలమ్మకు 25 కేజీల రైస్ ను జాతీయ అధ్యక్షులు మంగళంపల్లి హుస్సేన్ ఆదేశాల మేరకు ఇచ్చిన నేషనల్ హ్యూమన్ రైట్స్ పెద్దవంగర మండల చైర్మన్ కుమ్మరి రామ్మూర్తి అందించారు. ఈ సందర్భంగా చైర్మన్ రామ్మూర్తి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు సహాయాన్ని అందించడం ఎంతో గొప్ప విషయమని, సంపాదనే ధ్యేయంగా పనిచేయకూడదని, సంపాదనలో కొంత భాగం సహాయం చేయడం నేర్చుకోవాలని అన్నారు. ఇంత సంపాదించామన్నదే ముఖ్యం కాదు ఎంత సహాయం చేశామన్నది ముఖ్యమని అన్నారు. ఆయనతోపాటు తెలంగాణ యూత్ అధ్యక్షులు తంగళ్ళపల్లి కిరణ్ చారి, మాజీ వార్డు సభ్యులు దంతాలపల్లి జనార్ధన్, మద్దెల సురేష్, పల్లె కొమరమల్లు, గుమ్మడవెల్లి వెంకన్న, తదితరులు ఉన్నారు.

# మాజీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాదరావు జయంతి వేడుక.



వరంగల్ వెస్ట్ మార్చ్ 2 (వుదయం విలేఖరి రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల ననుసరించి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాదరావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో ఆదివారం జయంతి వేడుకలు చేపట్టగా, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద హాజరై మాజీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాదరావు చిత్రపటానికిపూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్అదనపు కలెక్టర్ సంధ్యారాణి , డి ఆర్ ఓ విజయలక్ష్మి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



రంగారెడ్డి జిల్లా జ మార్చి02(వుదయం ప్రతినిధి): సంగారెడ్డి జిల్లా కంది ఐఐటీలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొనేందుకు ఆదివారం ప్రత్యేక విమానంలో ఢిల్లీ నుండి భారత ఉప రాష్ట్రపతి దంపతులు జయదీప్ ధన?ర్, సుదేష్ ధన?ర్ గార్లు శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్నారు. విమానాశ్రయానికి చేరుకున్న ఉప రాష్ట్రపతి దంపతులకు గౌరవ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, పార్లమెంటు సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, రాష్ట్ర రవాణా,బిసి సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర డిజిపి జితేందర్, ప్రొటోకాల్ జాయింట్ సెక్రటరీ ఎస్.వెంకట్రావు, స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి, మాజీ రాజ్యసభ సభ్యుడు విజయ్ సాయి రెడ్డి, ఇతర నాయకులు తదితరులు స్వాగతం పలికారు. ప్రత్యేక హెలికాప్టర్లో ఉపరాష్ట్రపతి దంపతులు కంది ఐఐటీకి బయలుదేరి వెళ్ళారు. సాయంత్రం ఉపరాష్ట్రపతి దంపతులు శంషాబాద్ విమానాశ్రయం చేరుకొని ప్రత్యేక విమానంలో ఢిల్లీకి వెళ్లారు.

# ముస్లిం కులస్తులకు ఇఫ్తార్ విందు ఇచ్చిన మైనార్టీ సంఘం సభ్యుడు వహీద్.



ఖానాపురం మార్చి 2 వుదయం ప్రతినిధి. ముస్లిం కులస్తుల అత్యంత పవిత్రమైన రంజాన్ పండుగ ఉపవాస దీక్ష అనంతరం మొదటిరోజు మైనార్టీ సంఘం సభ్యుడు వహీద్ ముస్లిం కులస్తులకు ఇఫ్తార్ విందు ఇచ్చినట్లు మైనార్టీ సంఘం సభ్యుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ సంఘం అధ్యక్షుడు ఎస్.కె ముస్తఫా, వైస్ ప్రెసిడెంట్ యాకూబ్ పాషా, కార్యదర్శి కాజాపాషా, సంఘం సభ్యులు సయ్యద్ యాకూబ్ పాషా, కిరాణం యాకూబ్ ముస్లిం కులస్తులు మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలకు అండగా ఉంటా

## .. ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు





నిజాంసాగర్, మార్చి 02 (వుదయం ప్రతినిది): కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటానని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు అన్నారు.
ఆయన ఆదివారం మహమ్మద్ నగర్ మండలంలోని జర్నీ తాండకు చెందిన ఎన్ఎస్ఈయూఐ అధ్యక్షుడు సంతోష్ రాథోడ్కు ఆరోగ్యం బాగా లేకపోవడంతో ఎమ్మెల్యే ఆదివారం పరామర్శించారు. పిట్లం మార్కెట్ కమిటీ ఛైర్మన్ మనోజ్ కుమార్, రవీందర్ రెడ్డి, సాయి పటేల్, సిద్దు పాల్గొన్నారు.

# పోలీస్ కమిషనరేట్ లో ఘనంగా శ్రీపాదరావు జయంతి వేడుకలు



వరంగల్ వెస్ట్ మార్చ్ 2 (వుదయం విలేఖరి ) ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు 88వ జయంతి వేడుకలను వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ముఖ్య అతిథిగా హాజరై శ్రీపాదరావు చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. శ్రీపాదరావు కు నివాళ్లు అర్పించిన వారిలో అదనపు డీసీపీ రవితో పాటు ఏసీపీ లు, ఆర్.ఐలు, ఇన్స్ స్పెక్టర్లు ఆర్.ఎస్.ఐ, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వీళ్లు పుట్టగొడుగులు తింటే యమ డేంజర్!

పుట్టగొడుగులు..మంచి పోషకాలు నిండివున్న అద్భుతమైన ఆహారంగా చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు. పుట్టగొడుగులను పోషకాల పవర్ హౌస్ అని కూడా పిలుస్తారు. ఇందులో మన శరీరానికి అవసరమైన విటమిన్లు, విటమిన్ డి, విటమిన్ బి, సెలీనియం, పొటాషియం అంటే ఖనిజాలు, బీటా గ్లూకాన్స్ తో పాటు మన రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేసే అనేక ఇతర సమ్మేళనాలు కూడా ఉంటాయి. కాబట్టి పుట్టగొడుగులను తీసుకోవడం వల్ల మన శరీరం వ్యాధులు ఇన్ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాడుతుందని చెబుతున్నారు. కానీ, పుట్టగొడుగులు తినటం కొందరికి సరైనది కాదు అని హెచ్చరిస్తున్నారు. పుట్ట గొడుగులను ఇప్పుడు అందరూ తింటున్నారు. వీటిల్లో అనేక రకాలు కూడా ఉన్నాయి. మష్రూమ్స్‌లో ఒక రకం తినడం వల్ల క్యాన్సర్‌ను కంట్రోల్ చేసుకోవచ్చని.. ఇటీవల జరిగిన పలు అధ్యయనాల్లో తేలింది. అంతే కాదు పుట్టగొడుగులను ఎక్కువగా తీసుకోవడం వల్ల ముక్కు నుంచి రక్తం కారడం, ముక్కు పొడిబారడం, గొంతు పొడిబారడం వంటి సమస్యలు కూడా వస్తాయి. కొందరు తలనొప్పి సమస్యతో బాధపడుతుంటారు. ఇలాంటి వారు పుట్టగొడుగుల్ని తినకపోవడమే మేలు. ఇలాంటి వారు పుట్టగొడుగుల్ని ఎక్కువగా తింటే తలనొప్పి సమస్య ఎదుర్కోవాలి. చాలా మందికి అజీర్తి, ఉబ్బరం, కడుపు నొప్పి, గ్యాస్ వంటి సమస్యలు తరుచుగా వస్తూంటాయి. ఇలాంటి వారు పుట్టగొడుగుల్లని ఎక్కువగా తినకపోవడమే బెస్ట్. అందుకే కొంతమందికి పుట్టగొడుగులు తిన్న వెంటనే విరేచనాలు ప్రారంభమవుతాయి. జీర్ణసమస్యలు ఉన్నవారు వీటిని తినకపోవడమే మేలు. ఇది అస్సలు వారికి పడదు. ఒత్తిడి, ఆందోళన వంటి మానసిక సమస్యలతో ఇబ్బందిపడుతున్న వాళ్లు అస్సలు పుట్టగొడుగులు తినకూడదని అంటున్నారు. ఇలాంటి వారు పుట్టగొడుగులు తింటే భయం, ఆందోళన, ఒత్తిడి వంటి సమస్యలు మరింతగా ఎదుర్కొంటారు. గర్భిణీలు లేదా పాలిచ్చే తల్లులు కూడా వీటిని మితంగా మాత్రమే తినాలని చెబుతున్నారు.

# బూర నర్సయ్య గౌడ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన చిందం.పాండు వంశరాజ్



హైదరాబాద్ వుదయం ప్రతినిధి మార్చి 02.భువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యులు బూర నర్సయ్య గౌడ్ కి ఆదివారం ఎంబీసీ,డి ఎన్ టి కులాల రాష్ట్ర అధ్యక్షుడు చిందం. పాండు వంశరాజ్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపి శాలువా తో సత్కరించి పుష్పగుచ్చాన్ని అందజేశారు. ఈ కార్యక్రమం లో డి ఎన్ టి సెల్ అధికార ప్రతినిధి జల్లి. సావంత్, పబ్బాల. రమేష్, పబ్బాల. మహేష్, పబ్బాల.సురేష్ తదితరులు పాల్గొన్నారు.


# ఉన్నతంగా ఎదగాలి

## – కిసాన్ పరివార్ సీఈవో వివేక్



మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ /( వుదయం ప్రతినిధి) డోర్నకల్: విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదివి కన్న తల్లిదండ్రులకు,దేశానికి సేవలందించాలని కిసాన్ పరివార్ సీఈవో డాక్టర్ వివేక్ తెలిపారు. ఆదివారం నియోజకవర్గ వ్యాప్తంగా పలు మండలాల్లో కస్తూర్బా,మైనార్టీ పాఠశాలలో పబ్లిక్ పరీక్షలకు సన్నద్ధమవుతున్న వందలాదిమంది విద్యార్థులకు ప్యాడ్స్,పెన్నులు పంపిణీ చేశారు. ఉన్నతంగా ఎదిగి సమాజానికి సేవ చేయాలని ఆకాంక్షించారు.ఆయన వెంట ఎల్ హెచ్ పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు భీమా నాయక్,మైనార్టీ కాలేజ్ ప్రిన్సిపల్ దాసరి స్వప్న,మండల ఇన్చార్జిల్లు రామ్మూర్తి, శ్రీకాంత్,సూర్యనారాయణ తదితరులున్నారు.

# ఇసుక లారీలు పట్టివేత



కోదాడ రూరల్ మార్చి 2(వుదయం) అనుమతి లేకుండా ఆంధ్రా నుంచి తెలంగాణకు అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు లారీలను కోదాడ రూరల్ పోలీసులు ఆదివారం పట్టుకున్నారు. ఏపీ 16 టి ఈ 7688, టీఎస్ 29 టిబి 7866 నంబర్ గల లారీలను పట్టుబడి చేసి డ్రైవర్లు చిక్కుల రాజేష్, పెసరవల్లి మరియదాస్ లపై కేసు నమోదు చేసినట్లు రూరల్ ఎస్సై అనిల్ రెడ్డి తెలిపారు.

# 12 నుంచి తెలంగాణ బడ్జెట్ సమావేశాలు..?

**హైదరాబాద్:** ఈ నెల 12వ తేదీ నుంచి తెలంగాణ బడ్జెట్ సమావేశాలు నిర్వహించనున్నట్లు సమాచారం. 12వ తేదీన ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగించనున్నారు. 15వ తేదీన బడ్జెట్ ప్రవేశపెట్టనున్నట్లు తెలిసింది. మార్చి చివరి వారంలో సీఎం రేవంత్‌రెడ్డి బృందం ఢిల్లీకి వెళ్లనుంది. ప్రధాని మోదీతో పాటు కేంద్ర మంత్రులను రాష్ట్ర ప్రభుత్వ బృందం కలవనుంది. కాగా, తెలంగాణ సర్కార్ శనివారం.. పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఈ నెల 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున కొత్త పథకాలను ప్రారంభించనుంది. పరేడ్ గ్రౌండ్‌లో మహిళా సంఘాలచే ఆర్టీసీ అద్దె బస్సులు– మొదటి విడతలో 50 బస్సులకు పచ్చ జెండా ఊపి సీఎం ప్రారంభించనున్నారు. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు చెల్లింపు, 31 జిల్లాల్లో మహిళా సంఘాలచే పెట్రోల్ బంకుల ఏర్పాటు కోసం అయిల్ కంపెనీలో ఒప్పందాలు, 32 జిల్లాల్లో జిల్లాకు 2 మెగా వాట్ల చొప్పున 64 మెగా వాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్లకు వర్చువల్‌గా సీఎం శంకు స్థాపన చేయనున్నారు. 14 వేల అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల నియామక నోటిఫికేషన్ ప్రభుత్వం విడుదల చేయనుంది. ఇదిలా ఉండగా, ఇసుకతో పాటు ఇతర ఖనిజాల అక్రమ తవ్వకాలు, అక్రమ సరఫరాపై ఉక్కుపాదం మోపాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. గనుల శాఖపై శనివారం ఆయన సమీక్ష నిర్వహించారు. కఠిన చర్యలతోనే అక్రమాలను అడ్డుకోగలమని, ప్రభుత్వానికి ఆదాయం పెంచగలమన్నారు. ప్రభుత్వంలోని నీటి పారుదల, ఆర్‌అండ్‌బీ, పంచాయతీరాజ్‌తో పాటు వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపట్టే పనులకు టీజీఎండీసీ నుంచే ఇసుక



సరఫరా చేసేలా చూడాలని అధికారులను ఆదేశించారు. పెద్ద మొత్తంలో నిర్మాణాలు చేపట్టే నిర్మాణ రంగ సంస్థలకు అవసరమైన ఇసుకను టీజీ ఎండీసీ ద్వారానే సరఫరా చేయాలన్నారు. హైదరాబాద్ నగరంతో పాటు సమీప ప్రాంతాల్లోనే ఇసుక ఎక్కువగా వినియోగం జరుగుతోందని.. తక్కువ మొత్తంలో ఇసుక అవసరమైన వారు కొనుగోలు చేసేలా నగరానికి మూడు వైపులా ఇసుక స్టాక్ పాయింట్లు సాధ్యమైనంత త్వరగా ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. గనుల శాఖ పరిధిలోని వివిధ ఖనిజాల క్వారీలకు గతంలో విధించిన జరిమానాలు, వాటి వసూళ్లపైనా అధికారులను సీఎం ప్రశ్నించారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న మైనర్ ఖనిజాల బ్లాక్‌ల వేలానికి వెంటనే టెండర్లు పిలవాలని సీఎం ఆదేశించారు.

# రెడ్డి కాంగ్రెస్ వర్సెస్ బీసీ కాంగ్రెస్

**హైదరాబాద్ :** తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో కుమ్ములాటలు, ఆధిపత్య పోరు, వర్గ విభేదాలు, సీనియర్స్ వర్సెస్ జూనియర్స్ వార్ ఇలాంటివన్నీ సర్వసాధారణమే. ఇవి లేకపోతే తెలంగాణ కాంగ్రెస్ పాలిటిక్స్ ఊహించలేం. ప్రతిపక్షంలో ఉన్నా , అధికారం చేతికొచ్చినా తీరు మాత్రం సేమ్ టూ సేమ్. తాజాగా గ్రూపు రాజకీయాలు కాస్త ప్రక్కకు జరిగి ఇప్పుడు బిసి వర్సెస్ రెడ్డి సమాజిక వర్గం పేరుతో విమర్శల దాడి పెరిగింది. ఏదో? అలవోకగా వచ్చిన మాటలంటే కాదు , కాంగ్రెస్ లో జమానా కాలం నుండి ఉండికూ?డా వాళ్లు మాట్లుతున్న మాటలు వింటుంటే ఇందేందిరా భయై కాంగ్రెస్ లొల్లి అనకతప్పడంలేదు. ఎందుకిలా ఒక్కరి తరువాత ఒకరు అన్నట్లు బిసి నేతలు కాంగ్రెస్ లో రెడ్డి సామాజిక వర్గాన్ని టార్గెట్ చేస్తున్నారనేది కోటి డాలర్ల ప్రశ్నగా మిగిలింది. నిన్నగాక మొన్న తీన్మార్ మల్లన్న బిసి బహిరంగ సభలో రెడ్డి సామాజికవర్గంపై అగ్గిమీద గుగ్గిలంలా మండిపడ్డారు. రేవంత్ రెడ్డి ఈ రాష్ట్రానికి చివరి రెడ్డి సిఎం అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. రాబోయే 2028 ఎన్నికల్లో తెలంగాణకు బిసి ముఖ్యమంత్రి కాబోతున్నాడంటూ , బిప్ సౌండ్స్ వేయాల్సిన పదజాలంతో రెడ్డిసామాజిక వర్గంపై రెచ్చిపోయారు. కులగణన పేరుతో 42లక్షల మంది బిసిలను చంపేస్తారా, లెక్కలోనే లేకుండా చేస్తారా అంటూనే 16లక్షల మంది ఓసీ జనాభా ఎలా పెరిగారంటూ ప్రశ్నించారు.కులాల మధ్య చిచ్చురేపుతున్న నోటిదూల వెనుక వ్యూహం ఇదేనారేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకుని నిర్వహించిన కులగణన సర్వేనే తగులబెట్టి, అది ఓ చెత్త సర్వే అంటూ రెచ్చిపోయారు. ఇలా బిసిలను ఐక్యం కావాలంటూనే రెడ్డి సామాజిక వర్గంపై చెలరేగిపోయారు కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్ మార్ మల్లన్న. బిఆర్ ఎస్ అధికారంలో ఉన్నప్పుడు అదేపనిగా ప్రభుత్వతీరును ఎండగడుతూ, కాంగ్రెస్ పార్టీ మనసు దోచుకున్న మల్ల, రేవంత్ రెడ్డి సహకారంతో పార్టీలోకి ఎంట్రీ ఇవ్వడం, ఎమ్మెల్సీగా గెలవడం జరిగింది. ఒక్కమాటలో చెప్పాలంటే మల్లన్న రాజకీయ భవిష్యత్ కు మార్గం చూపింది కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి ప్రోత్సాహం. మరి ఇప్పుడు ఎందుకిలా రెడ్డి సమాజికవర్గంపై కత్తులు నూరుతున్నాడనేది అంతుచిక్కడంలేదు.ఒకవేళ రేవంత్ వ్యూహంలో మల్లన్న దూకుడు భాగమైతే అది రెడ్డి వర్గాన్నె ఎందుకు టార్గెట్ చేస్తారు. అలా చేయడం ద్వారా బిసిలు కాంగ్రెస్ కు మరింత



దగ్గరవుతారని ఇలా సొంత ఇంట్లో కులం మంట పెట్టి చలికాచుకుంటున్నారనే వాదనలు వినిపిస్తున్నాయి. దశాబ్దాలుగా రెడ్డి పాలన ,పెత్తనం ఇక చాలు, బిసిల ఓట్లు ఎలాగో ఎక్కువ , మనం అధికారం రావడానికి? ఏం తక్కువ అనుకుని ముందుకు దూసుకుపోతున్నారనే మాటలు వినిపిస్తున్నాయి. ఇలా సొంత పార్టీలో మల్లన్న రేపిన కులం కుంపటి ఎంతరకూ కాంగ్రెస్ కు మేలు చేస్తుందో చూడాలి. ఇదిలా ఉంటే తాజాగా మరో బిసి సీనియర్ నేత, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ సైతం, కాంగ్రెస్ పార్టీలో కొందరు రెడ్డి సామాజిక వర్గానికి చెందిన నేతలు తన రాజకీయ భవిష్యత్ కు దెబ్బకొట్టారని తీవ్ర ఆరోపణలు చేసారు.ఏకంగా ఉత్తమ్ కుమార్ రెడ్డి, జానా రెడ్డి అంటూ పేర్లు ప్రస్తావించి మరీ రెడ్డి సామాజిక వర్గంపై సంచలన వ్యాఖ్యలు చేసారు.యాదవులకు ఒక్క మంత్రి పదవి కూడా ఇవ్వరా అంటూ నిలదీశారు.రాహుల్ గాంధీ గట్టిగా చెబితేనే కులగణనకు ఈ రెడ్డి నేతలు ఒప్పుకున్నారని, లేదా కులగణన కూడా జరిగేదికాదంటూ మరో అడుగు ముందుకేసి సొంత పార్టీలో రెడ్డినేతలను రచ్చకీడ్చారు. సాధారణంగా వివాదాలకు ఆమడదూరంలో ఉందే అంజన్ కుమార్ యాదవ్ , ఒక్కసారిగా రెడ్డినేతలపై కత్తులు దూయడం వెనుక కారణాలేంటి..? ఈ ఇద్దరు నేతల మాటల తూటలచాటున దాదిన రాజకీయ వ్యూహంపై సర్వత్రా చర్చనడుస్తోంది. అంజన్ కుమార్ యాదవ్ దాదాపు రాజకీయాలకు దూరమైపోయారు అనుకున్న సమయంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. అవునన్నా, కాదన్నా రేవంత్ నాయకత్వంలో తన కుమారుడు అనిల్ కుమార్ యాదవ్ కు రాజ్యసభ ఎంపీగా ప్రాధాన్యత దక్కింది. ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ కూడా రేవంత్ కు అత్యతంత సన్నిహితుల్లో ఒకరు, తాను నమ్మిన కోర్ టీమ్ లో ఒకడు . మల్లన్న సైతం రేవంత్ తో సన్నిహితింగానే మెలుగుతున్నారు. బిఆర్ ఎస్ పై ప్రజావ్యతిరేకత కలగడంలో కీలకంగా వ్యవహరించారు. రేవంత్ సపోర్టుతో ఎమ్మెల్సీ అయ్యారు. ఇలా రెడ్డివర్గంపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేస్తున్న ఈ ఇద్దరు కాంగ్రెస్ నేతలూ రేవంత్ కు సన్నిహితులే. మరెందుకు ఇలా ఆ సామాజివర్గాన్నే రెచ్చగొడుతున్నారనేది వెనుక పెద్ద వ్యూహమే ఉందనే వాదనలు వినిపిస్తున్నాయి.బిసి కాంగ్రెస్,వర్సెస్ రెడ్డి కాంగ్రెస్ గా వేరుచేయడంతో మొదలై బిసిలకు ప్రాధ్యాన్యత ఇచ్చేలా చేస్తూ, తమ కాంగ్రెస్ సాధించిన ఘనతగా తిరిగి కాంగ్రెస్ కు బిసిలను ఫిక్స్ ఓగ్ బ్యాంక్ గా మార్చాలనేది రేవంత్ వ్యూహం లో భా?గమంటున్నారు రాజకీయ విశ్లేషకులు. ఇలా బిఆర్ ఎస్ కు బిసిలు మరలకుండా కాంగ్రెస్ తో ఉండేలా , రేవంత్ అండతోనే ఇలా బీసి నేతలు రెడ్లపై రెచ్చిపోతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

# సౌత్ హైదరాబాద్ పరుగులు

**హైదరాబాద్ :** రైజింగ్ తెలంగాణ పేరుతో రాష్ట్రంలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి.. మరో భారీ ప్రాజెక్టుకు రూపకల్పన చేశారు. ప్రస్తుత రింగ్ రోడ్డు నుంచి త్వరలోనే నిర్మించనున్న రీజినల్ రింగ్ రోడ్డుకు అనుసందానంగా దాదాపు.. 41.5 కిమీ మేర నిర్మించనున్నారు. దీనికి దివంగత పారిశ్రామికవేత్త రతన్ టాటా పేరును పెట్టాలని నిర్ణయించారు. ఈ ప్రాజెక్టు కోసం ఏకంగా రూ.4.030 కోట్ల మేర ఖర్చు చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం అంచనాలు రూపొందించగా.. హైదరాబాద్ నగరాన్ని దక్షిణం వైపు విస్తరించాలన్న రేవంత్ ఆలోచనలకు ఈ ప్రాజెక్టు కీలకంగా పని చేస్తుందని అంటున్నారు. హైదరాబాద్ ను అంతర్జాతీయ నగరంగా రూపొందించాలనే ప్రణాళికల్లో నుంచి పుట్టుకు వచ్చిన ఫూచర్ సిటీ నిర్మాణంతో పాటుగా మహానగరాన్ని అన్ని వైపులా విస్తరించాలన్నది సీఎం రేవంత్ రెడ్డి ప్రణాళిక. అందుకు తగ్గట్టుగానే.. ఓవైపే నెలకొన్న పరిశ్రమలు, ఐటీ సెక్టార్ వంటి రంగాలను నగరం చుట్టూరా విస్తరించేందుకు.. ఫ్యూఛర్ సిటీని శంషాబాద్ వైపు నిర్మించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ ఆలోచనలకు కొనసాగింపుగా.. మరో భారీ గ్రీన్ ఫీల్డ్ రేడియల్ రోడ్డు నిర్మాణానికి రేవంత్ రెడ్డి పచ్చజెండా ఊపారు. ఇందులో భాగంగా.. ప్రస్తుతం నగరం చుట్టూ ఉన్న రీజినల్ రింగ్ రోడ్డు రావిర్యాల ఇంటర్ ఛేంజ్ నుంచి ఆమన్ గల్ దగ్గర ప్రతిపాదిత రీజినల్ రింగ్ రోడ్డు వరకు దాదాపు 41.05



కి.మీ మేర నిర్మించనున్నారు. ఓఆర్ఆర్ ? ఆర్ఆర్ఆర్ మధ్య అనుసంధానంగా ఈ నూతన హైవే ఉండాలన్నది సర్కార్ ఆలోచనగా కనిపిస్తోందిప్రస్తుత మహానగరానికి ఓఆర్ఆర్ బాటలు వేస్తే.. భవిష్యత్ విశ్వనగర ఆవిష్కరణలో ఆర్ఆర్ఆర్ కీలక పాత్ర పోషిస్తుందన్నది తెలంగాణ ప్రభుత్వ ఆలోచన. అందులో భాగంగానే.. నిర్మించ తలపెట్టిన ఫ్యూచర్ సిటీ, ఆదిభట్ల వంటి కీలక ప్రాంతాల నుంచి ఆమన్ గల్, దాని సమీప ప్రాంతాలకు రవాణాను సులభతరం చేయొచ్చని భావిస్తున్నారు. రేవంత్ రెడ్డి కలల ప్రాజెక్టు అయిన ఫ్యూచర్ సీటీకి సకల సౌకర్యాలు, అన్ని వైపుల నుంచి ప్రయాణ మార్గాల్ని అనుసంధానించేందుకు.. ఈ రహదారి నిర్మించాలని ఆలోచిస్తున్నారు. ఈ ప్రాజెక్టు నిర్మాణ బాధ్యతల్ని రేవంత్ సర్కార్.. హైదరాబాదా మెట్రో డెవలప్ మెంట్ అథారిటీ , హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్ లకు అప్పగించారు.రేవంత్ సర్కార్ యుద్ధ ప్రాతిపదికన నిర్మించాలని తలపెడుతున్న ఈ ప్రాజెక్టు కోసం ఫిబ్రవరి 28 నుంచి ఊఓఅం బిడ్లు ఆహ్వానించనున్నట్లు తెలిపింది. ఈ భారీ ప్రాజెక్టు నిర్మించేందుకు అర్హులైన బిడ్డర్లు, ఏజెన్సీలు కొటేషన్లు సమర్పించాలని కోరారు. కాగా.. ఈ రతన్ టాటా రేడియల్ రహదారిని రెండు ఫేజ్ లలో నిర్మించనున్నారు. ఇందులో మొదటి భాగాన్ని ఓఆర్ఆర్ దగ్గరి రావిర్యాల నుంచి మీర్ ఖాన్ పేట్ వరకు 19.2 కి.మీ నిర్మించనున్నారు. ఇందుకోసం రూ.1,665 కోట్ల అంచనా వ్యయాన్ని ఖర్చు చేయనున్నారు.రెండో దశలో మీర్ ఖాన్ పేట నుంచి ఆమన్ గల్ దగ్గరి ప్రతిపాదిత ఆర్ఆర్ఆర్ రోడ్డు వరకు 22.30 కి.మీ నిర్మించనున్నారు. ఇందుకోసం రూ. 2,365 కోట్లను వెచ్చించనున్నట్లు సమాచారం. రేవంత్ సర్కార్ తలపెట్టిన ఈ ప్రతిపాదత రహదారిని 6 లేన్లతో నిర్మించనుండగా.. ఇది ఇబ్రహీం పట్నం, మహేశ్వరం,కందుకూరర్, యాచారం, కడ్తాల్, అమన్ గల్ మండలాలతో పాటు రంగారెడ్డి జిల్లాలోని 14 గ్రామాల నుంచి వెళ్లనుంది.

## రేవంత్ రెడ్డి, కేసీఆర్ పాత మిత్రులు

విమర్శించారు. కాంగ్రెస్ పార్టీలో రేవంత్ రెడ్డిపై అసంతృప్తి వ్యక్తం అవుతోందని, తెలంగాణ ప్రజలు రేవంత్ రెడ్డి మాటలను పట్టించుకోవడం లేదని అన్నారు. తాను సిద్ధాంతానికి, విలువలకు కట్టుబడి ఉండే వ్యక్తినని, సీఎం వైఫల్యాలు, అసమర్థతను తనపైన రుద్దితే సహించబోనని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వాన్ని అడుగుతున్నపుడు రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రాజెక్టులకు కేటాయింపులు చేయాలని సూచించారు. రీజినల్ రింగ్ రోడ్డుకు ప్రధానిని తానే ఒప్పించానని, రీజినల్ రింగ్ రోడ్డు తొలి ఫేజ్‌కు త్వరలోనే నిధులు విడుదల అవుతాయని తెలిపారు. అలాగే దక్షిణాదిలో లోక్‌సభ సీట్లు తగ్గుతాయని గగ్గోలు పెడుతున్నారని, సీట్లు తగ్గిస్తామని కేంద్రం చెప్పిందా లేదా మోదీ, అమిత్ షా చెప్పారా? అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి, కేసీఆర్ పాత మిత్రులని, కేసీఆర్ కాంగ్రెస్‌తో కలిసి పని చేశారని గుర్తు చేశారు. ఎస్ఎల్బీసీ దగ్గర పనులు జరుగుతుంటే వెళ్లి రాజకీయాలు చేయవద్దని హితవు పలికారు.

## కేసీఆర్ అప్పు చేసి సంపద సృష్టించి ప్రజలకు పంచారు



మోయొద్దని కాంగ్రెస్ కొత్త ఇన్చార్జి మీనాక్షి మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. అప్పట్లో చంద్రబాబుకు బ్యాగులు మోస్తే ,ఇప్పుడు కాంగ్రెస్ అధిష్టానానికి రేవంత్ రెడ్డి బ్యాగులు మోస్తున్నాడని ఆరోపించారు. మంచి మైక్ లో చెప్పాలి చెడు చెవిలో చెప్పాలంటున్న రేవంత్ ఒక్క మంచి పని చేయలేదు కాబట్టే ఎవరూ మైక్ లో చెప్పడం లేదన్నారు. హైడ్రా విధ్వంసం, ఆర్ఆర్ టాక్స్, భూకబ్జాలు, అంతులేని అవినీతితో కుప్పకూలిన ఎస్ఎల్బీసీ టన్నెల్, మొన్ననే కొట్టుకపోయిన పెద్దవాగు, మునిగిన వట్టెం పంప్ హౌస్ ఇలా చెప్పడం మొదలుపెడితే రేవంత్ చెవుల నుంచి రక్తం కారుతుందన్నారు. జనవరి 26న ఖాతాల్లో డబ్బులు పడతాయని హామీ ఇచ్చి, ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని చెప్పారు. రుణమాఫీ జరగలేదు, పెన్షన్లు పెరగలేదు, రైతు భరోసా లేదు, ఆడబిడ్డలకు తులం బంగారం లేదు, కళ్యాణ లక్ష్మి నిలిపివేశారు" అని ఆరోపించారు. "హైడ్రా, మూసి కూల్చివేతలతో రియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని దెబ్బతీశారు. మేడ్చల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారి వేణుగోపాల్ రెడ్డి ఆత్మహత్య చేయడం దురదృష్టకరయని అన్నారు రాబోయే పంచాయతీ, ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయాన్ని సాధిస్తుందని, కేసీఆర్ తిరిగి ముఖ్యమంత్రి అయితేనే తెలంగాణ అగ్రస్థానంలో నిలుస్తుందని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. "తెలంగాణ ప్రయోజనాల కోసం కేసీఆర్ గారే శ్రీరామరక్ష అన్న కేటీఆర్, గులాబీ జెండా ఎగిరితేనే తెలంగాణ గెలుస్తుంది నిలుస్తుందని అన్నారు.

## జనాభాకు మించి ఎస్సీ రిజర్వేషన్లను అనుభవించిన మాలలు..



**హైదరాబాద్:** మాలలు జనాభాకు మించి ఎస్సీ రిజర్వేషన్ ఫలాలను అనుభవించారని ఎమ్మార్పీఎస్ అధినేత, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆరోపించారు. ఎస్సీ రిజర్వేషన్ల సమాన కంపెనీ కోసం తాము వర్గీకరణ ఉద్యమం చేపడితే మాలలు అడ్డుకున్నారని విమర్శించారు. జస్టిస్ షమీ అక్తర్ నివేదిక శాస్త్రీయంగా లేదని గ్రూపుల్లో కులాల చేర్పు సరిగ్గా లేదని, దీనిని సవరించాలన్నారు. బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఎస్సీ కులాల సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఆయన మాట్లాడుతూ ఎస్సీలలోని నేతకాని, మహార్, ఓలియ దాసరి, మాల దాసరి, మిత్ అయ్యల్‌వార్, డోర్, మంగ్, మాంగ్ గరోడి తదితర కులాలను ప్రత్యేక గ్రూపులో కాకుండా గ్రూపు–3లో చేర్చారని, మాలల ఒత్తిడి వల్లనే ఇది జరిగిందని ఆరోపించారు. ఎస్సీ వర్గీకరణలో అన్ని కులాలకు న్యాయం జరగాలన్నదే తన లక్ష్యమన్నారు. ఎస్సీలలోని అన్ని కులాలకు తహసీల్దార్ ద్వారా కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మాజీ ఎంపీ వెంకటేష్ మెహతా మాట్లాడుతూ నేతకాని కులస్థులను ప్రత్యేక గ్రూపులో చేర్చాలని, మాలలతో కలిసి ఉండమని అన్నారు. కార్యక్రమంలో వివిధ సంఘాలకు చెందిన నేతలు బి.దీపక్‌కుమార్, పృథ్వీరాజ్‌యాదవ్, దుర్గం రాజేష్, రాంబాబు, బాలాజీ, చంద్రశేఖర్, సోమయ్య, కిష్టయ్య, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదం.. ఎనిమిది మంది మృతి

మరింత సమయం పడుతుందని తెలిపారు. టన్నెల్ బోరు మిషన్ కట్ చేసి ఆపరేషన్ చేస్తున్నారని చెప్పారు. టన్నెల్ సహాయక చర్యలపై ప్రతిపక్షాలు ఘటనపై ఇష్టానుసారంగ మాట్లాడుతున్నారని మంత్రి జూపల్లి కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు.

**అత్యంత విచారకరం: ఎమ్మెల్యే వంశీకృష్ణ**

టన్నెల్ ప్రమాదంలో చిక్కుకున్న ఎనిమిది మంది చనిపోవడం అత్యంత విచారకరమని అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. రాడార్ ద్వారా నలుగురి మృతదేహాలు ఒకచోట.. మరో ఇద్దరివి మరోచోట.. మరో ఇద్దరివి మరోచోట గుర్తించారని తెలిపారు. అక్కడ తవ్వకాలు జరుగుతున్నాయని.. రేపు మధ్యాహ్నానికల్లా మృతదేహాలు బయటపడే అవకాశం ఉందని ఎమ్మెల్యే వంశీ కృష్ణ పేర్కొన్నారు.

## మళ్లీ మట్టిపాత్రలలో వంటకాలు

**హైదరాబాద్ :** మట్టి పాత్రలు అంటే మన పూర్వీకుల కాలంలో వాడేవాళ్లు. ఇంకా చెప్పాలంటే రెండు తరాల కిందటి వరకు వాటిని బాగానే వినియోగించారు. మంచినీళ్లు తాగే కుండల నుండి వంట పాత్రల వరకూ అన్ని మట్టితో చేసినవే ఉండేవి. వాటిని వాడితేనే ఆరోగ్యం. అందుకే పెద్దలు మట్టి పాత్రలలో చేసే వంటలను ఇష్టంగా తినేవారు. తరువాత రోజుల్లో పరిస్దితులు మారిపోయాయి. కాలక్రమంలో మట్టి పాత్రలు కనుమరుగైయ్యాయి. ఎంతలా అంటే అప్పట్లో ఉండేవి ఇవి అనేలా పరిస్దితులు వచ్చాయి.కానీ నేటి రోజుల్లో సీన్ రివర్స్ అయ్యింది.మనం మట్టి నుండే వచ్చాం.. ఆ మట్టి నుండే మనుగడ నేర్చుకున్నాం.. దాన్ని మరిచినా భేషుగ్గా బ్రతకగలం అనుకున్నాం. కానీ కాలం గిర్రున తిరిగి మళ్లీ మట్టిని మన వంటింటికి చేర్చింది. విద్యుత్ కుక్కర్లు, నాన్‌స్టిక్ ప్యాన్‌లు, స్టెయిన్‌లెస్ స్టీల్ పాత్రలు ..ఇలా ఆర్టిఫిషియల్ రోజులకి గుడ్‌బై చెబుతూ... మట్టి పాత్రల్లో వంట చేసుకొని ఆహా ఏమి రుచి అనే రోజులొచ్చాసాయి. మన తాతల కాలమంతా మట్టి చుట్టే తిరిగింది. పంటల నుంచి వంటల దాకా...అంతా అప్పట్లో మట్టిని నమ్ముకునే జీవనం సాగించారు. అయితే కాలక్రమంలో మనిషి కొత్త 'పాత్ర'ల్లోకి మళ్లాడు. దాదాపుగా మట్టి పాత్రల్లో వంట అనేది మరిచిపోయాడు.కానీ ఇప్పుడు పరిస్థితుల్లో ఊహించని మార్పులొచ్చాయి. కోవిడ్ తరువాత ఆరోగ్యంపై పెరిగిన అవగాహన, సోషల్ మీడియా ప్రభావం పుణ్యమా అని మళ్లీ మట్టికి జీవం వచ్చింది. సహజమైన జీవన విధానం ద్వారా కలిగే లాభాలు అర్థం చేసుకున్న కొందరు మళ్లీ పాత రోజుల్ని గుర్తు చేస్తున్నారు. మట్టి పాత్రలనగానే కుండలు తప్ప మరేం గుర్తుకు రావు. కానీ మారుతున్న ఆలోచనా ధోరణులకు అనుగుణంగా మట్టితో చేసిన అన్ని రకాల వంట పాత్రలు ఇప్పుడు హైదరాబాద్ వంటి హైటెక్ నగరాలలో సైతం దొరుకుతున్నాయి.

# చక్కని ఆరోగ్యం

## గర్భధారణ మధుమేహం తలెత్తడానికి కారణాలు ఏమిటి?



'మధుమేహం, అనే పదం వినడం మాత్రం చేతనే మనలో ఒక విధమైన భయం మొదలవుతుంది. సామాన్య మానవులు, ఈ పదాన్ని ఆహారపు అలవాట్లకు హద్దులు పెట్టేది గానో లేదా జీవనశైలిలో పెనుమార్పులు తీసుకువచ్చేది గానో చూస్తారు. ఇది నిజమే అయినప్పటికీ, మధుమేహంలో వందల రకాలున్నాయి పైగా వీటన్నింటిని ఒకే విధంగా పరిష్కారించాలంటే సాధ్యపడదు. నిజానికి, రకరకాల మధుమేహాలు రకరకాల కారణాల వల్ల కలుగుతాయి. గర్భధారణ కాలం అనేది ఏ స్త్రీ జీవితంలో అయినా ఒక పరీక్ష కాలం లాంటిది. మీకు ఇదివరకే మధుమేహం ఉన్నా,లేకపోయినా, ఈ సమయంలో మాత్రం మధుమేహంతో పోరాడాలని ఏ స్త్రీ కోరుకోదు. అయినప్పటికీ, గర్భధారణ సమయంలో ఒక స్త్రీని గర్భధారణ మధుమేహం ప్రభావితం చేయడం చాలా బాధాకరం. ఏ స్త్రీ అయినా,గర్భధారణ సమయంలో కొన్ని జీవనశైలి మార్పులు చేసుకోవాలి. ఇలాంటి పరిస్థితిని కలిగి ఉండటం వలన జీవనశైలిలో తక్షణ మార్పులు మరియు సర్దుబాట్లను పెంచుతుంది. అందువల్ల, మీరు గర్భం ధరించడానికి ముందే, ఈ పరిస్థితికి సంబంధించిన పరిజ్ఞానం పెంచుకోవడం ఉత్తమం, తద్వారా మీరు అటువంటి పరిస్థితి ఎదురవకుండా తగిన జాగ్రత్తలు తీసుకునే అవకాశం ఉంటుంది. ఈ వ్యాసం ద్వారా మీకు సహాయమందించడానికి మేము గర్భధారణ మధుమేహం యొక్క కారణాల గురించి తెలియజేస్తున్నాం.? మీ వయస్సు 25 ని మించిందా?

వినడానికి బాధ కలిగించినా,తల్లి యొక్క వయస్సు ఆమె గర్భధారణలో గణనీయమైన పాత్రను పోషిస్తుంది. 25 ఏళ్ల తరువాత మొదటి సారి గర్భధారణ జరిగిన స్త్రీలలో మధుమేహం వచ్చే ప్రమాదం అధికమని పరిశోధనలు తెలుపుతున్నాయి. అధిక బరువు కలిగి ఉన్నారా?

ఊబకాయం ఉన్న స్త్రీలలో గర్భధారణ మధుమేహ వ్యాధి కలిగే అవకాశం ఒకింత ఎక్కువగా ఉంటుంది. కనుక, గర్భధారణ మధుమేహ వ్యాధి రాకుండా ఉండాలంటే మీరు గర్భం దాల్చక ముందే మీ బరువును సరిచూసుకోవాలి. ఃఓఎ 30 కన్నా అధికంగా ఉండే స్త్రీలలో గర్భధారణ మధుమేహం తలెత్తే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. గతగర్భ చరిత్ర: బరువైన బిడ్డలను కన్న తల్లులలో గర్భధారణ మధుమేహంకలిగే ప్రమాదం ఎక్కువ. మీరు ప్రసవించిన బిడ్డ యొక్క బరువు 4 కిలోల కన్నా ఎక్కువగా ఉంటే, ఇది నిజమవుతుంది. దగ్గర దగ్గరగా గర్భం ధరించినప్పుడు, రెండవ గర్భం ధరించిన సమయంలో గర్భధారణ మధుమేహంతో పోరాడవలసిన పరిస్థితి తలెత్తుతుంది. వ్యక్తిగత ఆరోగ్య చరిత్ర: చాలామంది మహిళలలో మధుమేహం లేనప్పటికీ, ప్రీ డయాబెటిస్ తో బాధపడుతుంటారు. ఈ పరిస్థితి టైప్ 2 మధుమేహంకు దారితీస్తుంది. ప్రీ డయాబెటిక్ దశలో ఇన్సులిన్ స్థాయిలో స్వల్ప మార్పులు చోటుచేసుకుంటాయి. ఈ పరిస్థితి మధుమేహంగా గుర్తింపబడనప్పటికిని, దీని వలన గర్భధారణ మధుమేహం తలెత్తే అవకాశాలు పెరుగుతాయి.

జాతి బేధాలు: దేశంలో ప్రముఖ ఆరోగ్య సంస్థలచే నిర్వహింపబడిన అనేక పరిశోధనలలో భారత ఉపఖండంలోని మహిళలలో ఎక్కువగా గర్భధారణ మధుమేహం సంభవిస్తుందని ధృవీకరింపబడింది. ఆఫ్రికన్ మహిళలలో కూడా గర్భధారణ మధుమేహ బారినపడుతున్నారు. పాశ్చాత్య మహిళలలో ఈ పరిస్థితి సంభవించడం చాలా తక్కువ. నిశ్చలమైన జీవనశైలి: కొంతమంది మహిళలలో గర్భం ధరించిన ఆఖరి దశలో మధుమేహానికి గురవుతారు. దీనికి కారణం తగినంత వ్యాయామం కరువవడమే! గర్భం ధరించినంతనే కొందరు స్త్రీలు అపురూపంగా భావించి అవసరానికి మించి విశ్రాంతి తీసుకుంటారు. దీనివలన శరీర కదలికలు మందగించి గ్లూకోజ్ స్థాయి పెరగడం, బరువు పెరగడం వంటివి జరుగుతాయి. ఇవి మధుమేహానికి దారితీస్తాయి. కనుక గర్భిణీ స్త్రీలు రోజులో కొంత సమయాన్ని తేలికపాటి వ్యాయామాలకు, నడకను వెచ్చిస్తే రక్తంలో గ్లూకోజ్ స్థాయి నియంత్రణలో ఉండి మధుమేహ సమస్య తలెత్తదు. అసమతుల ఆహారం: చాలామంది స్త్రీలు గర్భాన్ని సాకుగా చూపించి తమకు నచ్చిన ఆహారపదార్థాలు అన్నింటినీ తినవచ్చని అనుకుంటారు. గర్భం ధరించినప్పుడు కొన్ని ఆహారపదార్థాలు తినాలనే కోరిక కలగటం వలన పరిస్థితి మరీంత దిగజారుతుంది. దీని మూలంగా వారు అనారోగ్యకరంగా అధిక బరువు పెరిగి మధుమేహం సంభవించే పరిస్థితి తెచ్చుకుంటారు. ఒత్తిడి: శాస్త్రీయంగా నిరూపింపబడనప్పటికిని, ఒత్తిడితో పోరాడుతున్న స్త్రీలలో, గర్భధారణ మధుమేహ వ్యాధి అధికంగా ఉన్నట్లు తేలింది. ఇక్కడ గుర్తించవలసిన విషయం ఏమిటంటే, ఒక వ్యక్తి యొక్క శారీరక ఆరోగ్యం, మానసిక ఆరోగ్యంతో ముడిపడి ఉంటుంది. తల్లీబిడ్డల ఆరోగ్యం సక్రమంగా ఉండాలంటే,ముందుగా తల్లి యొక్క మానసిక ఆరోగ్యం సక్రమంగా ఉండాలి. అప్పుడు, గర్భధారణ మధుమేహం వంటి శారీరక సమస్యలు సులభంగా పరిష్కరించబడతాయి. కుటుంబ చరిత్ర : కొన్ని కుటుంబాలలో గర్భధారణ మధుమేహం వివిధ తరాలలో, పలువురిలో కనిపిస్తుంది. కనుక, మీ తల్లి లేదా తోబుట్టువులకు గర్భధారణ మధుమేహం కలిగినట్లైతే, ఆ విషయాన్ని మీరు వైద్యునికి తప్పక తెలియజేయండి.

## ఆకలి లేదని చెబుతున్నారా!



పిల్లలు అసలేమీ తినడంలేదు. నోట్లో ఏది పెట్టనివ్వరు. అంటూ ఈ రోజుల్లో చాలామంది తల్లులు బాధపడటం తెలిసిందే. అలాంటప్పుడు కంగారుగా డాక్టర్ల దగ్గరకు వెళ్లడం, వాళ్లిచ్చే మందులు వాడి ఆకలి పెంచే ప్రయత్నం చేయడమూ జరుగుతూనే ఉంటుంది. వాస్తవానికి పిల్లల్లో ఆకలి లేదనేదాన్ని ఓ సమస్యగా భావిస్తారు కానీ. 99 శాతం మందిలో అది సమస్యే కాదు. అలాగే ఏదైనా అనారోగ్యం కారణంగా ఆహారం తీసుకోకపోవడమూ అరుదే. కాబట్టి అసలు నిజంగా పిల్లలకు ఆకలి వేస్తోందా, లేదా అనేది గమనించాలి తప్ప బలవంతంగా ఆహారం తినిపించే ప్రయత్నం చేయకూడదు. చిన్నారుల పొట్టలో అన్నింటికీ చోటు ఉండదు. పాలతోనే ఆకలి నిండితే మిగిలినవి తినలేరని తల్లులు గుర్తుంచుకోవాలి. వాస్తవానికి జలుబూ, కడుపులో నులిపురుగులూ, మరికొన్ని అనారోగ్యాలూ, మట్టి లేదా గోడ సున్నం తినే అలవాటున్నా, మానసికంగా బాధపడుతున్నా అన్నం అంటే వెగటు పుట్టొచ్చు. జలుబు ఉంటే తగ్గేవరకూ ఆగాలి. నులిపురుగులు ఉన్నట్లయితే మందులు వాడాలి. ఇతర అనారోగ్యాలున్నా గమనించుకుని చికిత్స తీసుకోవాలి. వాళ్లకు నచ్చేలా ఆహారాన్ని తయారు చేయాలి. ఆహారానికి ముందు చిరుతిళ్లు ఇవ్వకూడదు. ముఖ్యంగా చిప్స్, బిస్కెట్లు, చాక్లెట్లు వంటివి అసలు పెట్టకూడదు. బాగా ఆడుకునేలా చూడాలి. దీంతో శరీరం బాగా అలిసిపోయి ఆకలీ వేస్తుంది.

## చర్మంపై పేరుకున్న మృతకణాలను ప్రకృతి సహజ పదార్థాలతో ఎలా తొలగించవచ్చు?



అప్పుడప్పుడు చర్మాన్ని నలుచుకుంటే, చర్మంపై పేరుకున్న మృతకణాలు తొలగి ఆరోగ్యంగా మరియు శుభ్రంగా ఉంటుంది. మృతకణాలు చర్మాన్ని కాంతిహీనంగా మరియు నల్లగా మారుస్తాయి. మృతకణాలు చర్మంపై పేరుకుపోవడం వలన మేనిఛాయ తగ్గిపోతుంది. నలుచుకోవటం మృతకణాలు మాత్రమే కాక మొటిమలు, వైట్ హెడ్స్, బ్లాక్ హెడ్స్ మొదలనవి కూడా తొలిగిపోతాయి. వీటన్నింటినీ తొలగించడానికి క్రమం తప్పకుండా నాలుగు పెట్టుకోవాలి. దీని వలన చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. మృతకణ చికిత్సకు కొన్ని సులువుగా పాటించగలిగే, గృహసంబంధమైన పరిష్కారాలను ఇప్పుడు తెలుసుకుందాం. చర్మంపై పేరుకున్న మృతకణాలను ప్రకృతి సహజ పదార్థాలతో ఎలా తొలగించవచ్చు?

కావలసిన పదార్థాలు: టేబుల్ స్పూన్ తినే సోడా విటమిన్ ఇ గుళిక

వాడే విధానం: ముందుగా ఒక గిన్నెలో 1 టేబుల్ స్పూన్ తినే సోడా తీసుకోండి. ఒక విటమిన్ ఇ గుళికను తీసుకుని దాన్ని తెరచి లోపల ఉండే నూనెను వెలికి తీయండి. తినే సోడాలో ఈ నూనెను వేసి బాగా కలపాలి. మిశ్రమం బాగా పొడిగా ఉన్నట్లైతే, కొంచెం నీరు కలపండి. ప్రభావిత ప్రదేశంలో రాసుకుని 2-3 నిమిషాల పాటు వలయాకారంలో మృదువుగా మర్దన చేసుకుంటూ రాసుకోండి. తరువాత నీటితో శుభ్రం చేసుకోవాలి. చర్మంపై పేరుకున్న మృతకణాలను ప్రకృతి సహజ పదార్థాలతో ఎలా తొలగించవచ్చు?

పంచదార మరియు తేనె

కావలసిన పదార్థాలు: టేబుల్ స్పూన్ పంచదార, 1 టేబుల్ స్పూన్ తేనె

వాడే విధానం: టేబుల్ స్పూన్ పంచదార మరియు 1 టేబుల్ స్పూన్ తేనె కలపండి. ఈ మిశ్రమంతో ప్రభావిత ప్రాంతాల్లో కొన్ని నిమిషాల పాటు మృదువుగా మర్దన చేసుకోండి. చివరిగా నీటితో శుభ్రం చేసుకోవాలి. చర్మంపై పేరుకున్న మృతకణాలను ప్రకృతి సహజ పదార్థాలతో ఎలా తొలగించవచ్చు?

బ్రౌన్ షుగర్ మరియు కొబ్బరినూనె: కావలసిన పదార్థాలు: టేబుల్ స్పూన్ బ్రౌన్ షుగర్, టేబుల్ స్పూన్ కొబ్బరినూనె

వాడే విధానం: బ్రౌన్ షుగర్ మరియు కొబ్బరినూనెలను బాగా కలపండి. ఈ మిశ్రమాన్ని ప్రభావిత ప్రదేశంలో రాసుకుని కొద్ది నిమిషాల పాటు మృదువుగా మర్దన చేసుకోండి. కనీసం 5 నిమిషాలు ఆరనిచ్చిన తరువాత గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోవాలి. మీ అవసరాన్ని అనుసరించి, పదార్థాల పరిమాణం పెంచుకోవచ్చు. ఇలా వారానికి ఒకటి లేదా రెండు సార్లు చేయాలి. చర్మంపై పేరుకున్న మృతకణాలను ప్రకృతి సహజ పదార్థాలతో ఎలా తొలగించవచ్చు?

యాపిల్ సిడర్ వెనిగర్: కావలసిన పదార్థాలు: టీ స్పూన్ యాపిల్ సిడర్ వెనిగర్, 1 టీ స్పూన్ నీరు, దూది ఉండ

వాడే విధానం: టీ స్పూన్ యాపిల్ సిడర్ వెనిగర్ ను 1 టీ స్పూన్ నీటితో పలుచన చేయండి. ఈ ద్రావణంలో దూది ఉండను ముంచి, ప్రభావిత ప్రదేశంలో రాసుకోండి. 10-15 నిమిషాలు పాటు ఆరనిచ్చి, చల్లని నీటితో శుభ్రం చేసుకోవాలి. ఇలా వారానికి కనీసం ఒక్కసారైనా చేయాలి.

## ఈ 10 అనారోగ్య సమస్యలకు చెక్ పెట్టడానికి వేపను ఉపయోగించండి !

వేప అనేది అత్యంత బహుముఖ ప్రయోజనాలను కలిగిన మొక్కలలో ఒకటి. ఆయుర్వేద ప్రకారం, ఇది వివిధ రకాల రుగ్మతలను నయం చేయగలిగే శక్తివంతమైన ఒక హెర్బ్. వాస్తవానికి ఈ హెర్బ్ను, 4,500 సంవత్సరాల క్రితం నుంచే వైద్య సహాయం కోసం ఉపయోగించినట్లుగా చాలా బలమైన సాక్ష్యాలు, ఆధారాలు ఉన్నాయి. ఆయుర్వేద ప్రకారం, వేపాకులు వాతానికి సంబంధించిన రుగ్మతలకు చికిత్స అందించుటలో బాగా ఉపయోగపడటమే కాకుండా, రక్తాన్ని శుభ్రపరుస్తుంది, విషాన్ని తొలగిస్తుంది, కీటకాలు కుట్టడం వల్ల ఏర్పడిన గాయాలను - చీమును కలిగి ఉన్న పుండ్ల వంటి పరిస్థితులను పూర్తిగా నయం చేస్తుంది. అంతేకాకుండా శరీరంలో విహరించే స్వేచ్ఛా రాడికల్స్ను నిరోధిస్తుంది, అలాగే కాలిన గాయాలను, దెబ్బలను, అంటువ్యాధులనే కాకుండా ఇతర చర్మ సమస్యలపై బాగా పనిచేస్తుంది. ఇది ఇన్ఫెక్షన్ను కలుగుజేసే బ్యాక్టీరియాను చంపుతుంది. మీలో రోగనిరోధక శక్తిని కూడా మెరుగుపరుస్తుంది. ఇలా చాలా రకాల ఆరోగ్య ప్రయోజనాలను వేప ద్వారా పొందవచ్చు, మీ రోజువారి జీవితంలో వేపను ఉపయోగించడం వల్ల మీ పూర్తి ఆరోగ్యాన్ని సంరక్షించే 10 రకాల ప్రయోజనాలను చేకూర్చగలదు. వేప, మీలో ఉన్న రోగ నిరోధక శక్తిని బాగా పెంచుతుంది. వేపాకులను టీ తయారీలో ఉపయోగించినప్పుడు వాటిలో ఉన్న యాంటీ-బ్యాక్టీరియల్ ఉ యాంటీ-మైక్రోబియల్ లక్షణాలు మీ శరీరంలోని రోగనిరోధక శక్తిని పెంచటానికి దోహదపడతాయి. అందుకోసం మీరు కొన్ని వేపాకులను మెత్తగా నూరి, దానిని ఒక గ్లాసు వేడినీళ్లలో కలిపి తాగాలి. ఇది మీ ఆరోగ్యాన్ని సాధారణంగా కాపాడే ఒక సులభమైన మార్గం. వేపలో డిటాక్సిఫైర్ లక్షణాలను కలిగి ఉండటం వల్ల శరీరంలో ఉన్న విష వ్యర్థాలను బహిష్కరించేలా చేయడంలో కాలేయాన్ని ఉ మూత్రపిండాలను ప్రేరేపిస్తాయి, అంతేకాకుండా ఇది మీ శరీర జీవక్రియను గరిష్టస్థాయికి పెంచుతుంది. వేపాకులను పొడిగా మార్చి, ఒక గ్లాసు గోరువెచ్చని నీటిలో ఈ పొడిని ఉ తేనెను కలిపి సేవించండి. ఈ రకమైన మిశ్రమాన్ని సప్లిమెంట్ రూపంలో కూడా మీరు తీసుకోవచ్చు. ఇది మీ శరీరంలో ఉన్న విష వ్యర్థాలను బయటకు తొలగించడానికి సహాయపడుతుంది.

రక్తంలో చక్కెర స్థాయిలను సరిగ్గా నిర్వహించడానికి : రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరపరచడంలో వేప చాలా ప్రభావంతంగా పనిచేస్తుందని మీకు తెలుసా ! వేపలో గల రసాయనిక సమ్మేళనాలు ఇన్సులిన్ రిసెప్టార్ పనితీరును మెరుగుపరచడమే కాకుండా, శరీరంలో ఇన్సులిన్ సరైన మోతాదులో విడుదలవ్వడానికి సహాయకారిగా పనిచేస్తుంది. అందువల్ల, వేపను ఉపయోగించి కూడా డయాబెటిస్తో బాధపడేవారు ఇన్సులిన్ మీద తక్కువ ఆధారపడేలా చేయవచ్చు. అయితే, తీసుకోవాల్సిన మోతాదు మరియు ఇతర అంశాల గురించి మీ డాక్టర్తో ఒకసారి చర్చించండి.

జీర్ణకోశ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది : జీర్ణాశయ ప్రేగులలో ఏర్పడిన వాపులను ఉ అల్సర్లను, కడుపు ఉబ్బరాన్ని, తిమ్మిర్లను ఉ మలబద్ధకాన్ని తగ్గిస్తుంది, అంతేకాకుండా స్టమక్ ఇన్ఫెక్షన్స్ రాకుండా నిరోధించడంలో వేప బాగా ఉపయోగపడుతుంది. ఇది మీ జీర్ణశక్తిని పెంపొందించడంతోపాటు, శరీరం లోపల ఉన్న వ్యర్థాలను బహిష్కరించడంలో కూడా మెరుగైన పనితీరును కలిగి ఉంటుంది. మీరు రోజులో కొన్ని తాజా వేపాకులను నమలడం వల్ల మీకు మరింతగా ఉపయోగపడగలదు.

కీళ్లనొప్పులను తగ్గిస్తుంది : వేపలో ఉన్న యాంటీఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఆర్థరైటిస్ చికిత్సకు బాగా పనిచేస్తాయి. వేపతో తయారు చేసిన నూనెలో (లేదా) పేస్టును, నొప్పులకు గురైన కీళ్లు ఉ కండరాల ప్రాంతాలలో వర్తించడం వల్ల మీకు ఏర్పడిన అసౌకర్యాన్ని పూర్తిగా తగ్గిస్తుంది.

నోటి ఆరోగ్యాన్ని పూర్తిగా సంరక్షిస్తుంది : నోటి ఆరోగ్యాన్ని సంరక్షించే ఉత్పత్తులలో వేప అనేది ఒక సాధారణమైన పదార్థంగా ఉపయోగించబడుతుంది. చిగుళ్ల వ్యాధులు ఉ నోటి దుర్వాసన కలిగించే బ్యాక్టీరియాలను తొలగించడంలో - వేపలో ఉన్న యాంటీబ్యాక్టీరియల్ లక్షణాలు చాలా ఉపయోగకరంగా ఉంటాయి. వేప నీరును మౌత్వాష్ ఉపయోగించడం చాలా మంచిది. అలాగే వేప కొమ్మలను కూడా టూత్బ్రష్గా కూడా ఉపయోగించవచ్చు.



కంటి ఉ చెవులలో ఏర్పడిన చిన్న ఇబ్బందులను దూరం చేస్తుంది : వేపాకులను బాగా మరగకాచిన తర్వాత, ఆ వేప నీళ్ళను పూర్తిగా చల్లబరచాలి. మీ కళ్ళను కడగడానికి ఈ నీటిని ఉపయోగించినట్లయితే కంటి ఇరిటేషన్, రెడ్-నెస్, అలసట నుంచి మీకు సత్వరంగా ఉపశమనమును కలగజేస్తుంది.

మీ చర్మ సౌందర్యానికి స్నేహపూర్వకంగా పనిచేస్తుంది : ఒక కప్పు వేపాకులను తీసుకొని, నీటిలో వేసి బాగా మరిగించాలి. అలా మరగ కాచిన నీటిని చల్లారాక ఒక బాటిల్లో వేసి నిల్వ చేసుకోవాలి. మొటిమలు, చర్మవ్యాధులు, శరీర దుర్వాసన వంటి మొదలైన వాటిని నివారించడానికి, పైన వేపతో తయారు చేసిన మిశ్రమాన్ని కొద్దిగా మీ స్నానపు నీటిలో కలపండి. మొటిమలను పూర్తిగా నివారించడానికి వేపాకులను బాగా ముద్దగా నూరి, పేస్టా తయారు చేసుకొని, మీ ముఖానికి ఫేస్ ప్యాక్లా అప్లై చేయండి. వేప నీరు స్కిన్ టోనర్గా కూడా ఉపయోగపడుతుంది. చర్మంపై కాలిన గాయాలను మాన్పించడానికి వేపాకులను ఉపయోగించటం వల్ల త్వరగా ఉపశమనం కలిగించడమే కాకుండా, ప్రభావిత ప్రాంతాల్లో అలర్జీలు, ఇన్ఫెక్షన్లు ఏర్పడకుండా రక్షిస్తుంది.

అన్నిరకాల జుట్టు సమస్యలను పూర్తిగా తొలగిస్తుంది : వేపాకులను బాగా మరగకాచిన తరువాత, ఆ నీటిని చల్లార్చి మీ జుట్టును శుభ్రం చేయడానికి ఉపయోగించాలి. ఇలా చేయడం వల్ల వేపలో ఉన్నా యాంటీబ్యాక్టీరియల్ లక్షణాలు పేనుకొరుకుడు, చుండ్రు, హెయిర్ ఫాల్, డ్రై స్కాల్ప్, రింగు రింగులుగా ఉన్న జుట్టును చికిత్స చేయడంలో బాగా సహాయపడుతుంది. ఇది మీ జుట్టును మృదువుగా, నునుపుగా చేస్తుంది.

గొప్ప క్రిమిసంహారిణి : మీ ఇంట్లో ఉన్న అన్ని రకాల కీటకాలను దూరంగా నెట్టి వేయడంలో వేప చాలా అద్భుతంగా పనిచేస్తుంది. వేపలో నానబెట్టిన కాటన్ బట్టను మీ కిటికీకి దగ్గరలో ఉంచండి (లేదా) వేపాకులను కాల్చటం వల్ల కూడా కీటకాలను దూరం చేయవచ్చు.

# సినిమా



## కడుపుబ్బ నవ్వించే 'మ్యాడ్ స్క్వేర్'

బ్లాక్ బస్టర్ చిత్రం 'మ్యాడ్'కి సీక్వెల్‌గా రూపొందుతోన్న 'మ్యాడ్ స్క్వేర్' కోసం సినీ ప్రియులంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. నార్నే నితిన్, సంగీత్ శోభన్, రామ్ నితిన్, విష్ణు ఓఐ ప్రధాన పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి కళ్యాణ్ శంకర్ దర్శకత్వం వహిస్తున్నారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్, శ్రీకర స్టూడియోస్ పతాకాలపై హారిక సూర్యదేవర, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. సూర్యదేవర నాగవంశీ సమర్పకులుగా వ్యవహరిస్తున్నారు. ఈనెల 29న ప్రపంచ వ్యాప్తంగా భారీస్థాయిలో ఈ చిత్రం విడుదల కానుంది. ఇటీవల విడుదలైన టీజర్ కు విశేష స్పందన లభించింది. ఈ నేపథ్యంలో శుక్రవారం హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో హీరో నార్నే నితిన్ మాట్లాడుతూ "మ్యాడ్- 1కి అద్భుతమైన స్పందన లభించింది. ఈసారి మ్యాడ్-2 దానికి మించి ఉంటుంది. థియేటర్లలో ఎవరూ సీట్లలో కూర్చొని ఉండరు. అంతలా నవ్వుతారు సినిమా చూస్తూ"అని అన్నారు. నిర్మాత సూర్యదేవర నాగవంశీ మాట్లాడుతూ "మంచి సినిమా తీశాము. అందరికీ నచ్చుతుందని ఆశిస్తున్నాము. రెండు గంటల పాటు మనస్ఫూర్తిగా నవ్వుకోవడానికి ఈ సినిమాకి రండి. స్నేహితులతో కలిసి మా సినిమా చూసి ఎంజాయ్ చేయండి"అని పేర్కొన్నారు. దర్శకుడు కళ్యాణ్ శంకర్ మాట్లాడుతూ "మ్యాడ్ సినిమాను మీరందరూ చూసి ఎంజాయ్ చేశారు. 'మ్యాడ్ స్క్వేర్' అయితే దానికి పది రెట్లు ఉంటుంది.

## సినిమాలంటే ప్రేమ.. రీఎంట్రీ ఇస్తానంటున్న రంభ!

అందం, అభినయంతో ప్రేక్షకులను మంత్రముగ్ధుల్ని చేసిన సీనియర్ హీరోయిన్ రంభ రీఎంట్రీకి రెడీ అవుతోంది. చాలాకాలంగా సినీ ఇండస్ట్రీకి దూరంగా ఉన్న ఆమె ఎట్టకేలకు కమ్‌బ్యాక్ ఇచ్చేందుకు సిద్ధమైంది. ఈ మేరకు ఓ వార్త ఫిల్మీదునియాలో తెగ చక్కర్లు కొడుతోంది. సినిమా అంటే నాకెంతో ప్రేమ. వెండితెరకు తిరిగి రావడానికి ఇదే సరైన సమయం అనిపిస్తోంది. పర్ఫామెన్స్‌కు ప్రాధాన్యత ఉండే పాత్రల్ని ఎంపిక చేసుకోవాలనుకుంటున్నాను. కొత్త తరహా పాత్రలతో ప్రేక్షకుల్ని అలరించేందుకు ఎదురుచూస్తున్నా.. అని రంభ పేర్కొన్నట్లు తెలుస్తోంది. అయితే 2023లోనూ రంభ కమ్‌బ్యాక్ ఇస్తున్నట్లు చెప్పింది. కానీ ఏ సినిమాలోనూ కనిపించనేలేదు. ఈసారైనా ఆమె చెప్పింది నిజమైతే బాగుండంటున్నారు అభిమానులు. మరి ఎలాంటి రోల్‌తో రంభ రీఎంట్రీ ఇస్తుందో చూడాలి!

**రంభ జర్నీ..**

రంభ అసలు పేరు విజయలక్ష్మి. అమృత అనే పేరును స్క్రీన్ నేమ్‌గా మార్చుకుంది. ఆమె నటించిన మొదటి చిత్రం ఆ ఒక్కటి అడక్కు. ఇందులో ఆమె పేరు రంభ. తర్వాతి కాలంలో ఆమె రంభగానే కంటిన్యూ అయిపోయింది. తొలి ముద్దు, బంగారు కుటుంబం, ముద్దుల ప్రియుడు, హిట్లర్, అల్లుడా మజాకా!, బావగారు బాగున్నారా?, బొంబాయి ప్రియుడు, గణేష్, మూడుముక్కలాట.. ఇలా అనేక చిత్రాల్లో నటించింది. కన్నె పిట్టరో కన్ను కొట్టరో.. వంటి ఐటం సాంగ్స్‌లోనూ తళుక్కుమని మెరిసింది. తెలుగుతోపాటు తమిళం, మలయాళ, హిందీ, కన్నడ, బెంగాలీ భాషల్లోనూ అనేక సినిమాలు చేసింది. ఆమె నటించిన చివరి చిత్రం ద ఫిలింస్టార్ (2011లో వచ్చిన మలయాళ మూవీ). 2010లో బిజినెస్‌మెన్ ఇంద్రకుమార్ పద్మనాథన్‌ను పెళ్లి చేసుకుంది. వీరికి ఇద్దరు కుమార్తెలు, ఓ కుమారుడు సంతానం. వివాహం తర్వాత సినిమాలకు గుడ్‌బై చెప్పిన ఆమె కెనడాలో సెటిలైంది. కొంతకాలం తర్వాత బుల్లితెరపై తళుక్కుమని మెరిసింది. పలు డ్యాన్స్ రియాలిటీ షోలకు జడ్జిగా వ్యవహరించింది.





## నేనే అత్యధిక సినిమాలు చేశాను

ఎన్నో అడ్డంకులు అవహేళనలు ఎదుర్కొని తాను ఈ స్థాయికి వచ్చానని హాస్యనటుడు బ్రహ్మానందం తెలిపారు. తనకు మా నాన్న నేర్పిన మంచి మాటలు, మంచి పద్ధతులతో వచ్చాను కాబట్టి ఇవాళ ఒక పద్మశ్రీ, ఒక డాక్టరేట్, ఒక గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు గ్రహీతగా మీ ముందు ఉన్నానని వివరించారు. వరంగల్ నగరంలోని నిట్ లో స్ప్రింగ్ స్ప్రీ 2025 జరిగిన మహోత్సవం కార్యక్రమంలో హాస్యనటుడు బ్రహ్మానందం ప్రసంగించారు. బ్రహ్మానందం హలో అనగానే విద్యార్థులు కేరింతలతో హోరెత్తించారు. విద్యార్థులు ఎన్ని ఇబ్బందులు ఎదురైన మంచిగా చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. తాను కాలేజీలో లెక్చరర్ గా పని చేశానని, లక్ష్యం పెట్టుకున్న సాధించేటపప్పుడు చాలా ఇబ్బందులు ఎదురవుతాయని, వాటిని అధిగమించి ముందుకు వెళ్లాలని సూచించారు. కృషి, పట్టుదలతోనే తాను ఈ స్థాయికి వచ్చానని, జీవితంలో ఎక్కడా రాజీపడకుండా ముందుకు వెళ్లాలని విద్యార్థులకు సూచించారు. 'నా అన్ని అత్యధిక సినిమాలు చేసినవాడు ఈ ప్రపంచంలోనే ఎవడూ లేడు' అని బ్రహ్మానందం పేర్కొన్నారు.



## అల్లుఅర్జున్ కొత్త సినిమా ఎందుకు లేటు

పుష్ప 2 ది రూల్ విడుదలై మూడు నెలలు గడిచిపోయింది. ఇకపై వేగంగా సినిమాలు చేస్తానని చెప్పిన అల్లు అర్జున్ స్టేట్ మెంట్ కి భిన్నంగా ఇప్పటిదాకా కొత్త ప్రాజెక్టు స్టార్ట్ కాలేదు. నిన్న మ్యాడ్ స్క్వేర్ మీడియా మీట్ లో నిర్మాత నాగవంశీ 2025 ద్వితీయార్థంలో బన్నీ త్రివిక్రమ్ శ్రీనివాస్ ప్యాన్ ఇండియా మూవీ మొదలవ్వొచ్చని చూచాయగా చెప్పారు తప్పించి కాన్ఫిడెంట్ గా అనలేదు. అంటే స్క్రిప్ట్, ప్రీ ప్రొడక్షన్ కి మరింత ఎక్కువ సమయం పడుతుందని క్లారిటీ ఇచ్చినట్టే. దీనికన్నా ముందు కోలీవుడ్ దర్శకుడు అట్లీతో ఐకాన్ స్టార్ ఓ భారీ చిత్రాన్ని లాక్ చేసుకున్న సంగతి నెల రోజుల నుంచి చక్కర్లు కొడుతూనే ఉంది. కానీ అఫీషియల్ అనౌన్స్ మెంట్ రాలేదు. ఎందుకు లేటవుతోందనే దాని మీద అంతర్గత వర్గాల నుంచి కొంత సమాచారం అందుతోంది. అట్లీ బన్నీ కాంబోని గీత ఆర్ట్స్ %-% సన్ పిక్చర్స్ కలిసి నిర్మించాలనేది ప్రాథమికంగా జరిగిన ఒప్పందం. అయితే హీరో (150) , దర్శకుడు (100) ఇతర తారాగణం రెమ్యునరేషన్లకే మూడు వందల కోట్లకు పైనే ఖర్చవుతుందనే లెక్క నిర్మాణ సంస్థలకు షాక్ కి గురి చేసిందట. ఇది కాకుండా ప్రొడక్షన్ కు ఎంత లేదన్నా రెండు వందల కోట్లు పక్కన పెట్టాల్సి ఉంటుంది. అంటే మొత్తం ప్రాజెక్టు ఖరీదు మొదటి స్టేజిలోనే అయిదు వందల మార్కు దాటేసింది. ఇక్కడే వచ్చింది మెలిక. పుష్ప 1800 కోట్లు వసూలు చేసింది కాబట్టి అయిదారు వందలు పెడితే సులభంగా వర్కౌట్ అవుతుందని బయటి వాళ్లకు అనిపించవచ్చు. కానీ పుష్పకు అల్లు అర్జున్ ఇమేజ్ తో సమానంగా పుష్ప బ్రాండ్ బిజినెస్, ఓపెనింగ్స్ తీసుకొచ్చింది.

## ఒక్క ఏడాదిలోనే 8 బ్లాక్ బస్టర్ సినిమాలు ఇచ్చిన హీరోయిన్



సినీరంగంలో ఎవరైనా ఎప్పుడు విజయం సాధిస్తారో చెప్పలేము. కొన్నేళ్లు కష్టపడిన పనిచేసినప్పటికీ అదృష్టం కలిసిరాని తారలు చాలా మంది ఉన్నారు. మరికొందరు మాత్రం మొదటి సినిమాతోనే పాపులర్ అయినవారు ఉన్నారు. కానీ ఫస్ట్ మూవీ సక్సెస్ అయినప్పటికీ ఆ తర్వాత అదే క్రేజ్ కంటిన్యూ చేసేవాళ్లు చాలా తక్కువ ఉన్నారు. కానీ ఈ హీరోయిన్ గురించి మీకు తెలుసా.. ? ఒక్క ఏడాదిలోనే ఏకంగా 8 బ్లాక్ బస్టర్ హిట్ చిత్రాలను అందించింది. ఇప్పటికీ ఆమె పాన్ ఇండియా లెవల్లో విపరీతమైన క్రేజ్ ఉన్న హీరోయిన్. ప్రస్తుతం ఆమె వయసు 52 సంవత్సరాలు. ఇప్పటికీ ఇండస్ట్రీలో వరుస సినిమాలతో దూసుకుపోతుంది. ఆమె మరెవరో కాదండి.. సీనియర్ హీరోయిన్ రవీనా టాండన్. 1994లో బాక్సాఫీస్ ను ఏలింది చెప్పుకోవచ్చు. రవీనా టాండన్ మొదటి చిత్రం 'పథర్ కే ఫూల్'. ఈ సూపర్ హిట్ చిత్రం ద్వారా పాపులర్ అయ్యింది. ఆ తర్వాత 1994లో మోహ్రా సినిమాలో కనిపించింది. అక్షయ్ కుమార్, సునీల్ శెట్టి, నసీరుద్దీన్ షా కూడా ఈ చిత్రంలో నటించారు. గోవింద నుండి అక్షయ్ వరకు సినీరంగంలోని స్టార్స్ అందరి సరసన నటించింది. నటి రవీనా టాండన్ నటించిన 8 చిత్రాలు ఒక సంవత్సరంలో భారీ వసూళ్లు సాధించాయి. 1995లో రవీనా, షారుఖ్ కలిసి జమానా దీవానా అనే సినిమాలో నటించారు. యష్ చోప్రా షారుఖ్, రవీనాలను డర్ చిత్రంలో నటించాలని అనుకున్నాడు. కానీ ఈ సినిమా కోసం నటి రవీనాకు ఆ దుస్తులు నచ్చలేదని చెబుతున్నారు. దీని తరువాత, నటి జూహి చావ్లా ఆ పాత్రను పోషించింది. నివేధికల ప్రకారం ఆమె ఆస్తులు రూ.166 కోట్లు. 2004లో ఆమె నిర్మాత అనిల్ తడానీని వివాహం చేసుకుంది. ప్రశాంత్ నీల్, యష్ కాంబోలో వచ్చిన కేజీఎఫ్ 2 చిత్రంలోనూ కనిపించింది రవీనా.

# ‘స్థానికంకోసం ఎలుగెత్తి చాటాలి’

**న్యూఢిల్లీ :** భారతీయ ఉత్పత్తులు విదేశాలకు వెళుతున్నాయని, ప్రపంచవ్యాప్తంగా తమ ఉనికిని చాటుకుంటున్నాయని ప్రధాని నరేంద్ర మోడీ శనివారం ఉద్ఘాటించారు. తన ‘స్థానికంకోసం ఎలుగెత్తి చాటాలి’ ప్రచారోద్యమం సత్ఫలితాలు సాధిస్తోందని ఆయన చెప్పారు. ఢిల్లీలో ఎన్ఎక్స్‌టి కాన్‌క్లేవ్‌లో ప్రధాని మోడీ మాట్లాడుతూ, భారత్ అపరిమిత సృజనల భూమిగా మారుతోందని, అందుబాటులో పరిష్కారాలు కనుగొంటున్నదని, ప్రపంచానికి వాటిని సూచిస్తోందని తెలిపారు. ఈ కాన్‌క్లేవ్‌లోనే ‘న్యూస్‌ఎక్స్ వరల్డ్’ చానెల్‌ను ఆవిష్కరించడమైంది. ‘ప్రపంచం 21వశతాబ్దపు భారత్‌ను ఆసక్తితో పరికిస్తున్నది. ప్రపంచం అంతటి నుంచి ప్రజలు భారత్‌ను సందర్శించి అవగాహన చేసుకోవాలని వాంఛిస్తున్నారు’ అని మోడీ తెలియజేశారు. దేశం ఇప్పుడు తయారీ కేంద్రంగా, ‘ప్రపంచ కార్ఖానా’గా ఆవిర్భవిస్తోందని ప్రధాని వెల్లడించారు. ‘దశాబ్దాలుగా భారత్‌ను తమ పెరటి విభాగంగా ప్రపంచం పరిగణిస్తుండేది. ఇప్పుడు భారత్ ప్రపంచానికి కొత్త కర్మాగారంగా మారుతోంది. మేము ఇక ఎంత మాత్రం శ్రామికశక్తి కాము, కానీ దానికి బదులు ప్రపంచ శక్తిగా మారుతున్నాం’ అని మోడీ చెప్పారు. భారత పెరుగుతున్న రక్షణ ఉత్పత్తులు తమ ఇంజనీరింగ్, సాంకేతిక బలాన్ని ప్రపంచానికి చాటిచెబుతున్నాయని ప్రధాని



ఉద్ఘాటించారు. ‘ఎలక్ట్రానిక్స్ నుంచి ఆటోమొబైల్ రంగం వరకు ప్రపంచం భారత స్థాయిని, సత్తాను తిలకించింది. భారత్ ప్రపంచానికి కేవలం ఉత్పత్తులను సమకూరుస్తుండడమే కాకుండా గ్లోబల్ సప్లయి చైన్‌లో విశ్వసనీయ, ఆధారపడదగిన భాగస్వామిగా మారుతోంది’ అని మోడీ చెప్పారు. వివిధ రంగాల్లో భారత నాయకత్వం ఏళ్ల తరబడి కఠిన శ్రమ, వ్యూహాత్మక విధాన నిర్ణయాల ఫలితమని ప్రధాని పేర్కొన్నారు. దేశం సెమికండక్టర్లను, విమానవాహక నౌకలను తయారు చేస్తున్నదని, ‘మఖానా’, చిరుధాన్యాలు వంటి సూపర్ ఆహారాలను, ఆయుష్ ఉత్పత్తులను, యోగాను ప్రపంచవ్యాప్తంగా స్వాగతిస్తున్నారని మోడీ తెలియజేశారు. భారత్ ప్రపంచానికి సున్నా సిద్ధాంతాన్ని అందజేసిన భూమి అని, అది ఇప్పుడు అపరిమిత సృజనల భూమిగా మారుతోం దని ప్రధాని చెప్పారు. ‘ప్రపంచానికి భద్రమైన, వ్యయనియం( తిత డిజిటల్ చెల్లింపు వ్యవస్థ అవసరమైనప్పుడు భారత్ యుపిఐ (యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్)ను అభివృద్ధి చేసింది. ఇప్పుడు ఫ్రాన్స్, యుఎఇ, సింగపూర్ వంటి దేశాలు తమ ఆర్థిక వ్యవస్థల్లో యుపిఐని మిళితం చేసుకుంటున్నాయి’ అని ఆయన తెలిపారు. కొవిడ్ 19 మహమ్మారి సమయంలో భారతీయ వ్యాక్సిన్ ప్రపంచానికి దేశ నాణ్యమైన ఆరోగ్య సేవ పరిష్కారాలను ప్రదర్శించిందని ప్రధాని తెలియజేశారు. ఆరోగ్య సేతు యాప్ ప్రపంచ ప్రయోజనార్థం సార్వత్రిక వనరుగా మారిందని మోడీ చెప్పారు. బిజెపి నాయకత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం మూడవ విడత తిరిగి ఎన్నిక కావడం ప్రజల నమ్మకాన్ని ప్రదర్శించిందని ప్రధాని చెప్పారు. భారత్ నుంచి కొత్త ప్రపంచ వార్తా చానెల్ దేశ విజయాలను ప్రపంచవ్యాప్తంగా ప్రచారం చేస్తుందనే ఆశాభావాన్ని మోడీ వ్యక్తం చేశారు.

# ఇలా చేస్తే ఇండియా నంబర్ 1 ప్రపంచ బ్యాంకు ఏం చెప్పిందంటే..

ఇండియా ధనిక దేశంగా మారాలంటే ఆర్థిక వ్యవస్థ వేగంగా అభివృద్ధి చెందాలి. ప్రపంచ బ్యాంకు నివేదిక ప్రకారం, 2047 నాటికి అధిక ఆదాయ దేశంగా మారాలంటే భారత్ ప్రతి ఏడాది సగటున 7.8శాతం వృద్ధిని సాధించాలి. ప్రస్తుతం ఇండియాలో తలసరి స్థూల జాతీయ ఆదాయం రూ. 2.22 లక్షలుగా ఉంది. ప్రస్తుత స్థాయి నుంచి తలసరి స్థూల జాతీయ ఆదాయం 17.48 లక్షలు అంటే దాదాపు 8 రెట్లు పెరిగితేనే.. 2047 నాటికి భారతదేశం అధిక ఆదాయ దేశంగా మారుతుందని.. అందుకోసం ఈ సూత్రాలను ఆచరణలో పెట్టాలని ప్రపంచ బ్యాంకు సూచించింది.



**ఈ రంగాల్లో సమాంతరంగా అభివృద్ధి చెందితే..**

ప్రపంచంలో నెం.1 దేశంగా భారత్ మారాలంటే.. ప్రపంచ బ్యాంకు నివేదిక ప్రకారం.. దేశంలో కొత్త పెట్టుబడులు పెరగాలి. పరిశ్రమలు అభివృద్ధి చెందాలి. ఉద్యోగ అవకాశాలు ఎక్కువ సృష్టించగలగాలు. మరీ ముఖ్యంగా మౌలిక వసతులను బలోపేతం చేయాలి. రోడ్లు, రైలు మార్గాలు, విమానాశ్రయాలు, డిజిటల్ కనెక్టివిటీ మెరుగుపరచడం వల్ల వ్యాపార వాతావరణం మెరుగవుతుంది. దీనితోపాటు విద్యా వ్యవస్థను ఆధునికీకరించాలి. సాంకేతిక నైపుణ్యాలపై ఎక్కువ దృష్టి పెట్టాలి. పరిశోధన రంగంలో పెట్టుబడులను పెంచాలి.

**ఉద్యోగ, ఉపాధి అవకాశాలు సృష్టించాలి..**

ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశమైన భారతదేశం 2032 నాటికి ఎగువ మధ్యతరగతి ఆదాయ దేశంగా మారుతుందని ప్రపంచ బ్యాంకు చెబుతోంది. ఇది సాకారం కావాలంటే దేశంలో ఉన్న యువశక్తిని సద్వినియోగం చేసుకుని.. కొత్త ఉద్యోగ అవకాశాలను సృష్టించాలి. కార్మిక నిబంధనలను సరళీకరించి, మరింత మంది ప్రజలకు ఉపాధి కల్పించాల్సిన అవసరం ఉంది. ఉత్పాదకతను పెంచేందుకు తయారీ రంగాన్ని బలోపేతం చేయాలి. మేక్ ఇన్ ఇండియా, ఆత్మ నిర్భర్ భారత్ లాంటి కార్యక్రమాలను మరింత ప్రోత్సహించాలి. విదేశీ పెట్టుబడులను ఆకర్షించేందుకు వ్యాపార నిబంధనలను సరళీకరించాలి.

**2047 నాటికి నెంబర్ 1 కావాలంటే..**

భారత వ్యవసాయ రంగాన్ని ఆధునికంగా మార్చాలి. కొత్త సాంకేతికతలను అందుబాటులోకి తేవాలి. కర్షకులకు ఎక్కువ ఆదాయం వచ్చేలా వ్యవస్థను మార్చాలి. పర్యావరణాన్ని దృష్టిలో ఉంచుకొని క్లీన్ ఎనర్జీ ప్రాజెక్టులను వేగంగా అమలు చేయాలి. ఈ మార్గంలో భారత్ వేగంగా అభివృద్ధి చెందితే, 2047 నాటికి ప్రపంచంలోనే పెద్ద ఆర్థిక శక్తిగా మారే అవకాశం ఉంది. ప్రభుత్వ విధానాలు, ప్రజల భాగస్వామ్యం, పరిశ్రమల సహకారం ఉంటే, భారతదేశాన్ని ధనిక దేశంగా మార్చడం అసాధ్యం కాదు.

# మణిపూర్ సంక్షోభం.. కేంద్రం కీలక ఆదేశాలు

**న్యూఢిల్లీ:** సంక్షోభంలో ఉన్న మణిపూర్‌కు కేంద్ర ప్రభుత్వం కీలక ఆదేశాలు జారీ చేసింది. జనసంచారంపై ఉన్న ఆంక్షలను ఎత్తేయాలని.. మార్చి 8వ తేదీ నుంచి ఆ రాష్ట్రంలో సాధారణ స్థితి నెలకొల్పాల్సిందేనని స్పష్టం చేసింది. ఈ మేరకు ఇవాళ జరిగిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో హోం శాఖ మంత్రి అమిత్ షా సంబంధిత ఆదేశాలను జారీ చేశారు. మార్చి 8వ తేదీ నుంచి మణిపూర్ లో అన్ని రోడ్లపై ప్రజలు స్వేచ్ఛగా తిరగాలి. ఎవరైనా జనసంచారానికి ఆటంకం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకోండి అని అమిత్ షా మణిపూర్ అధికార యంత్రాంగానికి సూచించారు. మణిపూర్‌లో రాష్ట్రపతి విధింపు తర్వాత.. అక్కడి శాంతి భద్రతలపై జరిగిన తొలి సమీక్షా సమావేశం ఇదే కావడం గమనార్హం. ఈ సమావేశానికి మణిపూర్ గవర్నర్ అజయ్ కుమార్ భల్లా ఇతర ఉన్నతాధికారులు, సైన్యం..



పారామిలిటరీ తరపున ప్రతినిధులు హాజరయ్యారు. 2023 మే నుంచి ఈ ఈశాన్య రాష్ట్రంలో తెగల వైరంలో అల్లకల్లోల పరిస్థితులు నెలకొన్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో అక్కడ సాధారణ పరిస్థితులు నెలకొనేలా ప్రయత్నాలను కేంద్రం ఇప్పుడు ముమ్మరం చేసింది. దాదాపు రెండేళ్లుగా జాతుల మధ్య వైరంతో రగులుతున్న మణిపుర్‌లో కల్లోల పరిస్థితుల నేపథ్యంలో.. ఇటీవల ఫిబ్రవరి 13వ తేదీన సీఎం బీరెన్ సింగ్ రాజీనామా చేసిన విషయం తెలిసిందే. దీంతో అక్కడ రాష్ట్రపతి పాలన విధించిన కేంద్ర ప్రభుత్వం అధికారాలన్నింటినీ అక్కడి గవర్నర్‌కు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అయితే కల్లోల పరిస్థితులను ఆసరాగా చేసుకుని భద్రతా బలగాలకు చెందిన ఆయుధాలను కొందరు ఎత్తుకెళ్లారు. ఈ నేపథ్యంలో.. అక్కడి ప్రజలకు గవర్నర్ అజయ్ కుమార్ భల్లా కీలక విజ్ఞప్తి చేశారు. తమ వద్ద ఉన్న అక్రమ ఆయుధాలు, పేలుడు పదార్థాలను ఏడు రోజుల్లోగా అప్పగించాలని అన్ని వర్గాల ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నిర్ణీత సమయంలోగా ఆయుధాలను తిరిగి ఇస్తే ఎలాంటి చర్యల ఉండవని.. లేదంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# లైంగిక ఆరోపణలన్నీ నిజం కాదు: కేరళ

**కొచ్చి:** మగవారిపై లేనిపోని లైంగిక ఆరోపణలు చేసే మహిళల ఆటలు ఇకపై చెల్లవు. తప్పుడు లైంగిక ఆరోపణలు చేసేందుకు ప్రయత్నించే మహిళలపై కేరళ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇలాంటివారిపై పోలీసులు చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉందని హైకోర్టు హెచ్చరించింది. ఫిర్యాదుదారులు చేస్తున్న ఆరోపణ అబద్ధమని తేలితే వారిపై చర్యలు తీసుకోవచ్చని కోర్టు తెలిపింది. మహిళలు దాఖలు చేస్తున్న లైంగిక వేధింపుల ఫిర్యాదులన్నీ నూరు శాతం నిజమైనవి కావని, అందుకే ఇటువంటి ఫిర్యాదులపై వివరణాత్మక దర్యాప్తు అవసరమని కోర్టు పేర్కొంది. ఇటువంటి తప్పుడు ఫిర్యాదులు స్వీకరించిన సందర్భంలో సంబంధిత అధికారులే కాదు, సదరు కోర్టులు కూడా చిక్కుల్లో పడతాయని హైకోర్టు స్పష్టం చేసింది. ఒక లైంగిక వేధింపుల కేసులో నిందితుడైన కన్నూర్‌కు చెందిన యువకునికి ముందస్తు బెయిల్ మంజూరు చేస్తూ, జారీ చేసిన ఉత్తర్వులలో కోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. జస్టిస్ ఎ. బదరుద్దీన్ ఈ విధంగా పేర్కొన్నారు. కొందరు మహిళలు చేసే ఫిర్యాదులు అబద్ధమని తెలిసినా, వారిపై చర్యలు తీసుకునేందుకు పోలీసు అధికారులు తటపటాయిస్తుంటారని, అటువంటి సందర్భాల్లో పోలీసులు వెనకడుగు వేయాల్సిన అవసరం లేదని కోర్టు పేర్కొంది. అధికారుల నిర్ణయాలు సరైనవైతే కోర్టు వారి ప్రయోజనాలను కాపాడుతుందని హైకోర్టు స్పష్టం చేసింది. తప్పుడు ఫిర్యాదుల కారణంగా బాధితులకు కలిగే హానిని ఏ విధంగానూ తీర్చలేమని, అందుకే పోలీసులు దర్యాప్తు దశలోనే నిజానిజాలను నిర్ధారించుకోవాలని కేరళ హైకోర్టు



సూచించింది.

## ఢిల్లీలో కాలుష్య నియంత్రణకు చర్యలు



**ఢిల్లీ :** నిత్యం తీవ్ర వాయు కాలుష్యంతో కొట్టిమిట్టాడే ఢిల్లీలో కాలుష్య నివారణ చర్యలకు శ్రీకారం చుట్టింది తాజా బీజేపీ ప్రభుత్వం. ఢిల్లీలో కాలుష్య నియంత్రణ చర్యలను బీజేపీ ప్రభుత్వం ప్రారంభించింది. ఢిల్లీలో కాలుష్య నియంత్రణ చర్యల్లో భాగంగా ఈరోజు (శనివారం) సమీక్ష నిర్వహించారు పర్యావరణ మంత్రి మంజీందర్ సింగ్ సిర్సా. ఈ సమీక్షా సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకుంది ఢిల్లీ ప్రభుత్వం. పాత వాహణాలపై ఆంక్షలు, స్మోగ్ నిరోధక చర్యలు తప్పనిసరి చేయడంతో పాటు పబ్లిక్ ట్రాన్స్ ఫోర్ట్ కు ఎలక్ట్రిక్ వాహనాలను వినియోగించాలని నిర్ణయించింది. ఢిల్లీలోని అన్ని ఎత్తైన భవనాలు, హోటళ్లు, వాణిజ్య సముదాయాలు వాయు కాలుష్యాన్ని అరికట్టడానికి యాంటీ స్మోగ్ గన్ లను ఏర్పాటు చేయడాన్ని తప్పనిసరి చేయాలని నిర్ణయం తీసుకున్నఆరు. ఢిల్లీలో కొన్ని పెద్ద హోటళ్లు, కొన్ని పెద్ద కార్యాలయం సముదాయాలు, ఢిల్లీ విమానాశ్రయం, పెద్ద నిర్మాణ స్థలాలకు వెంటనే యాంటీ స్మోగ్ ఎక్స్ ని ఇన్ స్టాల్ చేయడాన్ని తప్పనిసరి చేయనున్నారు.

**వాహనాలకు 15 ఏళ్లు దాటితే..**

ఇక 15 ఏళ్లు దాటిన వాహనాలకు ఢిల్లీ బంకుల్లో ఇంధనం నిలిపివేయనున్నారు. 15 ఏళ్ల పైబడిని వాహనాలకు మార్చి 31 తర్వాత బంకుల్లో ఇంధనం పోయకూడదంటూ ఢిల్లీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

## అసెంబ్లీలో విపక్ష నేత హోదా మాకు ఇవ్వాలి: సంజయ్ రౌత్



ముంబై: మహారాష్ట్ర శాసనసభలో తమ పార్టీకి విపక్ష నేత హోదా ఇవ్వాలని శివసేన నేత సంజయ్ రౌత్ డిమాండ్ చేసారు. మహారాష్ట్ర బడ్జెట్ సమావేశాలు మార్చి 3 నుంచి 26 వరకూ జరుగనున్న నేపథ్యంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, అసెంబ్లీలో 10 శాతం సీట్లు లేకున్నా కూడా గతంలో విపక్ష పార్టీలకు అసెంబ్లీలో ప్రతిపక్ష హోదా లభించిన సందర్భాలు ఉన్నాయని చెప్పారు. 288 మంది సభ్యుల అసెంబ్లీలో విపక్షాల బలం సుమారు 50 వరకూ ఉన్నట్టు ఆయన తెలిపారు. అసెంబ్లీలో ప్రతిపక్ష హోదా ఇవ్వాలన్న తమ విజ్ఞప్తికి స్పీకర్ ఆమోదం తెలుపుతారని ఆశిస్తున్నట్టు చెప్పారు. మహారాష్ట్ర అసెంబ్లీలో శివసేన (యూబీటీ)కి 20 మంది ఎమ్మెల్యేలు ఉండగా, కాంగ్రెస్‌కు 16 మంది ఎమ్మెల్యేలు, శరద్‌పవార్ సారథ్యంలోని ఎన్‌సీపీకి 10 మంది ఎమ్మెల్యేల బలం ఉంది. కాగా, అసెంబ్లీలో ప్రతిపక్ష హోదాను శివసేన (యూబీటీ) కోరితే, శాసనమండలిలో ప్రతిపక్ష హోదాను తాము కోరనున్నట్టు కాంగ్రెస్ ఇప్పటికే ప్రకటించింది. ప్రస్తుతం శాసన మండలిలో శివసేన (యూబీటీ)నేత అంబదాస్ దాన్వే విపక్ష నేతగా ఉన్నప్పటికీ, ఎమ్మెల్సీగా ఆయన పదవీ కాలం 2024 ఆగస్టుతో ముగిసింది.

మోహన్ భగవత్‌ను ఫాలో అవుతున్నాం...

ప్రయాగ్‌రాజ్‌లో ఇటీవల ముగిసిన మహాకుంభమేళాకు పార్టీ నేతలు దూరంగా ఉండటంపై మీడియా అడిగిన ప్రశ్నకు సంజయ్ రౌత్ స్పందిస్తూ, తాము ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్‌ను ఉదాహరణగా తీసుకున్నట్టు చెప్పారు. "మహాకుంభ్‌కు మోహన్ భగవత్ హాజరయినట్టు నేను చూడలేదు. మేము ఆయన కోసం వేచిచూశాం. అయితే ఆర్ఎస్ఎస్ సీనియర్ నేతలెవరూ అక్కడ మాకు కనిపించలేదు" అని సంజయ్ రౌత్ సమాధానమిచ్చారు.

## ఉత్తరాఖండ్: 46 మంది సేఫ్.. నలుగురి మృతి.. ఐదుగురు మిస్సింగ్



**డెహ్రాడూన్:** మంచు చరియలు విరిగిపడిన ఘటనలో నలుగురు కార్మికులు మృతి చెందినట్లు భారత సైన్యం శనివారం ప్రకటించింది. రెండో రోజు సహాయక చర్యల్లో 17 మందిని రక్షించినట్లు.. మిగిలిన మరో ఐదుగురి ఆచూకీ కోసం గాలింపు చర్యలు కొనసాగిస్తున్నట్లు తెలిపింది. ఛమోలి జిల్లాలో శుక్రవారం వేకువజామున బార్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ క్యాంప్ వద్ద భారీగా మంచు చరియలు విరిగిపడ్డాయి. ఈ ఘటనలో 55 మంది బీఆర్‌వో కార్మికులు చిక్కుకుపోగా.. భారత సైన్యం రెస్క్యూ ఆపరేషన్ చేపట్టింది. మంచు వర్షంతో ప్రతికూల పరిస్థితులు ఎదురైనా సరే నిన్న 33 మందిని.. ఇవాళ మరో 17 మందిని భారత సైన్యం రక్షించింది. వీళ్లలో తీవ్రంగా గాయపడిన వాళ్లను జోషిమఠ్‌లోని ఆస్పత్రులకు హెలికాప్టర్‌ల ద్వారా తరలించింది. చికిత్స పొందుతూ నలుగురు మృతి చెందినట్లు తెలిపింది. ఇండో-టిబెటన్ సరిహద్దు గ్రామమైన మనాలో.. సైన్యం కదలికల కోసం రోడ్ల నుంచి మంచును తొలగించే పనుల్లో బీఆర్‌వో బృందం తలమునకలైంది. ఈ క్రమంలో.. శుక్రవారం ఉదయం ఒక్కసారిగా మంచు కొండలు విరిగిపడ్డాయి. ఎనిమిది కంటైనర్‌లతో పాటు ఒక షెడ్డూలో వాళ్లను మంచు చరియలు కప్పేశాయి. ఒకవైపు వర్షం.. మరోవైపు అడుగుల మేరలో పేరుకుపోయిన మంచులో మరికొన్ని ఏజెన్సీల సాయంతో సైన్యం సహాయక చర్యలు కొనసాగించింది. వీళ్లలో కొందరు ఉత్తరాఖండ్ నుంచి ఉండగా, చాలామంది బీహార్, ఉత్తర ప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్, పంజాబ్, జమ్ము కశ్మీర్, ఇతర రాష్ట్రాలకు చెందినవాళ్లు ఉన్నారు. సహాయక చర్యలపై ఆ రాష్ట్ర సీఎం పుష్కర్ సింగ్ ధామి సమీక్ష జరుపుతున్నారు. ప్రధాని మోదీ, హోం శాఖ మంత్రి అమిత్ షాలకు ఎప్పటికప్పుడు సమాచారం అందజేస్తున్నామని అన్నారాయన.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at Sai Sree Offset Printers, # 7-17-166, 3rd line, Srinagar, Guntur - 522002 and Published from : H. No. 25-17-343/18, 60 Feet Road, Srinivasa Thota, Guntur - 522004, Andhra Pradesh. Editor : **SIRIKONDA MARIA,** RNI No. APTEL/2014/57702. E-mail : voodayam2007@gmail.com Cell : 9247698676.